

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 159 పేజీలు: 10+4 వెల: 6.50


భారీ వర్షాలతో చార్‌థామ్ యాత్ర నిలిపివేత 5లో

నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

# నేటినుంచే మళ్లీ 'ఉచిత ఇసుక'



## రాష్ట్రంలో 43 లక్షల టన్నుల ఇసుక నిల్వలు

## గత ప్రభుత్వం నిర్ణయించిన ధరలు రద్దు

## భవన నిర్మాణదారుల ఆందోళన నేపథ్యంలో కొత్త విధానం అమలు

## ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎన్డీయే

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ఉచిత ఇసుక విధానం అమలులోకి వస్తోంది. నేటినుండి ఈ విధానాన్ని పలు మార్గదర్శకాలతో అమలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వ హయంలో ఈ విధానం అమలులో ఉండేది. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఇసుక పాలసీతో ఇసుక ధర చెల్లించాల్సి వచ్చేది. ఇది ఇబ్బందికరంగా ఉందని భవన నిర్మాణదారులు ఆందోళన చేసిన నేపథ్యంలో తాము అధికారంలోకి వసే తిరిగి ఇసుక ఉచిత విధానం అమలులోకి తీసుకుని వస్తామని ఎన్డీఏ వాగ్దానం చేసింది. అన్నట్లుగానే సిఎం చంద్రబాబు ప్రభుత్వ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యాచరణను సిద్ధం చేసింది.

తొలుత అన్ని జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్‌ల నుంచి ఇసుకను అందజేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలుచేసి ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు ఉచిత ఇసుక విధానం ఎలా అమలుచేయాలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గుత్తేదారులు జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా వైదొలగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇసుకనిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకో >>2



ఆదివారం పూరిలో వైభవోపేతంగా సాగిన జగన్నాథ రథయాత్ర దృశ్యం

# జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

## ఒకరు మృతి.. 400 మందికి పైగా గాయాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించి రథం లాగిన రాష్ట్రపతి ముర్ము

**పూరి,జులై 7:** ఒడిశాలో అంగరంగ వైభవంగా జరిగిన పూరిగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. జగన్నాథుడిని దర్శించుకుని రథయాత్రలో పాల్గొనేందుకు దేశ విదేశాలనుంచికూడా భక్తులు పర్యాటకులు విరివిగా వచ్చారు. ఆదివారం ప్రారంభించిన ఈ యాత్ర సూర్యాస్తమయం కావడంతో విరమించారు. సోమవారం రెండోరోజు యాత్రను కొనసాగిస్తారు. ఇదిలా ఉంటే తొలిరోజు యాత్రలో తొక్కిసలాట భారీ ఎత్తున జరగడంతో ఒక భక్తుడు మృతిచెందాడు. మరో 400 మందివరకూ గాయపడినట్లు తేలింది. వీరందరినీ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. రెండోరోజు యాత్రలో ఆటంకాలు ఎదురయితే మంగళవారం కూడా యాత్ర కొనసాగిస్తారు. జగన్నాథుడి నందిఘోష్ రథం, బలభద్రుని తాళధ్వజ రథం, సుభద్రాదేవి దర్పదళన్‌రథాలు గుండిచా ఆలయానికి బయలుదేరాయి. తొలిరోజు ఆగిన రథయాత్ర సోమవారంఉదయం తొమ్మిది గంటలకు మళ్లీ >>2

ఎటిఎం నుండి రూ. 25 లక్షలు దోపిడి

గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్‌చేసిన దుండగులు 3లో



## నేడు విజయవాడకు తెలంగాణ సిఎం

# రేవంత్‌రెడ్డి

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి నేడు విజయవాడ రానున్నారని ఎపిపిసిసి వర్గాలు వెల్లడించాయి. విజయవాడలోని సికె కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి ఉత్సవానికి రేవంత్‌రెడ్డి.,ఆయనతో పాటు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కుడా పాల్గొంటారని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆమె స్వయంగా రేవంత్ రెడ్డిని, భట్టి విక్రమార్కలను ఇతర టీజీ ప్రభుత్వం మంత్రులను ఆహ్వానించారని పిసిసి తెలిపింది.అంతేకాకుండా >>2

# దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్‌కు దారి



## వాట్సప్ సమాచారంతో స్పందించిన మంత్రి లోకేష్

## ప్రత్యేక జిఒ విడుదల

**అమరావతి, జులై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగ విద్యార్థులు తమ దృష్టికి తెచ్చిన ఓ సమస్యపై మెరుపువేగంతో స్పందించి 25 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను కాపాడారు. మంత్రి చూపిన చొరవ ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యా సంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృధ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకు ప్రకారం సత్యదేవ్‌కు చెన్నై ఐఐటిలో సీటు రావాల్సి ఉంది. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే మార్కుల మెమో విషయంలో రాష్ట్ర ఇంటర్మీడియెట్ అధికారులు ఎప్పటి నుంచో చేస్తున్న ఓ పొరపాటు దివ్యాంగ విద్యార్థులను ఇబ్బందుల్లో పెట్టింది. జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో ర్యాంకు సాధించిన దివ్యాంగుడైన ఓ అభ్యర్థి తనకు ఇంటర్ బోర్డు సర్టిఫికెట్ అప్‌లోడ్ విషయంలో ఎదురైన సమస్యను వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించారు.

మినహాయింపు పొందిన సెకండ్ లాంగ్వేజ్‌లో ఇ కి బదులుగా మార్కులతో ఇంటర్ సర్టిఫికెట్ ఇవ్వాలని బోర్డు అధికారులను ఆదేశించారు. వెనువెంటనే ఇంటర్ బోర్డు అధికారులు స్పందించి ఇని కనిష్టంగతా 35 మార్కులుగా పేర్కొంటూ తదనుగుణంగా మార్కులతో కూడిన మెమోను జారీ చేశారు. తీరా మార్కులతో సర్టిఫికెట్ తీసుకెళ్లిన విద్యార్థికి తాము దీన్ని అంగీక >>2


# ఎపి,తెలంగాణ నాకు రెండు కళ్లు

## ఎపిలో విజయానికి తెలంగాణ శ్రేణులు కృషి చేశాయి

## అన్నదమ్ములు విడిపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయ్

## ఆ సమస్యలు శాశ్వతంగా ఉండవు, కష్టపడితే సంపాదన పెరుగుతోంది

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన చంద్రబాబు, ఘనంగా కార్యకర్తల స్వాగతం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై 7:** ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలంగాణ గడ్డపై టిడిపికి పునర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపి, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. అంతకు ముందు రాష్ట్ర విభజన సమయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శనివారం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయ్యారు. అందుకోసం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబునాయుడు శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఎపి సిఎం చంద్రబాబునాయుడు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు,నేతలు ఆయనకు స్వాఘతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుక్చారని, సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేని, పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదన్నారు.

తెలంగాణలో టిడిపి అధికారానికి దూరమై 20 ఏళ్లు గడిచినా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతోందని చెప్పారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టిడిపి జెండా రెపరెపలాడుతుందని, సంక్షోభాన్ని అవకాశంగా మలచుకని మళ్లీ అధికారంలోకి వచ్చామన్నారు. నన్ను జైల్లో పెట్టినపుపడు టిడిపి శ్రేణులు చూపించిన చొరవ మరువలేదని, ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారన్నారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేదన్నారు. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డానన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి టిడిపి హయాంలో నాందిపలికామని, తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయన్నారు. కలిసిమెలిసి ఉండాలనే నా చివరి రక్తపు బొట్టు వరకు ఆలోచిస్తానని చంద్రబాబు >>2

గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం 2లో

13 మందిపై కేసులు నమోదు : సిబిఐ



బాయిలర్‌లో ఎగిసి పడుతున్న తీవ్ర ఉష్ణంగల సిమెంట్ ధూళి

# బాయిలర్ పేలుడులో ఇద్దరు మృతి

## బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఘటన

## విషమ స్థితిలో నలుగురు

**జగ్గయ్యపేట, జులై 7, ప్రభాతవార్త :** యూనిట్‌లో లోపాలున్నాయని కార్మికులు హెచ్చరిస్తున్నా నిర్లక్ష్యం చేసిన ఒక సిమెంట్ ప్యాక్టరీ నిర్వాకంతో ఆదివారం కిలెన్ వద్ద అత్యంత ఉష్ణంతో కూడిన బాయిలర్ ప్రేలిపోయింది. దీంతో మొత్తం 16 మంది కార్మికులు తీవ్ర గాయాలతో తల్లడిల్లిపోయారు. సాయంత్రానికే ఇరువురు చికిత్స పొందతూ మృతి చెందారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం ఈప్రమాదం జరిగింది. సెలవు రోజు కావటం వలన తక్కువ మంది కార్మికులు ఈయూనిట్‌లో పనిచేస్తున్నారు. రెగ్యులర్ రోజుల్లో అయితే ఇంతకు మూడింతల మంది కార్మికులు ప్రమాదం బారిన పడే వారని గ్రామస్తులు చెపుతున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీలో గాయపడిన కార్మికులను వెంటనే విజయవాడ మణిపాల్, >>2

# కప్పట్రాళ్ల కేసు

## జీవిత ఖైదుపడిన వారికి నిర్దోషులుగా హైకోర్టు తీర్పు

## నిందితులకు ఆదోని కోర్టు విధించిన కారాగార శిక్ష రద్దు

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంసృష్టించిన కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామ ఫ్యాక్షన్ గొడవల్లో 11 మంది హత్యకు కారణమై జీవితఖైదు పడిన దోషులను నిర్దోషులుగా ప్రకటిస్తూ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. నిందితులకు ఆదోని కోర్టు విధించిన జీవిత కారాగార శిక్షను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చినట్లు హైకోర్టు న్యాయవాదుల సమాచార లేఖలో వెల్లడించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని ఈ కేసులో ఈ కేసులో నిందితులు తరపు న్యాయవాదులు వాదించారు.నిందితుల తరపున సీనియర్ న్యాయవాదులు ప్రద్యేమ్న కుమార్‌రెడ్డి, పి.వీరారెడ్డి, న్యాయవాదులు కైలాసనాథరెడ్డి, డి.కోదండరామిరెడ్డి, చల్లా అజయ్‌కుమార్ తదితరులు వాదనలు వినిపించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని వివరించారు. కర్నూలుజిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన పాలెగారి వెంకటప్ప నాయుడు, మాదాపురం మద్దిలేటినాయుడి కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ గొడవలున్నాయి. 2008 మే 17న వెంకటప్పనాయుడితో పాటు మరో 10 మందిని వాహనాలతో ఢీకొట్టి, బాంబులువిసిరి వేటకొడవళ్లతో అత్యంత దారు ణంగా హత్య చేశారనే ఆరోపణలతో మద్దిలేటి నాయుడు సహా మరికొందరిపై అప్పట్లో దేవన కొండ పోలీసులు కేసు నమోదుచేశారు. హత్యా నేరం నిరూపణ కావడంతో కర్నూలు జిల్లా ఆదోని రెండో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు 17 మందికి జీవితకాలం కఠిన కారాగార శిక్ష విధిస్తూ 2014 డిసెంబరు 10నతీర్పుఇచ్చింది. ఆదోని కోర్టు ఇచ్చిన తీర్పును సవాలుచేస్తూ దోషులు అప్పట్లో హై కోర్టులో అప్పీళ్లు దాఖలుచేశారు. వీటిపై విచారణ జరిపిన ధార్మసనం తీర్పును వాయిదావేసింది. అప్పీలు దారులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.



# టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

## విచ్చలవిడి అనుమతులపై వేటు పడేదెవరికో!?

## లోతుగా దర్యాప్తుచేపట్టిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానంలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించడం, రెండు దఫాలుగా టిటిడిలో పలు విభాగాలపై సోదాలు చేసిన అధికారులకు కీలక అంశాలు వెలుగుచూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు,నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి, సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు, బ్రేక్ దర్శనాలు, పలు రకాల ఇంజనీరింగ్ పనులు, కీలక టెండర్లు, ప్రముఖుల సిఫార్సులేఖలపై తిరుమలేశుని విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకేటాయింపు వంటి అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వ విజిలెన్స్ అధికారులకు శనివారం కొన్ని కీలక రికార్డులు, ఆధారాలు సేకరించారు.

ఆదివారం తిరుపతికి చెందిన బిజెపి నాయకుడు పి,నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ ఎస్పీ కరీముల్లాషరీఫ్‌ను కలసి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఈ అంశం మరింత సంచలనంగా మారింది. కొంతవరకు టిటిడిలో ఇంజనీరింగ్ పనులకు టెండర్ల ఆమోదం, నిధులు విడుదల, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో నివేదిక సమర్పించడం విజిలెన్స్‌కు మరింత మార్గం సుగమమైందని చెబుతున్నారు. ఇదే సమయంలో తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కీలక అధికారులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించి ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలతో దర్శనాల అక్రమాలపై కీలక అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. 14 అంశాలకు సంబంధించి టిటిడిలో జరిగిన అవినీతి అక్రమాల ఆరోపణలపై కూపీ లాగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం (నేడు) మరోదఫా విజిలెన్స్ అధికారులు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటుబ్యాంకులకు మళ్లింపు, లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్లలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను తీసుకోనున్నారు. ఐటి విభాగంలో కీలక రికార్డులు తారుమారు గాకుండా, మాయం చేయకుండా కూడా విజిలెన్స్ నిఘాఉంచింది. వీటి ఆధారంగా గత పాలకమండలి ఛైర్మన్లు, పూర్వపు టిటిడి ఇఒపై చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉందనేది టిటిడి వర్గాల్లో పెద్ద దుమారం >>2



ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన రథయాత్రలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# నాకు రెండు కళ్లు

>> పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అన్నదమ్ముల్లాగా విడిపోయారని ఎపి సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ముల్లాగా ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్నదమ్ములు విడిపోయినప్పుడు చిన్నచిన్న సమస్యలు వస్తాయని, అయితే ఈ సమస్యలు శాశ్వతంగా ఉండొద్దని, వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పారు. అన్నదమ్ములుగా విడిపోయినా కూడా బయటివాడు మన మీదికి వస్తే మనిద్దరం ఒక్కటేనని నిరూపిస్తాం, అవునా కాదా అంటూ అక్కడున్న జనాలను ప్రశ్నించారు. అదే విధంగా విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, కష్టపడితే బాగా సంపాదించుకుని సుఖపడతారని చంద్రబాబు చెప్పారు.

ఎవరి సంపాదన వారికేనని,ఐకమత్యంగా ఉంటగే ఇద్దరికీ బలమని, తెలుగు జాతి ఒక్కటే,మనం మాట్లాడే భాష ఒక్కటేనని గుర్తు చేశారు. తెలుగుజాతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభలో 42 మంది ఎంపీలు ఉండేవారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయాక ఈ సంఖ్య తగ్గిందని చెప్పారు. ఆంధ్రా,తెలంగాణ అని కాకుండా తెలుగు జాతి ప్రయోజనాలు కాపాడే విషయంలో తాను ముందుంటానని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకనే విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నానని, దాన్ని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారని, ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాష,జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎపి,తెలంగాణ అభివృద్ధే టిడిపి ధ్యేయమన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ అని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, ఎపిలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని, సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగు జాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామన్నారు. 2019 తర్వాత ఎపిలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్నారు. విభజన కంటే వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతోనే జరిగిన నష్టం ఎక్కువ అని వివరించారు. యువగళం,నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలి వచ్చారని, రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఐఆర్‌లు వచ్చారన్నారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చిందని, ఎన్డీయే కూటమి భారీ మెజారిటీతో గెలిచిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదని, ఇప్పుడు ఎపి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తానన్నారు.

# మళ్లీ 'ఉచిత ఇసుక'

>>వాలని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రమంతా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనులశాఖ అధికారులు లెక్కతేల్చారు. ఇదంతా సోమవారం నుంచి అందజేయనున్నారు. సెప్టెంబరు వరకు మూడు నెలలకు 88 లక్షల టన్నులు అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. ఇసుక ఈ విధంగా అందజేస్తారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. వాటిని ఎవరి పర్యవేక్షణలో అందుజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నదుల్లో ఇసుక అక్రమతవ్వకాలు చేయకుండా, నిల్వ కేంద్రాల నుంచి తీసుకున్నది అక్రమంగా విక్రయాలు జరపకుండా ప్రత్యేక కార్యదళం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నిఘా ఉంచనున్నారు. నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తారు. సెక్యూరిటీ స్టేషనరీ పత్రాలతో కూడిన వేబిల్లులను గనులశాఖ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాలకు పంపిస్తున్నారు. ఈ సొమ్ము మాత్రమే చెల్లించాలి.

సీనరేజ్ కింద టన్నుకు రూ.88 తీసుకుంటారు. ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉన్న జీసీకేసీ ప్రతిమ సంస్థలు ఇసుక తవ్వినందుకు అయిన ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18% జీఎస్టీ వేస్తారు. ఇలా అన్నీ కలిపి.. ఆయా స్టాక్ పాయింట్లలో టన్ను ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ధారణ చేస్తారు. ఇందులో ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదు. గతంలో ప్రభుత్వం ప్రతి టన్నుకు రూ.375 చొప్పున గుత్తేదారు నుంచి వసూలుచేసేది. సీనరేజ్ కింద వసూలు చేసే రూ.88 జిల్లా మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీల ఖాతాలకు ప్రతినెలా జమచేయనున్నారు. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ.20 చొప్పున తీసుకునే సొమ్మును వేబిల్లుల కొనుగోలు, సెక్యూరిటీ ఇబ్బంది ఏర్పాటు, ముున్ముందు రీచ్‌లకు పర్యావరణ అనుమతుల కోసం ఫీజులు చెల్లించేందుకు వినియోగిస్తారు.

నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. కలెక్టర్, జిల్లా గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా బ్యాంక్ ఖాతా తెరవనున్నారు. ఇసుకకు ప్రజలు చెల్లించిన సొమ్మును ఆ ఖాతాలో జమచేస్తారు.

ఇందులో జేసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలు ఇసుక తవ్వితీసిన ఖర్చు, నిల్వ కేంద్రానికి రవాణాచేసిన ఖర్చుని ప్రభుత్వం వద్ద ఉంచనున్నారు. త్వరలో ఆ రెండు సంస్థలకు తొలగింపు నోటీసులు ఇచ్చాక, వాళ్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల లెక్కలు తేల్చాక ఈ సొమ్మును బాకీ కింద జమచేసుకోనున్నారు. తొలుత వారం, పది రోజులు చేతిరాతతో వేబిల్లులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఆన్‌లైన్ వేబిల్లులు జారీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎడ్ల బండ్లలో నేరుగా తెచ్చుకునేలా ఏర్పాట్లు చేసారు. వాగులు, వంకలు చిన్న నదుల్లో ఎడ్ల బండ్ల ద్వారా నేరుగా ఇసుక తవ్వి తీసుకెళ్లేలా వీలు కల్పించారు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎడ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా తవ్వి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లుకొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించారు. ఇకపై ఇదంతా ఉచితంగానే తవ్వి తీసుకెళ్లవచ్చని గనులశాఖ అధికారులు తెలిపారు.

బ్యారేజీలు, జలాశయాల పరిధిలో పూడిక రూపంలోఉన్న ఇసుకను తవ్వితీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి పర్యావరణ అనుమతులు అవసరం లేకపోయినా, కాలుష్య నియంత్రణ మండలి నుంచి కన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ (సీఎఫ్ఈ), కన్సెంట్ ఫర్ ఆపరేషన్ (సీఎఫ్ఓ) కి ఫీజులు చెల్లించి అనుమతి తీసుకుంటారు. ఇప్పటికే జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలకు రాష్ట్రంలో పలు రీచ్‌ల్లో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలకు పర్యావరణ సంస్థ అనుమతిచ్చింది. వీటిని రద్దు చేయించి, గనులశాఖ తరపున అనుమతులు తీసుకోనున్నారు. జిల్లాల వారీగా ఏయే రీచ్‌ల్లో ఎంత మేరకు ఇసుక నిల్వలు ఉంటాయనేది అంచనాలు రూపొందిస్తున్నారు. సెప్టెంబరు చివరి నాటికి వీటికి అనుమతులు తీసుకుంటారు.

# ఇద్దరు మృతి

>> ఆంధ్రా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్, అర్జున్ మృతి చెందారు. ఇంకా నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విజయవాడ మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ సృజన పరామర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకు న్నామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ సృజన తెలిపారు. నివేదిక వచ్చిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

సిమెంట్ ప్యాక్టరీలో సంభవించిన ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని, ప్రమాదంపై సమ గ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



ఆదివారం జగన్నాథ రథయాత్రలో రథాన్ని లాగుతున్న రాష్ట్రపతి ముర్ము

# తొక్కిసలాట

>> ప్రారంభిస్తారు. జగన్నాథుడు, బలరాముడు, సుభద్రలరథాలు గుండిచాఆలయంలోనే ఉంటాయి. అక్కడే అనేకరకాల వంటకాలు తయారుచేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయం నేటికి యధాతథంగా అమలవుతోంది.

**అంగరంగవైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర**

అత్యంతప్రతిష్టాత్మకంగా రెండురోజులుపాటు జరిగే జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్రలో పాల్గొనేందుకు ఒడిశాకు వచ్చారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝీలు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదికపైనుంచి రథయాత్రను తిలకించారు. ఇకజగన్నాథ రథయాత్రకు దేశవ్యాప్తంగా లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. జగన్నాథుడినిదర్శించుకుని రథయాత్రలో పాల్గొన్నారు. ఏటా ప్రపంచంలోనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభించారు. 1971నుంచి జరుగుతున్న ఈ రథయాత్రను ఈసారి మరింత వైభవంగా రెండురోజుల పాటు నిర్వహిస్తున్నారు. మోహన్‌చరణ్ మాఝీ నేతృత్వంలోని ఒడిశాప్రభుత్వం జగన్నాథ రథయాత్రకు విస్తృత ఏర్పాట్లుచేసింది. పూరీ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లోకెల్లా ప్రత్యేకమైనది ఈ జగన్నాథరథయాత్ర. పూరీ జగన్నాథ రథయాత్ర అత్యంతప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఉత్సవం ప్రతి ఏటా జూన్ లేదా జులై నెలల్లో నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు, బలరాముడు,సుభద్ర విగ్రహాలను పూరీ నగర వీధుల్లో ఊరేగిస్తారు. ఈ రథం దాదాపు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యంతో ఉంటుంది. దీనికి ఏడు అడుగుల వ్యాసం కలిగిన 16 చక్రాలు ఉంటాయి. దాదాపు నాలుగువేలమంది భక్తులు కలిసి ఈరథాన్ని లాగుతారు.

# భవిష్యత్‌కు దారి

>> రించబోమని, ఎపి ప్రభుత్వం నుంచి జిఓ కావాలని మెలికపెట్టారు. ఇదే విషయాన్ని పృధ్వీ సత్యదేవ్ మళ్లీ మంత్రి లోకేష్‌కు పేషీకి ఫోన్‌ద్వారా తెలియజేశారు. సిబ్బంది ద్వారా జిఓ విడుదల చేయాల్సిందిగా ఆదేశించారు. అవసరమైతే చెన్నై ఐఐటి అధికారులతో మాట్లాడాలని సూచించారు. వెంటనే ఆగమేఘాలపై జిఓ విడుదల చేశారు. దీంతో పృధ్వీ సత్యదేవ్‌కు ఐఐటి మద్రాసులో సీటు లభించింది. ఈ జీఓ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు జాతీయస్థాయిలో పేరొందిన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు లభించాయి. తన భవిష్యత్‌ను కాపాడిన మంత్రి లోకేష్‌కు పృధ్వీ సత్యదేవ్‌తోపాటు దివ్యాంగ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, సోమవారం ఉండవల్లిలోని నివాసంలో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన దివ్యాంగ విద్యార్థులను కలిసి మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేయనున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి

>> షర్మిల ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని, పిసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆహ్వానించారని వారు తెలిపారు. అయితే టిజి సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారిక షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:07/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 796659
2nd Prize Rs.1000000/- 997193
3rd Prize Rs.7000/- 17634
4th Prize Rs.3500/-
05178 08779 29181 38863 53448
53519 62890 80386 83799 85523
5th Prize Rs.200/-
2048 2707 4061 4517 5370
6960 7073 7309 7932 9674
6th Prize Rs.100/-
1124 1310 2135 2360 3747
5742 6157 6378 9423 9928
7th Prize Rs.50/-
070 182 272 366 459
526 650 759 803 912
8st Prize Rs.100000/- 796659
9st Prize Rs. 50000/- 96659
10st Prize Rs. 30000/- 6659
11st Prize Rs. 1000/- 659
12st Prize Rs. 100/- 59
13st Prize Rs. 10/- 9

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 430923
2nd Prize Rs.1000000/- 599456
3rd Prize Rs.7000/- 40281
4th Prize Rs.3500/-
07595 28067 31908 39446 46385
52777 78191 81324 94383 97186
5th Prize Rs.200/-
1094 4007 4360 6030 6477
7078 7486 7593 9123 9346
6th Prize Rs.100/-
0723 1822 2045 2150 4489
5364 5455 5514 5590 7467
7th Prize Rs.50/-
075 107 299 341 460
518 631 716 830 975
8st Prize Rs.100000/- 430923
9st Prize Rs. 50000/- 30923
10st Prize Rs. 30000/- 0923
11st Prize Rs. 1000/- 923
12st Prize Rs. 100/- 23
13st Prize Rs. 10/- 3

DrawDate on:07/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KE 827349
2nd Prize Rs.1000000/- 814349
3rd Prize Rs.7000/- 50875
4th Prize Rs.3500/-
02895 24729 42104 45310 59350
66047 66858 66890 84754 99643
5th Prize Rs.200/-
1926 2387 2402 2773 3497
5137 6771 7343 9340 9728
6th Prize Rs.100/-
0822 1725 2109 2135 2755
7178 8556 9232 9586 9753
7th Prize Rs.50/-
019 117 274 342 466
583 604 783 857 930
8st Prize Rs.100000/- 827349
9st Prize Rs. 50000/- 27349
10st Prize Rs. 30000/- 7349
11st Prize Rs. 1000/- 349
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TB 380646
2nd Prize Rs.1000000/- 771340
3rd Prize Rs.7000/- 43497
4th Prize Rs.3500/-
12703 13020 39374 43437 64003
83213 85018 87470 92095 99699
5th Prize Rs.200/-
0962 1873 4036 5015 5101
5274 6326 6747 9578 9974
6th Prize Rs.100/-
0745 2931 3728 3805 4577
7314 7729 8485 9207 9466
7th Prize Rs.50/-
089 182 287 351 401
524 655 738 892 924
8st Prize Rs.100000/- 380646
9st Prize Rs. 50000/- 80646
10st Prize Rs. 30000/- 0646
11st Prize Rs. 1000/- 646
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

DrawDate on:07/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 282234
2nd Prize Rs.1000000/- 136725
3rd Prize Rs.7000/- 97368
4th Prize Rs.3500/-
06182 37974 47041 53290 60018
75074 76174 82913 93609 98936
5th Prize Rs.200/-
2527 2876 3017 3190 3542
5573 5710 9359 9401 9593
6th Prize Rs.100/-
1802 2768 3687 5065 5496
5658 7672 7701 8347 8800
7th Prize Rs.50/-
043 198 287 305 461
562 607 722 808 902
8st Prize Rs.100000/- 282234
9st Prize Rs. 50000/- 82234
10st Prize Rs. 30000/- 2234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- EK 208442
2nd Prize Rs.1000000/- 627929
3rd Prize Rs.7000/- 09778
4th Prize Rs.3500/-
06135 12371 32252 37639 44223
77748 82718 87032 93788 99212
5th Prize Rs.200/-
0728 1637 2183 2318 3980
4898 6021 6095 7779 9263
6th Prize Rs.100/-
1308 1441 1616 1934 5345
5958 6473 7463 8433 8606
7th Prize Rs.50/-
014 103 244 355 413
585 649 798 873 918
8st Prize Rs.100000/- 208442
9st Prize Rs. 50000/- 08442
10st Prize Rs. 30000/- 8442
11st Prize Rs. 1000/- 442
12st Prize Rs. 100/- 42
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:07/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 383933
2nd Prize Rs.7000/- 68700
3rd Prize Rs.3500/-
16489 16776 29893 37089 51458
52136 57836 57842 67854 89669
4th Prize Rs.200/-
0688 3887 5193 5485 7323
7589 7800 7864 9619 9877
5th Prize Rs.100/-
0775 1406 1515 3562 3815
5615 6572 8283 8354 8496
6th Prize Rs.50/-
006 195 259 340 449
541 695 761 813 949

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 592659
2nd Prize Rs.7000/- 29210
3rd Prize Rs.3500/-
03283 25604 32531 38811 40131
64705 69622 77268 81209 91899
4th Prize Rs.200/-
0872 1664 2122 2417 3575
5401 5412 7702 8292 8861
5th Prize Rs.100/-
1922 3541 5020 5296 5517
6065 9495 9567 9580 9655
6th Prize Rs.50/-
066 130 233 390 428
515 693 726 821 979

DrawDate on:07/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 845408
2nd Prize Rs.7000/- 27121
3rd Prize Rs.3500/-
03877 05967 11694 17174 24520
66354 66845 74083 80000 99039
4th Prize Rs.200/-
0923 1322 3749 4738 4884
5045 5599 7311 8030 9637
5th Prize Rs.100/-
0825 1092 2013 2530 3978
4509 5282 7571 8975 9264
6th Prize Rs.50/-
084 110 210 307 411
575 666 775 835 912

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 647101
2nd Prize Rs.7000/- 37359
3rd Prize Rs.3500/-
05635 07941 17828 32479 35744
41167 53604 72409 85613 90507
4th Prize Rs.200/-
0260 1455 1744 1995 2501
3370 4856 6330 7705 8719
5th Prize Rs.100/-
1764 2057 2980 3382 6700
7362 7701 7758 9286 9478
6th Prize Rs.50/-
075 156 292 340 447
581 600 799 874 949

DrawDate on:07/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 863794
2nd Prize Rs.7000/- 96690
3rd Prize Rs.3500/-
17189 28297 39577 41322 52131
52646 63163 74259 85694 96368
4th Prize Rs.200/-
0044 0307 2222 3073 4182
4508 4797 5049 7558 7880
5th Prize Rs.100/-
0535 0714 2970 3025 3228
4581 5223 5917 8353 8365
6th Prize Rs.50/-
095 172 277 364 412
564 674 788 812 939

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 351323
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
16728 27412 38513 49389 51507
62731 73740 84392 84733 95561
4th Prize Rs.200/-
0480 0602 2706 4310 4354
4617 5839 6151 6536 7201
5th Prize Rs.100/-
0751 0970 1474 2049 4118
4645 4732 5168 9940 9994
6th Prize Rs.50/-
065 149 221 374 414
555 636 753 899 986

# గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం

## 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ఒకసంస్థ డైరెక్టర్ (ప్రైవేట్ వ్యక్తి)నుంచి రూ.11 లక్షలు రూపాయలు నగదు, నగలు లంచం తీసుకుంటున్న కేసుకు సంబంధించి, రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న డిఆర్ఎం, సీనియర్ డిఎఫ్ఎం, పూర్వపు సీనియర్ డిఇఎన్ కోఆర్డినేషన్‌లతో సహా ఐదుగురు పబ్లిక్ సర్వెంట్స్‌తోపాటు మరో ఇద్దరుప్రైవేటు వ్యక్తులను కలిపి మొత్తం ఏడుగురు నింధితులను అరెస్టు చేసినట్లు సిబిఐ వెల్లడించింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకై టెండర్లు నిర్వహించారని ఆయా టెండర్లను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు, వాటిని మంజూరు చేసేందుకు, బిల్లులను క్లియర్ చేసేందుకు లంచాలు తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై డిఆర్ఎం సహా ఇద్దరు రైల్వే అధికారులు, మరో ఇద్దరు రైల్వే ఉద్యోగులు, బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్; ఆధారిత సంస్థ గుంతకల్లు ప్రతినిధి, బెంగుళూరుకు చెందిన మరో రెండు సంస్థల ప్రతినిధులు, హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ప్రతినిధి, మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని వెరసి ఈ కేసులో మొత్తం 13 మంది నింధితులపై కేసు నమోదు చేసినట్లు సిబిఐ అధికారికంగా వెల్లడించింది. ఈ కేసులో డిఆర్ఎం టెండర్ మొత్తం 0.5 శాతం చొప్పున బంగారు ఆభరణాల రూపంలో అక్రమ తృప్తిని కోరినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటు డిఆర్ఎం నివాసంలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు లంచం మొత్తం, నగదు పంపిణీ చేసిన వ్యక్తులపై ఆరోపణలు చేశారని సిబిఐ తెలిపింది. అలాగే అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ ఇరవై లక్షల రూపాయలు సార్వత్రిక ఎన్నికల అనంతరం నిందితుడైన ప్రైవేట్ వ్యక్తి సీనియర్ డిఎఫ్ఎం, ఏడిఆర్ఎంలకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున చెల్లించేందుకు నిర్ణయించారని, అంతేకాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న బెంగుళూరుకు చెందిన కంపెనీకి చెందిన నింధితుడైన ప్రతినిధికి పది లక్షల రూపాయలు చెల్లిస్తే సరి లేని పక్షంలో తమ పనిలో ఆటంకాలు సృష్టిస్తామని అప్పటి సీనియర్ డిఇఎన్ బెదిరించారని సిబిఐ వర్గాలు తెలిపాయి. ఎల్ఓసి నెంబర్ 125కి సంబంధజంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ డిఎఫ్ఎంకు 10 లక్షల రూపాయలు, ఆఫీస్ సూపరింటెండెంట్‌కు లక్ష రూపాయలు, కార్యాలయానికి యాభై వేల రూపాయలు చొప్పున బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్ బట్వాడాచేశారని,అతనితోపాటు హైదరాబాద్‌కు చెందిన నింధితుడైన ప్రైవేట్ వ్యక్తి పట్టుపడ్డారని, గుంతకల్లు, అనంతపురం నెల్లూరు, తిరుపతి, హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరులలో నిర్వహించిన సోదాలలో నేర ఆరోపణలకు సంబంధించిన పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, విచారణ కొనసాగుతుందని సిబిఐ తన ప్రకటనలో వివరించింది.

# టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

>> రేపుతోంది. ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు పేరుతో నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలపై ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇప్పుడు మరింత లోతుగా విచారణ సాగిస్తున్నారు. ఇప్పటికే ఈ ట్రస్ట్ ద్వారా నిర్మించిన ఆలయాల్లో ఓ సేవాసంస్థ భాగస్వామ్యంపై కూడా విచారణ సాగనుందని తెలుస్తోంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా గత ఐదేళ్లలో టిటిడికి అందిన ప్రతిపాదనలు, వాటిలో ఎన్ని ఆమోదించారు, ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకు నెలకు 5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనే ఆధారాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. టిటిడిలో ఉన్న విజిలెన్స్ సెక్యూరిటీ సివిఎస్ఒ, అదనపు సివిఎస్ఒ, విఎస్ఒల పర్యవేక్షణ ఉందా?దీనిపై అజమాయిషీ ఎందుకు చేయలేదనేది ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇదివరకు టిటిడి చరిత్రలో జరగని విధంగా అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు విచ్చలవిడిగా పలు అభివృద్ధి పనుల పేరుతో మంజూరుచేసి, ఇంకా పనులు మొదలుపెట్టని వాటి విషయంలో నిధులు స్వాహా చేశారా?అనే అంశాలుకూడా చర్చనీయాంశంగా మారాయి.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి
పుష్యమి ఉ.6.02
వర్జ్యం రా.7.48-9.32
దు.మ.12.47-1.39, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.9.40-10.30,
సా.5.00-5.45
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** రుణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివా దాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. ఇంటాబయటా చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భారీ వర్షాలతో మునిగిన ఆకుమడులు


### ఆరంభంలోనే సార్వాకు ముంపు గండం

### కారెలతో నీరు తోడుతున్న రైతులు

**ప్రభాతవార్త: నరసాపురం:** గత వారం రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో వర్షాల జోరు పెరిగింది దీంతో ఈ వారంలో వేసిన ఆకుమడులకు వానగండం మొదలైంది. కుక్కునూరు, పోలవరం, జీలుగుమిల్లి, వేలేరుపాడు ప్రాంతాలలోను నరసాపురం, మొగల్తూరు, భీమవరం, ఉండి ప్రాంతాలలోను రోజు రాత్రివేళ వర్షం 6 నుంచి 10 సెంటిమీటర్ల నమోదవుతుంది. ఏలూరు జిల్లాలో ఆదివారం ఉదయం భీమడోలు మండలంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది భీమడోలులో 78.2 మిమి, కొయ్యలగూడెంలో 66.4మిమి పెదవేగిలో 64.4మిమి, దెందులూరులో 46.2మిమి వర్షపాతం నమోదయ్యింది. పశ్చిమ జిల్లాలో నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, గణపవరంతో పాటు తాడేపల్లిగూడెంలో 78.8మిమి, పెంటపాడులో 57.2మిమి వర్షపాతం నమోదయ్యింది. ఆదివారం తణుకు, నల్లజర్ల బేసిన్‌లో అత్యధిక వర్షం కురిసింది. గతం వారంరోజుల్లో తీరప్రాంతంలో దాదాపు 40నుండి 50 సెంమీ వర్షపాతం నమోదయ్యింది అధిక వర్షాలతో లేటుగా వేసిన ఆకుమడులు పనికిరాకుండా పోయాయి. ఆరంభంలోనే ఆకుమడి ఖర్చు దాదాపు 4వేల రూపాయలు ఎకరం పంటకు సరిపడే ఆకుమడి పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలో ఆకుమడులు వేద్దాం అనుకుంటే కాలువలు వదల్లేదు. వడగాల్పులు కూడా భీకరంగా వీచాయి దీంతో ఆకుమడులకు రైతులు ఉపక్రమించలేకపోయారు పైగా మే రెండవ పక్షం నుండి తోలిన ధాన్యానికి ప్రభుత్వం నుంచి రైతు ఖాతాల్లోకి నగదు జమ కాలేరు. దాల్వా ఖర్చులతో అప్పులు పాలైన రైతులకు సార్వాకు పెట్టుబడిలేక విలవిల్లాడారు దీంతో సార్వా ఆకుమడులు పశ్చిమ డెల్టా కాలువ శివారు ప్రాంతాలలో ఆలస్యమైపోయాయి. ఇప్పుడు పంట కాలువలు, మురుగు కాలువలు ఎదురుపొడవడంతో చేలల్లో నీరు డ్రైయిన్ కావడంలేదు ఈ ఫలితంగా ఆకుమడులు ముంపుబారిన పడ్డాయి వర్షాలు వెలిసాక మెరక ప్రాంతాల్లోని ఆకు తెచ్చుకుని ఊడ్చుకోవాలి వేరే దారిలేదని రైతులు వాపోతున్నారు. పగలు కష్టపడి కారెంతో నీరు తోడిన తిరిగి రాత్రి పడుతున్న వర్షంతో నష్టం మొదటికోస్తుందని ఆవేదన చెందుతున్నారు.

## బాయిలర్ పేలిన ఘటనపై సిఎం చంద్రబాబు ఆరా

**విజయవాడ, జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీసారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంవో అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్దితిలో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుండి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుండి కుడా సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు



నాయుడు అన్నారు, ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలడంతో దాదాపు 15 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని బిహార్, ఉత్తంప్రదేశ్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట, విజయవాడ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాయిలర్ పేలిన ఘటనలో క్షతగాత్రులను అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహంతో కంపెనీ కార్యాలయంపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేసారు. ఘటనా స్దలంలో విచారణ చేపట్టిన పోలీసుల వివరాలు నమోదు చేసారు. ఘటనలో బాధితులను, వారి కుటుంబాలను శాసనసభ్యుడు శ్రీరాం తాతయ్య, మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను పరామర్శించారు.

## ఉచిత ఇసుక పారదర్శకంగా ఉండాలి

### స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్ మరియు జెసి

### ఒకరికి 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా



ఇసుక స్టాక్‌పాయింట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉచిత ఇసుక సోమవారం నుంచి అమలుకానుంది ఇందుకు సంబంధించి ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు సంయుక్తంగా ఉచిత ఇసుక సరఫరాపై మార్గదర్శకాలను సూచించారు ఏలూరు జిల్లాలో ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిబ్బందితో కలిసి పరిశీలించారు. గనుల శాఖాధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. నిడదవోలు, కుక్కునూరు స్టాక్ పాయింట్ల నుండి ఇసుకను చేబ్రోలు పాయింట్‌లకు తెచ్చికోవాలన్నారు ఒక వ్యక్తికి ఆధార్ కార్డు ప్రామాణికంగా 20 టన్నుల ఇసుక మాత్రమే అందజేయాలన్నారు. నిల్వ చేసిన ఇసుకలో ఉన్న లోపాలను గుర్తించి గనుల శాఖ సర్వేయర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేయమని అధికారులను ఆదేశించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి కుక్కునూరు మండలం వింజారం ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. వేలేరుపాడు మండలంలో మూడు స్టాక్ పాయింట్‌లు, కుక్కునూరు మండలంలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరాకు మార్గం సుగమం చేసారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఇసుక రీచ్ నుండి డిపో వరకు ఇసుకను తేవడం జరుగుతుందన్నారు. మెట్రిక్ టన్నుకు లోడింగ్ చార్జీలు రూ.30, సీనరేజ్ చార్జీలు రూ.88 ఉంటాయని దీనికి అధనంగా జిఎస్‌టీతో కలిపి రమారమి రూ.152 వరకు ఉండవచ్చునన్నారు. ప్రతి మండలంలో తహశీల్దార్లను, స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎవరు మొదట వస్తే వారికి ఇసుక ఇచ్చే పద్ధతి అమలు చేస్తామన్నారు. రీచ్‌లకు వెళ్లే రహదారులను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## సమతాసైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన

**విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త :** రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన చేశామని త్వరలో వెల్లడిస్తామని రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ రాష్ట్రాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో చర్చించిన అంశాలను



కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న మహేశ్వరరావు

వివరించారు. గత జగన్ ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన వర్గాలపై చూపిన నిరంకుశ వైఖరి విడనాడాలన్నారు. ఇప్పటికి వైసిపికి చెందిన నేతలు, ఎమ్మెల్యేలు అహంకార పూరిత మాటలు, విద్వేషపూరిత రెచ్చగొట్టే ప్రసంగాలకు దూరంగా వుండాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి మహిళలకు ఇచ్చే పెన్షన్‌ను పెంచిన చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, క్రమశిక్షణసంఘ అధ్యక్షులు గొల్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎటిఎం నుండి రూ.25 లక్షలు దోపిడి

### గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్ చేసిన దుండగులు

### కారులో నగదు తీసుకుని పరార్

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ మణికంఠ చందోలు




దోపిడికి గురైన ఎటిఎం సెంటర్, ఎటిఎం కేంద్రంలో ముసుగులు వేసుకుని దోపిడికి పాల్పడుతున్న దుండగులు

**చిత్తూరు(గుడిపాల), జులై 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని గుడిపాల ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ ఎటిఎం దోపిడికి గురైంది. దోపిడి దొంగలు ఆదివారం తెల్లవారుజాము 3.30 గంటలకు ముసుగులతో ఎటిఎం కేంద్రంలోకి ప్రవేశించి గ్యాస్ కట్టర్‌తో ఎటిఎం మిషన్ డోర్లను కట్ చేసి రెండు ఎటిఎం మిషన్ల నుండి రూ.25.90 లక్షల నగదును దోచుకెళ్ళిపోయారు. ఈ దోపిడిలో ముగ్గురు దుండగులు ముసుగులు వేసుకొని పాల్గొన్నట్లు సిసి కెమెరా ఫుటేజ్‌లో తేలింది. ఎటిఎం దోపిడి విషయం పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన అక్కడికి చిత్తూరు నగర డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డిలు ఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు అక్కడికి చేరుకుని సిసి కెమెరా ఫుటేజ్, బ్రేకింగ్ అలారం, సెన్సార్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఎటిఎం సెంటర్‌లో ముగ్గురు ముసుగు వ్యక్తులు వచ్చి దోపిడికి పాల్పడ్డారని, కారు సహాయంతో దోచుకున్న నగదుతో పరారైనట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎటిఎం కేంద్రంలో ఎటిఎం సెంటర్‌లోని సిసి కెమెరాలు, స్ప్రే పెయింట్లు వేసి అన్ని పవర్ కేబుల్స్‌ను దుండగులు కట్ చేయసి ఈ దోపిడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దోపిడి ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు.

ఈ దోపిడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి సాంకేతికతతో కూడిన ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లోని సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు. సిసి కెమెరా ఫుటేజ్, బ్యాంకు అధికారుల సమన్వయంతో దోపిడి దొంగలను పట్టుకొంటామని ఆయన పేర్కొన్నారు. అనం తరం ఎస్పీ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ సెక్యూరిటీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం వుందన్నారు. ఎటిఎం కేంద్రాల్లో అలారం, సెన్సార్లు సమర్థవంతంగా పని చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకు అధికారులు సైతం పక్కాగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కేసును గుడిపాల ఎస్ఐ నరేంద్ర కుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లా డింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు. అలాగే ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి. నెల రోజులుగా ఆలయంలో సంస్కరణలు, కొత్త ఇఓ పరిపాలనపై కొరడా ఝుళిపించటంతో వచ్చిన భక్తులు సత్వర సుదర్శనం చేసుకుంటున్నారు. గతంలో ఆలయం నిండా దళారులు రాజ్యమేలే వారు. ఆలయ రెగ్యూలర్ ఉద్యోగులు కూడా అభద్రతా భావంతో రోజూ ఉద్యోగం చేయటం దిన దిగ గండంగా భావించే వారు. ప్రస్తుతం ఆలయ ఆవరణలో దళారులకు చెక్ పెట్టారు. దళారి కనబడితే రెగ్యూలర్ ఉద్యోగుల కు ముప్పు ఉండటంతో వారు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తున్నారు. ఎవ్వరైనా సరే టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రవేశించాల్సిందే అన్న నిబంధనలను ఆచరిస్తున్నారు.

**నిత్యం పరిశీలనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్‌జెసి మూర్తి నిత్యం పరిశీలనలతో సిబ్బందిలో భయం పుట్టిస్తున్నారు. ఆయన ఓ సామాన్యభక్తునిలా రాహుకేతుదోష నివారణ మండపం, క్యూలైన్లలో పర్యవేక్షిస్తున్నారు. అంతేకాక సెల్‌ఫోన్ కౌంటర్ల వద్ద ఇఓ పరిశీలనలు జరపటంతో కొంత వరకు పరిపాలన కుదుటపడుతుంది. ముఖ్యంగా ఆదివారంసాయంత్రం రాహుకేతుదోష నివారణ పూజలకోసం భక్తులు మధ్యాహ్నం 2 గంటల నుంచే రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు కోసం నిరీక్షిస్తూ కానబడ్డారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 4707 జరిగినట్లు తెలిపారు. ఇక దళారులను కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శనం ప్రవేశ టిక్కెట్లును 5172మంది కొనుగోలు చేసనట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 101జరగగా సాయంత్రం పరిమితంగా నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ అభిషేకాలకు33మందినిఅనుమతించినట్లు ప్రకటించారు.




రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భక్తులు

**అంతర్గత బదలీలపై అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరునెలల తరువాత ఆమలు జరిగిన అంతర్గత బదిలీలపై సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ మండపం రూ.500ల మండపంలో ఒకే కుటుంబానికి చెందిన వేదపండితులకు అవకాశం కల్పించారనే విమర్శలు, అసంతృప్తి సిబ్బందిలో చోటు చేసుకుంది. వేదపారాయణం చేసే వారిని రాహుకేతు దోష నివారణ మండపంలో ఒకే కుటుంబంలోని అందరికి అవకాశం కల్పించటం పట్ల తీవ్ర అసంతృప్తి చోటుచేసుకుంది. మరి ఈ నిర్ణయం అధికారులదా? పాలకులదా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారంఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత అను రాధపాడ్వాల్, టిడిపి ఎంఎల్ఎ గుమ్మనూరు జయరామ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 10వతేదీన 12వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం 12వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అయోధ్య అఖండపారాయణం 141 శ్లోకాలు నిరంతరాయంగా వేదపండితులు పారాయణం చేయనున్నారు. 45వ సర్గనుండి 49వసర్గ వరకు 141శ్లోకాలు, ఆద్యంతంభక్తిభావాన్ని చాటనుంది.

## వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలి

### భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

### కేంద్ర సమాచార సహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్పం నెరవేరి, భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కేంద్రసమాచార ప్రసారశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ తెలిపారు. దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో సంపదతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మూడవ సారి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రావడం ఒక గొప్ప చారిత్రాత్మక ఘట్టమన్నారు. కేంద్రమంత్రి వర్గంలో తమిళనాడు నుండి తనకు ప్రాతినిధ్యం కల్పించిన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తమిళప్రజలు, దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, 2047 ప్రధాని వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలని కోరారు. ఆదివారం ఉదయం కుటంబంతో కలసి



తిరుమలకు వచ్చిన కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్ ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 16నుండి తిరుపతి గోవిందరాజస్వామి జ్యేష్టాభిషేకాలు



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు జరగనున్నాయి. ఏడాదిలో మూడురోజులు ఉత్సవ మూర్తులకు స్వర్ణకవచాలు తొలగించి శుద్ధిచేసి తిరిగి అయర్చుతారు. అబిదేయక అభిషేకాల్లో తొలిరోజు 16వతేదీ మంగళవారం కవచాదివాసం, 17 కవచప్రతిష్ట, 18న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలుసందర్భంగా మూడురోజులు ఉదయం ఆలయంలో మహా శాంతి హోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయంస్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, తిరువీధి ఉత్సవం ఉంటాయి. ప్రతిఏడాది ఆషాడమాసం జ్యేష్టానక్షత్రం రోజుఆలయంలో జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు.

## స్వామిని చూడాలంటే పైసలు ఇవ్వాల్సిందే!

### సర్వదర్శనం తీసేసిన హథీరాంజీమఠం నిర్వాహకులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవాలయాల్లో భక్తులు ఆయా దేవతలను దర్శించుకుని తమ కోర్కెలు విన్నవించి కానుకలు హుండీలో సమర్పించడం ఆనవాయితీ. అయితే తిరుమల పుణ్యక్షేత్రంలోని పాపవినాశనం మార్గంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హథీరాంజీమఠం నిర్వాహకులు అందుకు భిన్నంగా ఇక్కడ సామాన్యభక్తుల నుండి దర్శనం పేరుతో డబ్బులు వసూలుచేస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. తిరుమలలో ప్రసిద్ధ స్థానిక ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వీటిని దర్శించడానికి తిరుమలకు వచ్చిన ఇతర రాష్ట్రాల యాత్రికులు ఆసక్తిచూపుతుంటారు. తిరుమలలో జాపాలి ఆంజనేయస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయాలను హథీరాంజీమఠం నిర్వహిస్తుంది. మఠం తరపున కస్టోడియన్, మహంతులు వీటి నిర్వహణ చూడటంతో భక్తుల



నుండి దర్శనాల పేరుతో ప్రత్యేక, సాధారణ క్యూలైన్లపేరుతో డబ్బులు వసూలుచేసి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడంలేదు. ఉచిత ప్రవేశం అనుమతిలేదని సిబ్బంది భక్తులకు నిరాకరిస్తున్నారని, ఆలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



## తిరుపతి గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడండి

### నెల్లూరులో మంత్రి ఆనంను కలసిన గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ మునికృష్ణ

**తిరుపతి,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాలకే తలమానికంగా ఉన్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడాలని, ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా సహకారం అందించాలని రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ కోరారు. గంగమ్మతల్లి విశిష్టత గురించి మంత్రికి విన్నవించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా చేసిన అభివృద్ధి గురించి వివరించారు. గంగమ్మ ఆలయాన్ని దర్శించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రిని తోలిసారి కలవడంతో దుశ్శాలువతో సన్మానించి, శ్రీవారి తీర్థప్రసాదాలు, గంగమ్మ ప్రసాదాలను అందజేశారు.

ధైర్యం అన్నదే అసలయిన సంపద.
ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

-జేమ్స్ చెర్రీ

# సునాక్ ఓటమికి కారణాలెన్నో!

ప్రపంచదేశాలను ఎక్కువగా ఆకర్షించిన సామ్రాజ్యవాద దేశం ఎన్నికలు అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసాయి. ఒకప్పుడు దేశాలను ఏలుతూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన బ్రిటన్‌రాజ్యం ఆర్థిక సంక్షోభంతోపాటు బ్రెగ్జిట్‌తో అన్నింటా వైఫల్యాలు సవాళ్లనే ఎదుర్కొంది. ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకుగాను ఆర్థికవేత్త అయిన రిషిసునాక్ పదవీబాధ్యతలు చేపట్టినా రెండున్నరేళ్ల ఆయన పాలనను ప్రజలు తిరస్కరించారు. 14ఏళ్ల తర్వాత బ్రిటన్‌లో లేబర్‌పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది. అదికూడా సునామిలాంటి విజయంతో పాలన పగ్గాలు చేపట్టింది. మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ ఇప్పుడు బ్రిటన్‌కు ప్రధాన మంత్రి అయ్యారు. అయితే అత్యంత సమర్థుడిగాను, ఆర్థిక సంస్కరణల పరంగా అనుభవం ఎంతో ఉన్న రిషిసునాక్ ఓటమివెనుక కారణాలేంటి? ఎందుకు ఇలా కన్సర్వేటివ్స్ పార్టీఘోరంగా ఓటమి చవిచూసింది. ప్రధానిగా రిషిసునాక్‌కు అనుభవం సరిపోలేదా? ఆయన్ను వెంటాడినలోపాలు, సవాళ్లు ఏమిటి? ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధి, నిరుద్యోగం, జాతీయ ఆరోగ్య సేవాసంస్థ పనితీరుతెన్నులే ఆయన్ను ఓటమికి చేరువచేశాయా అన్నది ఇప్పుడు నిపుణులు సంధిస్తున్న ప్రశ్నలు. ముఖ్యంగా కన్సర్వేటివ్స్ పార్టీ పాలన చేపట్టిన గడచిన పదేళ్లలో ఐదుగురు ప్రధానులుమారారు. బ్రెగ్జిట్, కొవిడ్ కట్టడి విధానం, బహుళ నాయకత్వ పోటీలు, పార్టీలో సిద్ధాంతపరమైన విభేదాలు ఈపార్టీకి ప్రజల్లో ఏహ్యాభావాన్ని పెంచింది. అంతేకాకుండా బ్రిటన్‌లో జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. ఎన్‌హెచ్‌ఎస్ వెయిటింగ్ జాబితా కూడా చేంతాడులా పెరిగింది. అక్రమ వలసలు బ్రిటన్ తలుపులుతట్టాయి. ఇవన్నీ కలగలిపి టోరీల ఓటమికి ప్రధానకారణాలుగా నిలిచాయి. అంతేకాకుండా సునాక్ 11బిలియన్ పౌండ్లవడ్డీని అనవసరంగా చెల్లించారన్న విమర్శలున్నాయి. బ్రిటన్‌లో ప్రభుత్వరంగ నికర రుణం2.6లక్షలకోట్ల పౌండ్లుగాఉంది. జిడిపిలో 98 శాతానికి ఉన్నట్లు అంచనా. అంటే ప్రతిపౌరుని నెత్తిన 37,900పౌండ్ల భారం ఉన్నట్లు ఆర్థికనిపుణులు అంచనా వేసారు. అలాగే కొవిడ్ కట్టడి ప్రణాళికలు ప్రజల్లో మంచి పేరుతెచ్చినా తదనంతరం జరిగిన పార్టీగేట్ కుంభకోణాలు కన్సర్వేటివ్స్ పార్టీపట్ల ప్రజల్లో చులకన భావాన్ని పెంచాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు ఎన్నికలకు ముందు గతఏడాది రిషిసునాక్ ఐదు వాగ్దానాలు చేసారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికవ్యవస్థకు ఊతం ఇచ్చే ప్రణాళికలు, అప్పులు తగ్గించడం, నేషనల్ హెల్త్‌స్కీం కింద వేచి ఉండే వ్యవధిని తగ్గించడం, చిన్నచిన్న పడవల్లో అక్రమంగా వలసవస్తున్న వారిని నిరోధించడం అనే హామీలు ఇచ్చారు. జులైలో సాధారణ ఎన్నికలకు రిషిసునాక్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆనాటికి ద్రవ్యోల్బణం బ్రిటన్‌లో మూడేళ్ల కనిష్టం అంటే 2.3శాతానికి చేరింది. దీనివల్ల దేశం ఆర్థికమాంద్యం నుంచి బయట పడుతున్నదనే ప్రజలంతా భావించారు. అప్పులు పెరుగుతుంటే తగ్గుతున్నాయని రిషిసునాక్ చెప్పడంగణాంకసంస్థలు పెద్ద తప్పిదంగా భావించాయి. ఇదిలా ఉంటే సునాక్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి చూస్తే జాతీయ ఆరోగ్య పథకం కింద వెయిటింగ్ పీరియడ్ భారీగాపెరిగింది. ఆయన అధికారంలో ఉండగానే వైద్యులంతా సమ్మెలకు దిగారు. అలాగే చిన్నపడవల్లో అక్రమవలసలు వస్తున్నవారందరినీ రువాండాకు తరలించాలనే ప్రధాని నిర్ణయంకూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఇది అత్యంత వ్యయభరితమైనదని ఎన్నికలకుముందు ఇలా రువాండాకు తరలిస్తే కన్సర్వేటివ్స్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని కూడా విమర్శలు వచ్చాయి. పన్నురహిత పింఛన్‌ను, 18 ఏళ్లు నిండిన వారంతా ఏడాదిపాటు నిర్బంధ జాతీయ సేవచేయాలన్న పథకాలపైనా ఎన్నికల్లో చేసిన ప్రచారాలు కన్సర్వేటివ్స్ పట్ల ముఖ్యంగా రిషిసునాక్‌పైనా విముఖతను పెంచాయి. వాస్తవానికి సునాక్ బాధ్యతలు చేపట్టే సమయానికి పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పార్టీని ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించి కొంతవరకూ విజయం సాధించగలిగారు. కానీ ఎన్నికలకు ముందుచేసిన సర్వేల్లో లేబర్ పార్టీ కంటే కన్సర్వేటివ్స్ పార్టీ వెనుకబడింది. ఆనాడే సర్వేలన్నీ లేబర్‌పార్టీ విజయం ఖాయమని తేల్చిచెప్పేసాయి. వీటికితోడు ఎన్నికల ముందే పలువురు మంత్రులతోపాటు అనేకమంది ఎంపిలు కూడా రాజీనామా చేసారు. ఇవన్నీ అధిగమించడం రిషిసునాక్‌కు పెనుసవాలుగానే మారినా కొంతలోకొంత అన్నింటినీ దాటుకుని ధైర్యంతో నిలబడగలిగారనే చెప్పాలి. తొలిభారత సంతతి బ్రిటన్ ప్రధానిగా ముద్రపడిన రిషిసునక్ స్వతహాగానే ఆర్థికవేత్త. గోల్డ్‌మ్యాన్ శాక్స్‌లో బిలియన్‌డాలర్ల ఫండ్‌ను సమర్థవంతంగా నిర్వహించి పేరుతెచ్చుకున్నారు. రిచ్‌మండ్స్ నుంచి పోటీచేసి గెలుస్తూవచ్చారు. ఓటమిని ధైర్యంగా అంగీకరించిన నేతగాకూడా ఇప్పుడు నిలిచారు. ఓటమి నుంచి నేర్చుకోవాల్సింది కూడా ఎంతోఉంది. భవిష్యత్తులో లేబర్‌పార్టీ నుంచి ఎదురయ్యేసవాళ్లను అధిగమించడంలోకన్సర్వేటివ్ నేతగా ఆయన పార్టీని కూడా ముందుకు నడిపించాల్సిన అవసరంఎంతో ఉంది. ప్రధాని పదవికి రాజీనామా చేసినా పార్టీలోనే కొనసాగుతానన్న సునాక్‌స్థానంలో ఇప్పుడుటోరీలు మరోనేతను ఎంపికచేయడంపై దృష్టిసారించారు. అయితే బ్రిటన్ చరిత్రలో ఎన్నడూలేనంత ఘోరంగా ఈసారి టోరీలు ఓటమి చవిచూసారు. 650మందిసభ్యులున్నపార్లమెంటు హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో కేవలం 121స్థానాలకు మాత్రమే పరిమితం కావడంచూస్తే గడచినకాలంలో టోరీల వైఫల్యాలెన్నోఉన్నాయనే భావన సర్వత్రావ్యక్తమైంది. అందువల్లనే సమర్థుడైన ఆర్థికమంత్రి అయినప్పటికీ సునాక్ పాలన తీరుపట్ల బ్రిటన్‌ప్రజలు విముఖతచూపించినట్లుఈ ఎన్నికలఫలితాలు స్పష్టంచేసాయని నిర్ద్వంద్వంగా చెప్పాలి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

# చట్టాల మార్పులు న్యాయపాలనకు తోడ్పడుతాయా?

*శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో) అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైన రీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయవ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది.*



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగంతో కూడిన ప్రజాస్వామ్యంలో చట్టసభలు చట్టాలను సవరించడం, మార్చడం, తీసివేయడం నిరంతర ప్రక్రియ అని అనుకోవచ్చు. ఈ మధ్యకాలంలో మనదేశంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నేరాల చట్టాల మీద దృష్టి మరలించి నేరన్యాయచట్టాలను కొత్తగా రూపొందించింది. కొత్త చట్టాలు జులై 1వ తారీఖు నుంచి అమలులోకి వచ్చాయి. 1825లో మెకాలే భారతీయ శిక్షాస్మృతిని మొదటిసారి రూపొందించారు. 1872లో జేమ్స్ స్టీఫెన్ భారతీయ సాక్ష్యాధార చట్టాన్ని రాశారు. మనం కొత్తగా చేసుకున్న ఈనేరన్యాయ చట్టల హేతుబద్ధత ప్రస్తుతం ప్రతిచోటా చర్చాంశంగా మారింది. పాతపేర్లు ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ క్రిమినల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్‌యాక్టు బదులుగా భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) భారతీయ నాగరిక సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్) భారతీయ సాక్ష్య అధినియం (బి.యస్.ఎ) పేర్లతో కొత్త చట్టాలు వచ్చాయి. పేర్లు మార్చినంత మాత్రాన చట్టాలు కూడా నిజమైన మార్పులతో సవరించబడ్డాయా అన్నది చర్చనీయాంశం. ప్రజల మాట అటుంచి లాయర్లు, పోలీసులు, న్యాయవ్యవస్థలోని వారు పాత పేర్లతోనే సవరిస్తే ఏంపోయింది అని అడుగుతున్నారు. ఇంగ్లీషు పేర్లు ఎన్నో ఏళ్లనుంచి వాడుకలో ఉండటం చేత హో ఈ సెక్షన్ ఈ నేరానికి సంబంధించినదా అని తేలిగ్గా గుర్తించడానికి అవకాశం ఉండేది. అది కొన్నాళ్లపాటు కోల్పోయాం. మాట వరుసకు ఐపిసి 302అంటే హత్యకు సంబంధించిన నేరం అని సామాన్యుడికి కూడా తెలుసు. ఈకొత్త చట్టంలో సెక్షన్ 302 బదులు ఈ 99వచ్చింది. గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. చట్టాల భాషను, పేర్లను సులభతరం చేయాలన్న ఆధునిక సిద్ధాంతాన్ని పక్కనపెట్టి ఈ కొత్త చట్టాలను రూపొందించారని కొంత మంది విమర్శించవచ్చు. కానీ కొంత లాజిక్‌ను మనం పరిగణనలోకి తీసుకోవాలి. లీగల్ భాష కావాలని జటిలం చేశారా అని సామాన్యుడికి ఆ పుస్తకాలు తిరగేసినప్పుడు సందేహం కలుగుతుంది. అలాంటి సందేహాలను పక్కన పెట్టి అన్ని విధాలా అర్థమయ్యేరీతిలోచట్టాలు కొత్తగా రూపొందించుకొనే అవకాశాన్ని చేజార్చుకున్నామా అన్నఅనుమానం ప్రస్తుతం ఈమార్పులను చూసినప్పుడు ఎవరికైనా రాకమానదు. ఈ చట్టాలను మార్చే నేపథ్యంలో నేరచట్టాలతో సంబంధం నెరిపే పోలీసులకోసం చేసిన సంస్కరణలు కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే బాగుండేది. కొన్ని సంస్కరణల సారాంశాన్ని శిక్షాస్మృతిలో చేర్చినట్లయితే పోలీసుల బాధ్యత వృత్తిరీత్యా మరింతగా పెరిగే అవకాశం ఉండేది. అందరూ ఎక్కువగా పరిగణనలోకి తీసుకొని చర్చిస్తున్నసెక్షన్, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 124ఏ ను అయితే తొలగించారు కానీ



దాని స్థానంలో సెక్షన్ 152ను ప్రవేశపెట్టారు. ఈ సెక్షన్ గతంలోని రాజద్రోహం (124ఏ)కంటే ఎక్కువ ప్రమాదకరమైన నిబంధనలతో కూడివున్న సెక్షన్‌గా రూపొందించబడింది. రాజద్రోహం బదులుగా దేశద్రోహం పేరు పెట్టారు. అయితేనేం దొందూదొందే అన్న తీరులోనే మార్పుచేయడం జరిగింది. శిక్షను మూడేళ్ల నుంచి ఏడేళ్లకు పెంచారు. ఈ చట్టం కిందచర్యలు తీసుకోవడానికి యధావిధిగా దేశ సమైక్యత, సమగ్రత లాంటి వాటిని ఉటంకిస్తూ ఇంతకుమునుపు మాదిరే అరెస్టులు చేయొచ్చు. పోలీసులను అనవసరంగా బలోపేతం చేస్తుంది ఈ సెక్షన్. మన శిక్షాస్మృతిలో చాలా చట్టాలు కఠినతరమైనవి, ఎక్కువకాలం శిక్షలుపడేవి ఉన్నాయి. ఇలాంటి సెక్షన్లను కొత్త చట్టంలో చేర్చాల్సిన అవసరం లేనేలేదు. దేశ సమగ్రత, దేశ సమైక్యత చట్టం తప్పక కాపాడవల్సిందే కానీ పౌరహక్కులను గురించి కూడా కొత్త చట్టాలు రూపొందించబడినప్పుడు ఆలోచన చేసినట్లయితేన్యాయ చట్టం సమతూకంలో ఉండేది. అధికార దుర్వినియోగానికి పాల్పడేవిధంగా సెక్షన్ 187కింద పోలీసు కస్టడీ రిమాండ్ కాలాన్ని 15 రోజుల నుంచి 90 రోజులు పెంచే అవకాశం ఇవ్వటం అనేక విమర్శలకు తావిస్తున్నది. ఈ సందర్భంగా జస్టిస్ మాలిమత్, మాజీ హోం సెక్రటరీ పద్మనాభయ్య వరకు ఎందరో సూచించిన పోలీసు సంస్కరణలను కొత్త చట్టాలను రూపొందించినప్పుడు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. (సెక్షన్ 113 టెర్రరిస్టు చట్టం పోలీసులకు విచ్చలవిడి అధికారాలు కల్పిస్తున్నదని విమర్శకులూ, న్యాయనిపుణులు భావిస్తున్నారు. నేర స్థలాలు, సెర్చెస్ వీడియోలు తీయడం, దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలతో సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు తోడ్పడడం, మంచి మార్పులు, చేర్పులుగా గుర్తించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్ననేరాలు చేసేవారిలో పరివర్తనకు తోడ్పడుతుంది. ఎఫ్ఐఆర్ నుంచి కేసు డైరీలు, చార్జిషీట్లు, న్యాయ నిర్ణయాలు అన్నికేసులలో డిజిటలైజ్ చేయడం ఒక విధంగా నేరాల రికార్డును రికార్డు చేయడమే. నేర పరిశోధనలో ఈ రికార్డులు ఉపయోగపడతాయి. ఈ కొత్త చట్టాలను ప్రవేశపెట్టబోయే ముందు దేశంలో విస్తృత చర్చకు అవకాశం కలిగించకపోవడం దురదృష్టకరం. కొవిడ్ నేపథ్యంలో పార్లమెంటులో ఈ బిల్లుల మీదసమగ్ర చర్చజరిగిన దాఖలాలులేవు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచనలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. పోలీసు కస్టడీకి సంబంధించిన మార్పు చాలావిమర్శలకు దారితీసింది. శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో)అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైనరీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయ వ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది. ●

# విద్యారంగ సవాళ్లను ఎదుర్కోవడమెలా?

కె. విజయగౌరి

ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా, జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థల లక్ష్యం. గడచిన అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సంస్కరణల ప్రభావం అనేక నష్టాలకు దారితీసింది. సరిగ్గా దేశంలో కొవిడ్ కష్టకాలంలో ఉండగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తీవ్రమైన విద్యాసంస్కరణలను తీసుకొచ్చారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉన్న కరోనా సమయంలో చట్టాలు, జిఓలు తీసుకురావడానికి, అమలుకు సరైన సమయం ఎన్నుకున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతనవిద్యావిధానం 'ఎన్ఇపి'-2020 పేరుతో చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వంఎన్ఇపిలో భాగంగా విద్య పునఃవ్యవస్థీకరణ ప్రాజెక్టు పేరుతో సంస్కరణలు చేపట్టామని ప్రకటించింది. కొద్ది రోజులలో ఎన్ఇపికి అనుగుణంగా జీఓలను, ఉత్తర్వులను జారీ చేసి అమలు చేయడం మొదలు పెట్టింది. 10+2 విద్య నిర్మాణ స్థానంలో 5+3+3+4 విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. పునాది దశ మూడు సంవత్సరాల ప్రీస్కూల్, ప్రాథమిక పాఠశాలలు1,2 తరగతులుగా, ప్రిపరేటరీ దశ 3-5తరగతులుగా, మధ్యదశ 6-8 తరగతులుగా, సెకెండరీ దశ9-12 తరగతులుగా విడదీసింది. ఒకటి నుండి ఐదు తరగతులుగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు వేలసంఖ్యలో 1,2 తరగతులుగా మిగిలిపోయాయి. కి.మీ దూరంలోపల హైస్కూలుకు దగ్గరలో గల ప్రాథమికపాఠశాలల్లో 3,4,5తరగతులను విలీనం చేయడం ఫలితంగా, ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మీడియంను పరిమితం చేయడం ఫలితంగా 2020-21 విద్యాసంవత్సరంలో 46 లక్షలు పైచిలుకుగల విద్యార్థులు 36లక్షలకు తగ్గిపోయారు. హై స్కూలులో ఒకే మీడియం ఆధారంగా ఉపాధ్యాయుల పోస్టులను కుదించారు. పీరియడ్ల సంఖ్య పెరిగి పనిభారం పెరిగింది. రేషనలైజేషన్ ప్రక్రియ పెద్దఎత్తున జరిగింది. ఎంత విచిత్రమంటే హైస్కూలులో 3,4,5 తరగతులను విలీనం చేశారు గనుక ఆ విద్యార్థుల బోధనకు ప్రాథమికోన్నత పాఠశాలల్లో గల స్కూలు అసిస్టెంట్లను హై స్కూలుకు తరలించారు. అంటే ఆ పాఠశాలల్లో చదువుతున్న 6,7,8 తరగతుల విద్యార్థులకు స్కూల్ అసిసెంట్లు అవసరం లేదని భావించారు. సెకండరీ గ్రేడ్‌టీచర్లే వారికి బోధన చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. క్రమేణా యుపి పాఠశాలల్లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల బాటపట్టారు. ప్రైమరీ పాఠశాలలను హైస్కూల్స్‌లో విలీనం చేయడం వలన విద్యార్థులు అక్కడ ఇమడలేక ప్రైవేట్ స్కూల్స్‌కు కొంతమంది, డ్రాపౌట్స్‌గా కొంతమంది మిగిలారు. మరల మరుసటి యేడాది యుపి స్కూల్స్‌కు స్కూల్ అసిస్టెంట్లు ఉండాలని ఒకే మీడియం అమలు ప్రాతిపదికన హైస్కూల్స్ నుంచి అదనపు పోస్టులుగా తేల్చి యుపి స్కూల్స్‌కి పంపించారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో గందరగోళపరిస్థితులు దాపురించాయి. 2023-24 విద్యాసంవత్సరం నాటికి 39లక్షలు ఎన్రోల్మెంట్ ఉంటుందని ప్రకటించిన రెండునెలల నుండే ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షలమంది తగ్గిపోయారు. మొదటి సంస్కరణ 3,4,5 తరగతుల విద్యార్థులను బలవంతంగా హైస్కూల్స్‌లో విలీనం చేయడం, రెండవ సంస్కరణ 1,2తరగతులు మాత్రమే ప్రాథమిక పాఠశాలలో మిగిలి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడం. మూడవ సంస్కరణ ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను హైస్కూల్స్‌కు తరలించడం. నాల్గవ సంస్కరణ యుపి స్కూల్స్ సబ్జెక్టు టీచర్లు లేకుండా వాటిని ఎస్‌జిటిలతోబోధన చేయించడాన్ని గమనించిన తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించారు. ఐదవ సంస్కరణ 3వ తరగతి నుండే ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేయడంతో విద్యార్థులు ఏ మీడియంలో చదువుకోవాలనే ఆప్షన్ లేకపోవడంతో డ్రాపౌట్స్‌గా మారారు. ఆరవ సంస్కరణ ఉపాధ్యాయుల కొరతను నియామకాల ద్వారా కాకుండా అవసరం అయిన చోటికి నిబంధనలకు విరుద్ధంగా రేషనలైజేషన్, అడ్జెస్ట్‌మెంట్లు చేయడంతో విద్యార్థుల బోధన, పర్యవేక్షణపై తీవ్రమైన ప్రభావం చూపడంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఆసక్తి కొరవడింది. ఏడవ సంస్కరణ రాష్ట్ర సిలబస్‌ను కాదని, విద్యాహక్కు చట్టాన్ని నిర్లక్ష్యంచేసి దశలవారీగా సిబిఎస్ఇ సిలబస్‌ను రాష్ట్రపాఠశాలల్లో ప్రవేశపెట్టడం, విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయకపోవడంతో నష్టపోతున్నారు. ఎనిమిదవ సంస్కరణ ఇంగ్లీషులో ప్రావీణ్యత అనే పేరుతో డిజిటల్, ఆన్‌లైన్, ఐ.ఎ.ఎఫ్.పి, 8వ తరగతి నుండి టాబ్‌లు పంపిణీ చేయడం, 3వ తరగతి నుండి టోఫెల్ పరీక్షలు నిర్వహించడం వంటివి అసలు చదువు కంటే వారి ఆలోచనలను పక్కదోవ పట్టించాయి. ఈ కారణంగా హైస్కూల్స్‌లో విద్యార్థులు ఉపాధ్యాయుల కంట్రోల్ లేకుండాపోయారు. పైసంస్కరణలు అన్ని నూతన జాతీయ విద్యావిధానంలో భాగంఅంటూనే 172,117జీఓలు జారీచేసి ఎన్ఇపిలో విధానాల అమలుకు కేంద్రప్రభుత్వంతో ఒప్పందం పెట్టుకుని పాఠశాల విద్యారంగానికి తీవ్రమైన నష్టాలను కలుగచేసింది. ఈసంస్కరణల అమలుతో 1నుండి 10వ తరగతి వరకు లక్షల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో పెరగవలసిన నమోదు తగ్గిపోతున్నది. తాజాగా మే 29, 2024నాటి గణాంకాలు పరిశీలిస్తే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 11వేలపైగా అయ్యాయి. 22వేలకుపైగా బడుల్లో 50 మంది కంటే తక్కువ మంది పిల్లలు ఉన్నారు. ●

# నానాటికి పెరుగుతున్న నీటి కొరత

దుంగ జయరామ్

మొన్న బెంగళూరు ఇప్పుడు ఢిల్లీ నగరాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇంతకుముందుకూడా దేశంలోని అనేక పెద్దనగరాలు నీటి కొరతను చవిచూశాయి. 2019 సంవత్సరంలో చెన్నైలో నీటికొరత లక్షల జనాభాను ప్రభావితం చేసింది. అనేక హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపారాలను మూసివేయడానికి కారణమైంది. ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా సుమారుగా పద్దెనిమిది శాతం. కాని ప్రపంచ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే మనదేశంలో ఉన్నాయి. దేశంలో 82కోట్ల మందికిపైగా ప్రజలు తక్కువ నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ జనాభాలో దాదాపు 60శాతం గంగా నదీపరీవాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలిన 60 కోట్ల మంది నీటి కొరతతో అల్లాడుతున్నారు. జనాభాలో అధిక భాగం వారి రోజువారీ అవసరాలకు నీటిని పొందేందుకు నమ్మకమైన స్థిరమైన మార్గాలను కలిగిలేరు. గ్రామీణ, పట్టణ ప్రాంత నీటిసరఫరాలో వరుసగా 85శాతం, 45శాతం భూగర్భజలాల మీదనే ఆధారపడుతున్నాయి. దీనికితోడు తాగునీటి కాలుష్యం భూతంలా వెంటాడుతుంది. నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ నివేదిక 2018 ప్రకారం 70శాతం నీరు కలుషితమని, 75 శాతం ఇళ్లకు వారి ఆవరణలో తాగునీరు అందుబాటులో లేదని, 84 శాతంగ్రామీణ కుటుంబాలకు మంచినీటి కుళాయిల సౌకర్యం లేదని తెలిపింది. అసురక్షితమైన తాగునీరు దేశంలో ప్రతీయేటా సుమారు రెండులక్షల మందిని పొట్టన పెట్టుకుంటుందని నివేదించింది. 2030 సంవత్సరం నాటికి దేశ జనాభాలో 40శాతం లేదా 60కోట్ల మంది ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కోబోతారని హెచ్చరించింది. పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, డిటర్జెంట్స్, వ్యవసాయ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, ప్రాచీన సామాజిక అలవాట్లు, ప్లాస్టిక్, చెత్త మొదలైన నీటి కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇవి అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ నీటి వనరులపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమల కోసం అధిక భూగర్భజలాల వెలికితీత జలాశయాలను తిరిగి నింపగలిగే దాని కంటే వేగంగా క్షీణిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు బాష్పీభవన రేటును వేగవంతం చేస్తాయి. ఇది రిజర్వాయర్లు, నీటివనరుల నుండి నీరువేగంగా క్షీణతకు దారితీస్తుంది. దేశంలో సరైన నీటినిర్వహణ వ్యవస్థలు లేవు. పైపులు, కాలువలలో లీకేజీలు విలువైన నీటిని వృధా చేస్తున్నాయి. దేశంలో వాతావరణ మార్పు నీటి వనరులపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తున్నాయి. నీటి అవసరాలకోసం అస్థిరమైన రుతుపవనాలపై ఆధారపడటం ఈ సవాలును ఇంకొంచెం పెంచుతుంది. మొత్తం వర్షపాతంలో పదిశాతం నుండి ఇరవైశాతం వర్షపాతానికి ఈశాన్య రుతుపవనాలు బాధ్యత వహిస్తున్నాయి. అయితే నైరుతి రుతుపవనాలు సుమారు ఎనభై శాతం వర్షపాతాన్ని అందిస్తాయి. అందువల్ల వర్షాకాలంలో వాతావరణ మార్పుల ప్రభావం దేశంలో వర్షపాతం తగ్గడా



నికి, నీటి కొరతకు ముఖ్యమైన కారణాలలో ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో రుతుపవనాలు చాలా చెదురుమదురుగా మారాయి. భూగర్భజలాల నిరంతర దోపిడీ కారణంగా భారతదేశంలో భూగర్భజల స్థాయి 61 శాతం తగ్గాయి. దీర్ఘకాలిక నీటి నిర్వహణ ప్రణాళిక లేకపోవడం వల్ల దేశంలోని అనేకనదులు ఎండిపోతున్నాయి. లేదా కలుషితమయ్యాయి. మురుగునీటిని పునర్వినియోగానికి శుద్ధి చేయడంలో భారతదేశం కూడా కొరవడింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పర్యావరణ అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ నివేదించిన ప్రకారం జనాభా పెరుగుదల, పట్టణీకరణ, చెరువులు అక్రమణాల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా నగరాలు, పట్టణాల నుండి శుద్ధి చేయని లేదా పాక్షికంగా శుద్ధి చేయబడిన మురుగునీటిని విడుదల చేయడం, వాటి సంబంధిత పరీవాహక ప్రాంతాలలోని పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, నిర్వహణలో సమస్యలు, ఉత్పత్తి చేయబడిన మురుగునీటి నిర్వహణకు తగిన మౌలికసదుపాయాలు లేకపోవడం వలన నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొంది. అసమర్థ వ్యవసాయ పద్ధతులు, అధిక భూగర్భజలాల వెలికితీత కీలకమైన నీటివనరులను క్షీణింపచేశాయి. వాతావరణమార్పులు, క్రమరహిత వర్షపాతం పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. దేశ ప్రజల పేలవమైన నీటి నిర్వహణ, సరైన మౌలిక సదుపాయాల కొరత కూడా సంక్షోభాన్ని తీవ్రతరం చేయడంలో ముఖ్యమైన పాత్రపోషిస్తున్నాయి. ఇవే పోకడలు కొనసాగితే భవిష్యత్తులో కూడా నగరాలు నీటికొరతను ఎదుర్కోవడానికి సిద్ధంగాఉండాలి. నీటి కొరతనుపరిష్కరించేందుకు బహుముఖ విధానం అవసరం. నీటినిల్వ సామర్థ్యాన్ని పంపిణీని మెరుగుపరచడానికి, నీటిసంబంధిత విపత్తుల ప్రభావాలను తగ్గించడానికి ఆనకట్టలు, రిజర్వాయర్లు, కాలువలు వంటి నీటిమౌలిక సదుపాయాలపై దేశం పెట్టుబడి పెట్టాలి. వర్షపునీటి సంరక్షణ, వాటర్‌షెడ్ నిర్వహణవంటి సమర్థవంతమైన నీటినిర్వహణ పద్ధతులను అమలు చేయడం ద్వారా నీటి వనరులను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. నీటి శుద్ధివ్యవస్థలో పెట్టుబడులు పెట్టడం, నీటిపారుదల పద్ధతులను మెరుగుపరచడం వలన నీటి వృధాతోపాటు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. డీశాలినేషన్ అనేది నీటి కొరత సమస్యను పరిష్కరించడానికి, ముఖ్యంగా తీరప్రాంతాలలో ఒకసంభావ్య అధునాతన సాంకేతికత. డీశాలినేషన్‌లో సముద్రపు నీటిని శుద్ధి చేసి దానిలోని ఉప్పును తొలగించి, దానిని తాగడానికి సరిపోయేలా చేయడం. గత దశాబ్దాలలో ఇజ్రాయెల్ ఇప్పటికీ పారిశ్రామిక గృహవినియోగంకోసం సముద్రపు నీటిని మంచి నీటిగా డీశాలినేట్ చేయడానికి ఒక క్రమబద్ధమైన పద్ధతిని అభివృద్ధి చేసింది. చెన్నై వంటి నగరాల నీటి అవసరాలను తీర్చడానికి తీరప్రాంతాల సమీపంలో డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటుచేయవచ్చు. ప్రజలలో నీటి సంరక్షణపై అవగాహన పెంచాలి. బాధ్యతాయుతమైన నీటివినియోగాన్ని ప్రోత్సహించడం చాలాఅవసరం. పట్టణప్రాంతాలకు సరఫరా చేయబడిన నీటిలో యాభై వ్యర్థ జలాలుగా తిరిగి వస్తున్నందున దానిని పారిశ్రామిక కార్యకలాపాలు లేదా పంట నీటిపారుదలకోసం శుద్ధిచేసి తిరిగిఉపయోగించుకునే అవకాశంఉంది. ఇది నీటి డిమాండ్‌ను కాలుష్య స్థాయిని తగ్గిస్తుంది. అదనంగా దీర్ఘకాలిక పరిష్కారాల కోసం స్థిరమైన నీటి కేటాయింపు నిర్వహణను ప్రోత్సహించే విధానాలు అవసరం. ●

# ప్రజావాక్కు



## చట్టాలు అమలు అవుతున్నాయా?

**ముఖ్యమంత్రిగారు** చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని తిరువూరు శాసనసభ్యునికి హితవు పలికారు. వాస్తవంలోకి వెళితే అక్కడ అధికారులు రాజకీయ అధికారంతో నేరసామ్రాజ్యం నిర్మించుకున్నఘరానా పెద్ద మనిషికి తొత్తులుగా వ్యవహరిస్తూ చట్టాల అమలును తుంగలో తొక్కారు. సదరు ఎమ్మెల్యే విజ్ఞప్తిని పెడచెవిన పెట్టడంవలనే న్యాయం కోసం రోడ్డెక్కే దుస్థితి నెలకొంది. ఆఎమ్మెల్యే స్పందన ప్రజల ఆక్రందనకు అద్దం పడుతుంది. అక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అధికారులపై చర్యలు శూన్యం. తీసుకున్నా బదలీలతో సరిపెట్టడం పరిపాటి అయింది. ఇంకా చట్ట పరిధి ఎక్కడ? గత ప్రభుత్వ హయాంలో14వేలకుపై చిలుకున్యాయస్థానం ఉత్తర్వులను అధికారులు అమలు చేయని ఘటనలతో బాధితులు కోర్టు తలుపు తట్టవలసి వచ్చింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విభజన సమస్యలు పరిష్కరించాలి

**ఆంధ్రప్రదేశ్** విభజన జరిగి పదేళ్లు పూర్తయ్యాయి. కానీ కొన్ని విభజన సమస్యలు మాత్రం ఇంకా అలాగేఉన్నాయి. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు రెండింటికీ హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండేది. కానీ భాగ్యనగరం ఇప్పటి నుంచి పూర్తిగా తెలంగాణకు మాత్రమే రాజధాని. రెండు తెలుగు రాష్ట్రాలఉమ్మడి ఆస్తులకుసంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసులు నడుస్తూనే ఉన్నాయి. వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థల విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా 9,10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల విషయంలో విభజన సమస్యలు ఒక పట్టాన కొలిక్కి రావడం లేదు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

**మన** ఉభయతెలుగు రాష్ట్రాలలో బడులు ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలునడుస్తున్నాయి. గ్రౌండ్‌లుకూడా ఉండవు. ఫీజులు వేలకు వేలువసూలు చేస్తున్నారు. ఉపాధ్యాయులకు జీతాలు కూడా అంతంత మాత్రమే ఇస్తున్నారు. కొన్ని చోట్ల అధికారులకు ఈవిషయాలనుతెలిపినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కావునాప్రభుత్వందీనిపై దృష్టిపెట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## పెరుగుతున్న నేరాలు

**దేశంలో** జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయన్న పలు నివేదికలుఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అనేకమంది యువతులు పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. భారతదేశంలోని కొందరు మైనర్లు యువకులు హత్యలు, సామూహిక అత్యాచారం, దోపిడీలు, స్నాచింగ్‌లు మొదలైన క్రూరమైన నేరాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత రికార్డులు రుజువు చేస్తున్నాయి. చిన్నారులు చేస్తున్న ఇలాంటి నేరపూరిత చర్యలు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. పలు ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు, పెరుగుతున్న విద్యా వ్యయంకారణంగా తమపిల్లల అదనపుఖర్చులను భరించలేకపోతున్నారు. ఇది పిల్లలు తప్పుడుమార్గాన్ని ఎంచుకోంటారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఒకే పరీక్షా విధానం ఉండాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో వెయ్యి ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ మేనేజ్మెంట్ పాఠశాలలో ప్రస్తుతం అమలవుతున్న సిబిఎస్ఈ ఈవిద్యాసంవత్సరంలో అమలుచేయబోయే పదవతరగతి సిబిఎస్ఈ పబ్లిక్ పరీక్షలు, పరీక్షా విధానంపై పరీక్షల అసెస్మెంట్, ఇంటర్నల్ అసెస్మెంట్, మూల్యాంకన విధానంపై ప్రభుత్వం సమీక్షచేయాలనిఉపాధ్యాయులు, విద్యార్థిసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వెయ్యి బిసిఎస్ఇ పాఠశాలలో ఒకే పాఠశాలలో కొన్నితరగతులకు స్టేట్‌అకాడమిక్ క్యాలెండర్, మరికొన్ని తరగతులకు సిబిఎస్ఇ క్యాలెండర్ అమలు చేయాలంటే కష్టతరం. సిలబస్ అందరికీ ఒకటే అయినప్పటికీ రాష్ట్రంలో ఉన్నవిద్యార్థులకు ఒకే పరీక్ష విధానం, సిబిఎస్ఈ గుర్తింపు ఉన్న పాఠశాలకు మరొక పరీక్షా విధానం సరైన నిర్ణయంకాదు.

-బి.తిలక్, ఆదిత్యనగర్, శ్రీకాకుళంజిలా

## ఉచితాల కన్నా దీర్ఘకాలిక ప్రయోజనాలే మిన్న

**నాణ్యమైన** విద్య, మెరుగైన వైద్యం ప్రజలందరికీ అందించేందుకుపాలకులు కృషిచేయాలి. దీంతో అక్షరాస్యత పెరుగుతుంది. ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ చేకూరే అవకాశం ఉంది. ఇక గ్రామాల్లో, పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడంతో పాటు మంచిరోడ్లు వేయాలి. ప్రజలకిచ్చే ఉచితాలు స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగిస్తే ఈపథకాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగిస్తాయి. కనుక పథకాలను అమలు చేయాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత



**డెహ్రాడూన్,జులై 7:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలోప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని గర్వాల్‌ప్రాంతంలో ఆది, సోమ వారాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనావేసింది. దీనితో చార్‌ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలి జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాక పోక లపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణప్రయాగ గౌచర మధ్యలోని బద్రీనాథ్ నేషనల్‌హైవేపై ముందురోజు ప్రమా దం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయం దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా మార్గమధ్యంలో కొండచరి యలు విరిగిపడ్డాయి. దీనితో వారిద్దరూ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదేరోజు రాంనగర్‌లోని ఓవంతెన కూలి పోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్రముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి అందరు కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

# రిసార్టులో చిక్కుకున్న వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్

**థాణె,జులై 7:** మహారాష్ట్రలోని థాణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయాన్నే గాలులతో కూడిన వానబీభత్సం సృష్టించింది. ఈ వర్షం ధాటికి పలుచోట్ల లోకల్ రైళ్ల తాత్కాలికంగా రద్దుకాగా కొన్ని భవనాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. థాణెలోని షాపూం ప్రాంతంలో ఒక రిసార్టును వరదనీరు చుట్టుముట్టగా అందులో చిక్కుకున్న 49మం దికిపైగా పర్యాటకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. బోట్‌లు, లైఫ్‌జాకెట్లసాయంతో వారిని కాపాడినట్లు సిబ్బంది తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తుసన్నద్ధతలో భాగంగా ముంబయి, థాణె, పాల్ఘర్ జిల్లాల్లో పలుచోట్ల 13 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించి ఉంచినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో కసర, టిట్వాలా స్టేషన్లమధ్య పలు లోకల్ రైళ్ల సర్వీసుల్ని రద్దు



చేసినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం 6.30 గంటల సమయంలో కురిసిన భారీ వర్షానికి అట్గావ్, థాన్సిట్ స్టేషన్ల సమీపంలో రైల్వేట్రాక్‌పైకి మట్టి చేరడం వసింద్ స్టేషన్ సమీ పంలో చెట్టుకూలి పోవడంతో నిత్య రద్దీగా ఉండే కల్యాణ్ కసర మార్గంలో రైళ్లరాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్ప డింది. ఈక్రమంలో ఆమా ర్గంలో లోకల్ రైలు సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు సెం ట్రల్‌రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. దీనితో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు వీలైనంతగా త్వరగా ట్రాక్‌లను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.



## నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

**రాంచి, జులై 7:**జార్ఖండ్‌ముక్తిమోర్చా నేత హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా మరోసారి పాలన పగ్గాలుచేపట్టారు. ఈ క్రమంలో సోమవారం అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహిం చనున్నారు. మంత్రిమండలి తన నిర్ణయం కూడా ప్రకటించింది. సోమవారం శాసనసభలో సీఎం సోరెన్ విశ్వాసపరీక్ష కోరనున్నారు. అయితే సభలో అధికార కూటమికి పూర్తి మె జార్టీ ఉండటంతో ప్రభుత్వం పరీక్షలో సులు వుగానే గట్టెక్కుతుంది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలసంఖ్య 81. అధికార కూటమి లోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడికి ఒకటి చొప్పున ఎమ్మెల్యేలున్నారు. ఇక విపక్ష బిజెపికి 30మంది ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస తీర్మానం నెగ్గాలంటే 42మంది సభ్యుల మద్దతు పలకాల్సి ఉంటుంది. అయితే లోక్‌సభ ఎన్నికల తర్వాత మ్యాజిక్ మార్కు 38కితగ్గింది. కాగా జెఎంఎంకు పూర్తిమెజార్టీ ఉండటంతో సులువుగానే సోరెన్ విశ్వాసపరీక్షలో నెగ్గనున్నారు. దీని తరువాత ఆయన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ గతనెల 28న బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 3న జెంఎంఎం నేతృత్వంలోని కూటమి ఎమ్మె ల్యేలు సమావేశం అయి హేమంత్‌ను శాసన సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శుక్రవారం జార్ఖండ్ 13వ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు.అప్పటివరకూ ముఖ్య మంత్రిగా పనిచేసిన చంపైసోరెన్‌ను పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు.

# మంజకోట్ ఆర్మీక్యాంప్‌పై ఉగ్రమూకల దాడి

**రాజౌరి(జమ్ముకాశ్మీర్), జులై 7:** జమ్ముకాశ్మీర్‌లో రాజౌరి వద్ద మంజకోట్ ఆర్మీక్యాంపు సమీపంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు గాయపడినట్లుగాప్రాథమిక నివేదికలు స్పష్టం చేసాయి. ఇప్పటికే కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. వీటిలో ఐదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరు సైనికులు కూడా అమరులయ్యారు. సైనికబలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్లు ప్రారంభం అయి రెండు రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. కుల్గాం జిల్లాలోని మోడెరగాం, ఫ్రిజలఖ్‌ప్రాంతాల్లో ఉగ్రకదలికలు ఉన్నాయన్న పక్కాసమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్లు చేపట్టాయి. మోడెర్‌గాం గ్రామంలోని ఒక ఇంట్లో ఉగ్రవాదులు నక్కినట్లు తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్, ఆర్మీ జవాన్లు కాల్పులుజరిపారు. అప్రమత్తం అయిన ఉగ్రవాదులు ఎదురుదాడి చేసారు. తీవ్ర



గాయాలపాలయిన ఓ జవాను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం భద్రతా దళాలు ఆ ఇంటిని ధ్వంసంచేసాయి. ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నాయి. ఇక కుల్గాంలోని ఫ్రిజల్‌ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్ మొదలైంది. సుదీర్ఘసమయం చోటుచేసుకున్న కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక జవాను మరణించారు. ఘటనా స్థలంలో మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉంటే జమ్ముకాశ్మీర్‌లో తాజా ఉగ్రదాడులవెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా ఉగ్రవాది సైపుల్లా సాజిద్‌జట్ హస్తం ఉందని భద్రతా సంస్థలు తెలిపాయి. పాక్‌లోని పంజాబ్ రాష్ట్రం కసూర్‌జిల్లా షాంగమాంగ గ్రామానికి చెందిన సైపుల్లా కరడు కట్టిన తీవ్రవాది అని ఆయనపై పదిలక్షల రివార్డు కూడా ఉందని ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. ఇస్లామాబాద్‌లోని బేస్‌క్యాంప్‌నుంచి సైపులా తన కార్యకలాపాలు సాగిస్తుండగా భారత సంతతికి చెందిన ఆయన భార్య ఆతనితో ఉంటూ సహకరిస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి గతంలోసైపుల్లా ఉగ్రకార్యకలాపాలు సాగించేవాడు. ప్రస్తుతం లష్కరేలో కొత్తవారిని చేర్చుకుని పాక్ సరిహద్దులనుంచి భారత్‌లోకి చొరబడే టెర్రిస్టులకు సాయం అందించడంచేస్తున్నాడు. లష్కరే ఆపరేషన్ కమాండర్‌గా కూడా వ్యవహరిస్తూ ఉగ్రనిధుల సమీకరణ, సాయంలో చురుకుగాఉన్నాడు. కొన్నేళ్లుగా కశ్మీర్ లోయలో పలుఉగ్రదాడుల్లో అతనిహస్తం ఉంది.



## విదేశీ పరిశోధక నౌకలపై శ్రీలంక నిషేధం ఎత్తివేత

**కొలంబో, జులై 7:** చైనా నిఘా నౌకలపై భారత్ ఓపక్క అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నా శ్రీలంక పక్కన పెడుతోంది. విదేశీ పరిశోధక నౌకలపై నిషేధం ఎత్తివేతకు నిర్ణయించింది జపాన్‌ను సందర్శించిన శ్రీలంక విదేశాంగమంత్రి ఆలీ సబ్రీ ఆదేశ మీడియాకు ఈ సందేశం ఇచ్చారు. వివిధ దేశాలకు వేరువేరు నిబంధనలను తమ ప్రభుత్వం అనుమతించదని తెలిపారు. ఈ నేపథ్యంలో చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమని సబ్రీ అన్నారు. ఇతర దేశాలమధ్య వివాదాలతో తమ దేశానికి సంబంధం లేదన్నారు. మారటోరియం వచ్చే ఏడాదిజనవరివరకూ ఉంటుందని ఆ తర్వాత విదేశీ పరిశోధన నౌకలను శ్రీలంక నిషేధించేదిలేదని సబ్రీ చెప్పారు.కాగా 2023 నవంబరు వరకూ చైనాకు చెందిన రెండు నిఘా నౌకలు శ్రీలంక ఓడరేవుల్లో ఉన్నాయి. దీనిపై భారత్,అమెరికాలు ఆందోళన వ్యక్తంచేసాయి. శ్రీలంక నౌకాశ్రయాలవద్ద అలాంటి నైకలను అనుమతించవద్దని కోరాయి. దీనితో ఈఏడాది జనవరిలో విదేశీపరిశోధన నౌకల ప్రవేశాన్ని శ్రీలంక నిషేధించింది. అయితే ఒక చైనా నౌక మినహాయింపునిచ్చింది. మరోవైపు వచ్చే ఏడాది నుంచి విదేశీ రీసెర్చి షిప్స్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీలంక నిర్ణయించింది.

# వయోజనుల కోసం స్పెయిన్ ప్రత్యేకయాప్

## పిల్లలకు అశ్లీలకంటెంట్ దూరంచేసే లక్ష్యం

**మ్యాడ్రిడ్, జులై 7:** స్పెయిన్‌లో అశ్లీల చిత్రా వీక్షణ అధికమైనట్లు డేల్ ఉనా వుల్టా అనే స్వచ్ఛంద సంస్థ గుర్తించింది. ఈఅంశాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చింది. వీక్షించేవారిలో అత్యధికంగా మైనర్లే ఉన్నారని ఆందోళన వ్యక్తంచేసింది. ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. 15 ఏళ్లకంటే తక్కువ వయసు వారిలో సగం మంది అశ్లీల చిత్రాలను వీక్షిస్తున్నట్లు తేలిందని తెలిపారు. దీన్ని అడ్డుకునేందుకు కొత్త ఆలోచనతో ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఒక యాప్‌ను కూడా తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్‌ను కార్టెరా డిజిటల్ బీటా అనేపేరుతో తెస్తున్నారు. స్థానికంగా ఈ యాప్‌ను పజాపోర్టే అని చెపుతున్నారు. అంతేకాకుండా స్పెయిన్‌దేశస్తులు దీన్ని పోర్న్‌పాస్‌పోర్టు అని పేర్కొంటున్నారు. ఇది ఒకమొబైల్ వ్యాలెట్‌గా పనిచేస్తుంది. దీన్ని ప్రభుత్వం జారీచేసే ఐదు గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకదానికిఅనుసంధానించాలి. వయసు ధృవీకరణ తర్వాత 18 ఏళ్లకంటే తక్కువ ఉన్నవారికి యాక్సెసల్ ఉండదు. నిర్ణీత వయసు దాటిన వారికి నెలకు 30 క్రెడిట్లు అందచేస్తారు. ఒక్కో క్రెడిట్‌కు ఒక క్యూఆర్‌కోడ్ జనరేట్ అవుతుంది. వాటిద్వారా లశ్లీల చిత్రాల వెబ్‌సైట్‌కు యాక్సెస్ లభిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్లు కచ్చితంగా యూజర్లవయసును ధృవీకరించుకోవాలి. అందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను మాధ్యమంగా వినియోగించాలి. అయితే ఇది ఐచ్ఛికమే. కావాలంటే వెబ్‌సైట్లు ఇతర మార్గాలద్వారాకూడా వయసును నిర్ధారించుకోవచ్చు. మైనర్‌కాదని ధృవీకరించడం మాత్రం తప్పనిసరి. దీన్ని కచ్చితంగా అమలుచేసే బాధ్యతను ప్రభుత్వం నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌కు అప్పగించింది. సోషల్ మీడియా సైట్లకు కూడా వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ విధానంతోప్రభుత్వమే అశ్లీల చిత్రాల వీక్షణకు అనుమతిన్చినట్లు అవుతుందని దుయ్యబడుతున్నాయి. స్పెయిన్‌ప్రభుత్వం మాత్రంమైనర్లను రక్షించేందుకు ఇంతకంటే మెరుగైన మార్గం లేదని సమర్థించుకుంది. మరోవైపు తప్పుదోవ పట్టించే సమాచారం నుంచి పిల్లలను దూరంగా



ఉంచాలన్న ఐరోపా సమాఖ్య నిర్ణయానికి అనుగుణంగానే తాము ఈ కొత్తపద్ధతిని తెస్తున్నట్లు చెపుతోంది. భవిష్యత్తులో ఈవ్యవస్థను ఇతర సభ్యదేశాలు సైతం అమలుచేసే అవకాశం ఉందని తెలిపింది.



## ఓటర్ల పోలింగ్ హాలిడేవల్లే మాకు సీట్లు తగ్గాయ్..

### మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబయి, జులై 7:** సార్వత్రిక ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి సీట్లు తగ్గడంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. కూటమి ఆధ్వర్యంలోజరిగిన ర్యాలీలో సీఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడారు లోక్‌సభ పోలింగ్‌రోజు మహారాష్ట్రలో మా కూటమి అనుకూలంగా ఓటువేసే సాంప్రదాయ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాకుండా హాలిడే తీసుకున్నారు. అందుకే మహారాష్ట్రలో మహాయుతి కూటమికి సీట్లు తగ్గాయి. దేశంలో కూడా ఇలాంటిపరిస్థితే ఉండటం వల్ల ఎన్డీయే కూటమి 400 సీట్ల మార్కును దాటలేక పోయింది. ఇలా జరగకపోతే ఎన్డీయేకు 400 సీట్లు సులువుగా దక్కేవని అన్నారు. ఈనష్టం మా కూటమిని భవిష్యత్తులో మరింత వ్యూహాత్మకంగా ఉండాలన్న అవసరాన్ని గుర్తుచేసిందని, పోలింగ్‌లో 60శాతంఓటర్లు పాల్గొని ఉంటే మేం కచ్చితంగా 40సీట్లు గెలిచేవాళ్లమని, లోక్‌సభ ఎన్నికల అనుభవాన్ని సమీక్షించుకుంటున్నామని అన్నారు. అదే ర్యాలీలోపాల్గొన్న డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కూడా మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూటమి వ్యాప్తిచేసిన అసత్యప్రచారాన్ని తమ కూటమినేతలు పట్టించుకోలేదని అన్నారు. దాని వల్లకూడా తమకు సీట్లు తగ్గాయని అన్నారు. మొత్తం 48 సీట్లలో ప్రతిపక్ష ఎంవిఎకు 30 సీట్లు వచ్చాయి. ఇక మహాయుతిలోని బిజెపికి తొమ్మిది, షిండే శివసేనకు ఏడుసీట్లు మాత్రమే సాధించగా ఎన్సీపీ ఖాతాకూడా తెరవలేదు.



## ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల జోరు

### రెండోరౌండ్‌లోనూ విపక్ష కూటమి హవా

**పారిస్, జులై 7:** ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల్లో కీలక దశకు చేరుకున్నాయి. పార్లమెంటులో దిగువసభ అయిన నేషనల్ అసెంబ్లీలోని 577 స్థానాలకుగాను 501 చోట్ల ముందురోజు రెండో రౌండ్‌లోభాగంగా పోలింగ్ జరిగింది. తొలి రౌండ్‌లో 76స్థానాలకు జరిగిన పోలింగ్‌లో విపక్ష నేషనల్ ర్యాలీ, దాని మిత్రపక్షాలు ఆధి క్యంచూపించాయి. పోలైన 68శాతం ఓట్లలో అతివాద నేషనల్‌ర్యాలీ కూటమి ఏకంగా 33.14 శాతం ఓట్లతో విజయం సాధించింది. మరో విపక్షకూటమి న్యూపాపులర్ ఫ్రంట్ 27.99 శాతం ఓట్లతో రెండోస్థానంలో నిలి చింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ సారథ్యంలోని మితవాద సెంట్రిస్ట్ ఎన్‌సింబల్ కూటమి కేవలం 20.04 శాతం ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయింది. జూన్‌లో జరిగిన యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లోమెరీన్ లీ పెన్‌కు చెందిన నేషనల్ ర్యాలీపార్టీ విజయం సాధించిన క్రమంలో విపక్షాలు పుంజుకుంటున్న సంకేతాలు వెలువడ్డాయి. దాంతో మేక్రాన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. రెండోరౌండ్‌లో కూడా నేషనల్ ర్యాలీ కూటమి హవావాయే కనిపించింది. అదే జరిగితే 289కి పైగా స్థానాలతో ఆ కూటమి పూర్తిమెజార్టీ సాధించగలదు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అతివాద కూటమిగా నేషనల్ ర్యాలీ అవుతుంది.

# పార్టీఆఫీసు ఆవరణలో ఖననంచేయడాన్ని తిరస్కరించిన హైకోర్టు

**చెన్నై,జులై 7:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హత్యచేసిన సంగతి తెలిసిందే. ఓవైపు దర్యాప్తు వేగం అయిన సందర్భంగా ఆయన భార్య కె.పోర్కోడి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తన భర్త ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయాన్ని పార్టీ కార్యాలయం ఆవరణలోనే ఖననంచేయాలని పిటిషన్ వేసారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. పార్టీ ఆఫీసు నివాసిత ప్రాంతంలో ఉన్నందున పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని జస్టిస్ విభవాని సుబ్బరాయన్ అన్నారు. ప్రత్యామ్నాయంగా మరేదైనా లొకేషన్ అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ తిరువళ్లూరుప్రాంతాన్ని సూచించారు. పొత్తూరు పంచాయితీలోని ఒకప్రైవేటు భూమిలో ఖననం చేయడానికి కోర్టు అనుమతించింది. ఒక స్మారకాన్ని కూడా నిర్మించాలనుకుంటున్నట్లు ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబం చెప్పడంతో తొలుత అంత్యక్రియలు ఎలాంటి అలజడులు లేకుండా పూర్తి చేయాలని ఆ తర్వాత స్మారకం విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించాలని జస్టిస్ సూచించారు. 47 ఏళ్ల ఆర్మ్‌స్ట్రాంగ్‌ను గత శుక్రవారం సాయంత్రం వేళ పెరంబూరులోని ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా నరికి చంపారు. ఈ హత్య తీవ్రసంచలనం సృష్టించడంతో రాష్ట్రప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టింది. ఎనిమిది మంది అనుమానితులను పోలీసులు ఇంతవరకూ అరెస్టు చేసారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని పోలీస్ ఉన్నతాధికారులు చెపుతున్నారు. కాగా ఈ హత్యపై దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పార్టీ జాతీయ సమన్వయకర్త ఆకాశ్‌ఆనంద్‌తోకలిసి చెన్నైకు చేరుకున్న ఆమె నేరుగా ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్మ్‌




స్ట్రాంగ్ భార్య పోర్కోడిని దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఆకుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అలాగే ఈ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కోరారు. తమిళనాడులో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యే ఒక నిదర్శని అని స్టాలిన్ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## తాగిడ్రైవ్‌చేసి దంపతులను ఢీకొన్న శివసేన నేత కుమారుడు

**ముంబై, జులై 7:** మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం శివసేననేత కుమారుడు మద్యం సేవించి బిఎం డబ్ల్యు కారుడ్రైవ్‌చేసాడు. స్కూటర్‌పై వెళుతున్న భార్యభర్తలను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మహిళ మృతిచెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. కేసునమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడికోసం వెతుకుతున్నారు. పాల్ఘడ్ జిల్లాకు చెందిన శివసేన డిప్యూటీ నేత రాజేష్‌షా కుమారుడయిన 24 ఏళ్ల మిహిర్‌షా రాత్రి జుహులోని ఒక బార్‌లో మద్యం సేవించాడు. ఆదివారం తెల్లవారు జామున ఇంటికి తిరిగి వెళుతుండగా లాంగ్‌డ్రైవింగ్‌కు వెళ్దామని డ్రైవర్‌తో అన్నాడు. కాగా వర్లీ ప్రాంతానికి చేరగా కారు తానుడ్రైవ్ చేస్తానని మిహిర్‌షా పట్టుబట్టాడు. బిఎం డబ్ల్యును వేగంగా నడిపిన ఆతడు స్కూటర్‌పై వళుతున్న చేపలు అమ్ముకునే భార్యాభర్తలను ఢీకొట్టాడు. వర్లీలోనిక ఓలివాడప్రాంతానికిచ ఎందిన కావేరి



కారుకిందనలిగి మరణించగా ఆమెభర్తప్రదిక్ తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు ఈప్రమాదం తర్వాత శివసేన నేత కుమారుడు షా అక్కడినుంచి పారిపోయాడు. కారు నంబరు ప్లేట్లను తొలగించారు. కారువెనుక అద్దంపై ఉన్న శివసేన స్టిక్కర్‌ను చించివేసారు. అయితే ఈప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ఞు పరిశీలించారు. శివసేన కుమారుడు కారుడ్రైవర్‌పై కేసునమోదు చేసారు. ఫోన్ స్విచ్ఛాఫ్‌చేసి పరారీలో ఉన్న మిహిర్‌షా కోసం పోలీసులు వెతుకుతున్నారు.

## కెంటకీ బర్త్‌డేపార్టీలో కాల్పులు

### నలుగురు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**వాషింగ్టన్, జులై 7:** అమెరికాలోని కెంటకీలో ఒక ఇంట్లోజరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులుచనిపోగా ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫ్లోరెన్స్ పోలీసుశాఖ వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు స్పాట్‌లోనే చనిపోయి పడి ఉన్నారని మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. పోలీసులు తెల్లవారుజామున మూడు గంటలకు ఆప్రాంతానికి చేరుకున్న సమయానికి కూడా ఆ ఇంట్లో కాల్పుల శబ్దం వచ్చిందని పోలీస్ చీఫ్ జెఫ్ మాల్లేరి తెలిపారు. ఆసమయంలో అక్కడ ఒక బర్త్‌డే పూల్ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. పోలీసుల రాకను గుర్తించిన ఒక అనుమానితుడు అక్కడినుంచి తన వాహనంలో పరారయిపోయాడని ఆయన అన్నారు. అయితే నిందితుడు అక్కడినుంచి వేగంగా దూసుకుపోయి ఒక గుంతలో పడ్డాడని తెలిపారు. నిందితుడికి కూడా ఒక బుల్లెట్ గాయం ఉందని వివరించారు. ఆతడిని కూడా సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఒక లైంగికనేరానికిగాను గతంలో శిక్షను కూడా అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. పార్టీకి వచ్చిన ఇతరులంతా ఆతడి గురించిన వివరాలను పోలీసులకు తెలపడంతో మొ త్తం ఆరాతీస్తే పాతనేరస్తుడని తేలింది. నింది తుడు ఒక్కడే కాల్పులకు తెగబడ్డాడని, ఇకపై ఆప్రాంతంలో ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఉండవని తెలిపారు.



# జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ


**కోల్‌కత్తా, జులై 7:** పూరిజగన్నాథ రథయాత్ర సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన రథయాత్రలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాల్గొన్నారు. అంతకుముందు మమతా బనర్జీ రథంముందు జగన్నాథుడు, బలభద్ర, సుభద్రలకు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ రథయాత్రలో రథంతాళ్లను లాగి మమతా బెనర్జీ లాంఛనంగా రథయాత్రను ప్రారంభించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఇస్కాన్ మందిరం పరిసరాలన్నీ జైబోలో జగన్నాథ్‌కీ జై అంటూ నినాదాలు మారుమోగాయి., మమతా బెనర్జీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ జగన్నాథుడు అన్ని వర్గాలకు ఆరాధ్యుడని ఆయన్ను ఆరాధించిన భక్తులకు అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. తాను ప్రతి ఏటా క్రమం తప్పకుండా జగన్నాథ యాత్రకు హాజరవుతున్నానని అన్నారు. హూగ్లీ జిల్లాలోని మహేష్‌లో ప్రతి ఏటా జరిగే జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగిందని అన్నారు. పూరి జగన్నాథ మందిరాన్ని పోలినట్లే కొత్తగా జగన్నాథ మందిరం నిర్మించారని, సముద్ర తీర దిఘా పట్టణంలో ఈ మందిరం కొద్దిరోజుల్లోనే పూర్తి కావస్తోందని అన్నారు. దుర్గాపూజ అనంతరం ఈమందిరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాదినుంచి దిఘా మందిరం వద్దనుంచే జగన్నాథ రథయాత్ర జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఇస్కాన్ మందిరం నుంచి ప్రారంభం అయిన రథయాత్ర కోల్‌కత్తా



నగరం మధ్యలో ఉన్న మైదానానికి చేరుతుంది. భక్తులదర్శనార్థం ఉంచుతారు. ఎనిమిదిరోజుల తర్వాత మళ్లీ ఇస్కాన్ మందిరానికి చేరుతుంది.

# కొల్లేటి పెద్దింట్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ధర్మరాజు





నిడమర్రు ప్రభాతవార్త : కొల్లేటి కోటలో వెంచేసియున్నా శ్రీ శ్రీ శ్రీ పెద్దింట్లమ్మ తల్లి వారిని దర్శించుకొని, తీర్ద ప్రసాదలు స్వీకరించిన ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుగా ఈ సందర్బంగా దర్శనానికి విచ్చేసిన ధర్మరాజు కి పోలీస్ అధికారులు,ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ తో పాటు ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు ఉంగుటూరు నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు, తదితరులు, పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## దాసాంజనేయ స్వామికి 1,116 కొబ్బరి కాయలతో అలంకరణ



భీమవరం జులై 6 ప్రభాతవార్త :భీమవరం మారుతి టాకీస్ రోడ్డులోని శ్రీదాసాంజనేయ స్వామి వారికి 1,116 కొబ్బరి కాయలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘంటసాల భాస్కర శర్మ, పవన్ కుమార్ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు కుమారుడు భారత్ చే స్వామి వారికి తమలపాకులు, సింధూరంలచే సహస్ర నామ పూజలను నిర్వహించారు. అనంతరం 1,116 కొబ్బరి కాయలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ఇక ఇసుక ఉచితం

- షరతులు వర్తిస్తాయి
- ఆధార్ ప్రామాణికంగా ఇసుక పంపిణీ
- ఒక వ్యక్తికి రోజుకు 20 టన్నులు సరఫరా
- స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్లు జేసీలు
- నాణ్యమైన ఇసుక సరఫరాకు చర్యలు



ప్రభాతవార్త... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : జిల్లాలో ఈనెల 8వ తేదీ నుండి ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రజాప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఉంగుటూరు మండలం చేబ్రోలు, కుక్కునూరు మండలం వింజరం , ఇబ్రహీంపేట స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చట్టబద్ధమైన పన్నులు మరియు లెవీలతో పాటు కార్యకలాపాల ఖర్చు మాత్రమే వినియోగదారుల నుండి వసూలు చేయబడుతుందన్నారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక అందుబాటులో ఉందని కలెక్టర్ చెప్పారు. చేబ్రోలు (ఉంగుటూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 538 రూపాయలు, వింజరం (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద టన్నుకు 362 రూపాయలు ,ఇబ్రహీంపేట (కుక్కునూరు మండలం) స్టాక్ పాయింట్ వద్ద 210 రూపాయలు చొప్పున ఛార్జీలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. వ్యక్తిగతంగా ఒక వ్యక్తికి రోజుకు 20 టన్నుల లోపు వరకు మాత్రమే సరఫరా చేయాలన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని మైన్స్ అండ్ జియాలజీ, రెవెన్యూ, రవాణా, పోలీస్ తదితర శాఖల అధికారులు పటిష్ట అమలుకు కృషిచేయాలని... ఇందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటుచేయాలని, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ స్టాక్ పాయింట్ల వద్ద డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు ఉంచాలని, అనధికారికంగా ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఉప రవాణా కమీషనర్ ఎస్. శాంతకుమారి, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్డీఓ లు ఎన్ .ఎస్.కె. ఖాజావలి , కె. అద్దయ్య , గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. సునీల్ బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి. శ్రీనివాసరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వసతిగృహాలు చదువుకోవడానికి అనువుగా వుండాలి :కలెక్టర్ నాగరాణి



భీమవరం జూలై 6 ప్రభాతవార్త :విద్యార్థులు ఉన్నతంగా విద్యను అభ్యసించేందుకు అనువైన వాతావరణాన్ని వసతి గృహాల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం భీమవరం గునుపూడి ఏరియాలో బి.సి ప్రీ మెట్రిక్, ఎస్సీ ప్రీమిట్రిక్, ఎస్సీ గర్ల్స్ కాలేజీ హాస్టల్ క్యాంపస్ ను, శివరావు పేటలో ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను శనివారం జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి పై ఆరా తీశారు. విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జిల్లా కలెక్టరు సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకుంటే భవిష్యత్తు గొప్పగా ఉంటుందని, అప్పుడే మీ కలలు సాకారం అవుతాయని అన్నారు. అన్ని విషయాలపై పూర్తి పరిజ్ఞానం కలిగినప్పుడే చదువులో కూడా మరింత రాణించగలరని అన్నారు. చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వసతి గృహంలో ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని తన దృష్టికి తేవాలని విద్యార్థులతో కలెక్టర్ అన్నారు. విద్యార్థుల రూమ్స్ ను, వారు ఉపయోగించే టాయిలెట్స్ నేరుగా వెళ్లి పరిశీలించారు. విద్యార్థులకు భోజన సదుపాయాల్లో ఎటువంటి లోపం లేకుండా నాణ్యత పాటించాలని వసతి గృహాల అధికారులను ఆదేశించారు. వారంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని మంచి భవిష్యత్తును పొందాలని కలెక్టర్ శ్రీమతి నాగరాణి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ వసతి గృహాల తనిఖీ సందర్భంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సిహెచ్ భానుమనీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి పుష్పరాణి, భీమవరం డివిజన్ అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి కె. వెంకటేశ్వరరావు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేనూ... మీ వాడినే...

### మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు పట్టణంలో బట్టల దుకాణ వర్తకులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని నాపట్ల మీరు చూపే అభిమానం మరువలేని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆదివారం క్లాత్ అండ్ యారన్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో మంత్రి రామానాయుడు పాల్గొని నూతన కమిటీని అభినందించి మాట్లాడారు. ప్రభాతవార్త పాలకొల్లు



# 1800 లేఅవుట్లు 60 ఇళ్లే నిర్మాణం

## - మంత్రి ఆదేశాల కోసం ఎదురుచూపులు - అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలి

చాట్రాయి, జులై7,ప్రభాతవార్త : జగనన్న కాలనీల పేరుతో చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు గాను1800 లేఅవుట్లు వేయగా కేవలం 60 మంది లబ్ధిదారులు మాత్రమే ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఇళ్ల స్థలాలు కేటాయించిన ఇల్లు మంజూరు కాకపోవడంతో పేదల ఇంటి నిర్మాణం కలగా మారింది. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రిగా నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి బాధ్యతలు చేపట్టడంతో పేదలందరికీ ఇల్లు మంజూరు అవుతాయని ఆశ ప్రతి ఒక్కరిలో మొదలైంది. పేదలకు కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములను కేటాయించగా మరికొన్ని గ్రామాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మరీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఇళ్ల స్థలాలు కోసం వందలాది మంది దరఖాస్తులు చేసుకోగా అసలైన అర్హులైన వారికి మాత్రమే ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అర్హులకు కేటాయింపు చేస్తే ఎందుకు ఇల్లు ఎందుకు కట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవసరం లేని వారు కూడా ఇళ్ల స్థలాలను కేటాయించటం వల్లే ఇళ్ల నిర్మాణం

7వ పేజీలో



## టిడ్కో ఇళ్ళ కాలనీలో పెద్దఎత్తున మంత్రి నిమ్మల శ్రమదానం.

- జగన్ టిడ్కో ఇళ్లను ఆరు వేల కోట్లకు తాకట్టు పెట్టి నిధులను మళ్ళించారు.
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...



ప్రభాతవార్త పాలకొల్లు :ఆదివారం పాలకొల్లులో టిడ్కో ఇళ్ళ సముదాయ కాలనీలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలిసి శ్రమదానం చేశారు. కాలనీలో ప్రజలు సంచరించడానికి వీలు లేకుండా అడివిలా పెరిగిన పెద్దపాటి పిచ్చి వృక్షాలను,పొదలు, మట్టి గుట్టల తొలగింపు పనులను మంత్రి రామానాయుడు స్వయంగా చేశారు. కొడవలి,పార, గునపం పట్టి పిచ్చి మొక్కలను నరికి స్వయంగా ట్రాక్టరు మీద వేసి,ట్రాక్టరుకు ఎక్కి పిచ్చిమొక్కలను చదును చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తొలగింపు పనుల శ్రమదాన పనులు ఒకరోజుతో పూర్తి కావని, వారంలో ఒకరోజు కొన్ని గంటలు కేటాయించి శ్రమదానం చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, మనకు మంచి ఎక్సర్సైజ్ అని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో గృహాలను 90 శాతం పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో అరబస్తా సిమెంటు గాని ఒక్క రూపాయి పని చేయలేదని కాని ఇండ్లకు వారి పార్టీ రంగులు మాత్రం వేసుకున్నారన్నారు. జగన్ రాష్ట్రంలో టిడ్కో ఇళ్లను ఆరు వేల కోట్లకు తాకట్టు పెట్టి నిధులను మళ్లించి లబ్ధిదారులను రుణ గ్రస్తులను చేశారని క్షమించరాని నేరమన్నారు. పేదల మహిళలపై కక్ష సాధింపుకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాలలో జగన్ అనర్హుడని అన్నారు. పేదవాడి స్వంత ఇంటికల తెలుగుదేశం ప్రభుత్వం లోనే సాధ్యమవుతుందన్నారు. మిగిలిన పదిశాతం పనులు పూర్తిచేసి పేదవాని స్వంత ఇంటికలను నిజం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో పాటు మహిళలు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, నాయకులు జీవి, పేచ్చేటి బాబు, బోనం చిన్నబాబు, జక్కంపూడి కుమార్,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయ భాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోర్, పాముల రజిని, కర్నేని గౌరీ నాయుడు, కర్నేని రోజారమణి, పాలవలస తులసీరావు, మాతా రత్నం రాజు, ఆరిమిల్లి చిన్ని, పి రామభద్ర రాజు, మండాది అవినాష్,టిడ్కో వాసులు, ప్రజలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవత ఆధ్వర్యంలో బాలింతలకు పండ్లు పంపిణీ



పోడూరు, జూలై- 07, ప్రభాతవార్త: ఆచంట మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బేబీ కిట్స్, పండ్లు, మందులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మానవతా ఆచంట మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవతా ఆడిట్ కమిటీ మెంబర్ నెక్కంటి శివన్నారాయణ, ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కో-ఛైర్మన్ వేండ్ర శ్రీనివాస్, ఆత్మీయ సహకార కమిటీ మెంబర్ మయూరి శర్మ, ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ, కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వర రావు, ఫిజియోథెరపిస్ట్ కె. యశ్వంత్ కుమార్ పాల్గొన్నారు.

## వట్టి మాటలు కట్టిపెట్టి....



రాయల్ క్లబ్ నరసాపురం పేద మధ్యతరగతి విద్యార్థుల కోసం పేద అనారోగ్య బాధితుల కోసం ఎన్నో వితరణ సేవా కార్యక్రమాలు చేస్తోంది. దాని మోటో సేవా సమభావం. శనివారం రాత్రి జరిగిన సభలో బిజెపి నియోజవర్గ కన్వీనర్ మేకల సతీష్ మాట్లాడారు. వట్టినే వట్టి మాటలు కాకుండా గట్టి మేల్ తలపెట్టారు. జేబులో ఉన్న 10000 తీసి విరాళంగా ఇచ్చారు. తనవంతుగా మరింత సహకారం చేస్తానని వాగ్దానం చేశారు. ఎమ్మెల్యే నాయకర్ చేతుల మీదుగా తన విరాళాన్ని కమిటీకి అందజేశారు. అది కదా ఆశయ సాధన అంటే మరి... ప్రభాతవార్త.... నరసాపురం

## పంట మురుగు కాలువల ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు

### ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం మెయిన్ కెనాల్ లో తూటు తొలగించే కార్యక్రమం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు నర్సాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కొబ్బరికాయ కొట్టించి పనులు ప్రారంభించారు. సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ కాలువలు తూటుతో నిండిపోతే సాగునీరుకు తాగునీరుకు ఇబ్బంది వస్తుందని అలాగే ముంపు సమయంలో కూడా కాలువలు పొంగి గండ్లు పడే ప్రమాదం ఉంటుందని ప్రభుత్వం గుర్తించే ఆర్థిక పరిస్థితులు కూడా లెక్కచేయకుండా ప్రజలు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అధికారంలోకి రాగానే పంట కాలువలు మురుగు కాలువలు పై దృష్టి సారించిందని చెప్పారు. అన్ని మురుగు కాలువలు పంట కాలువలను ప్రక్షాళన చేస్తామని ఇందుకోసం ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపి, వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు,వట్టిప్రోలు సతీష్, పోలిశెట్టి సాంబ, పులి భుజంగరావు ,మండా శ్రీను, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, రైతులు మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జన సైనికులు వీరమహిళాలు తదితరులు పాల్గొన్నారు

## కానూరు అగ్రహారం గ్రామం శ్రీ బాబాజీ పిరమిడ్ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞ కార్యక్రమం

పెరవలి ప్రభాతవార్త పెరవలి మండలం కానూరు అగ్రహారం లో శ్రీ బాబాజీ పిరమిడ్ ధ్యాన జ్ఞాన మహా యజ్ఞ కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే మంత్రివర్యులు కందుల దుర్గేష్ కుమారుడు జనసేన యువ నాయకుడు తేజమాట్లాడుతూ,కానూరు అగ్రహారం గ్రామ ప్రజలందరూ జనసేన పార్టీకి మా నాన్నగారికి మీ గ్రామంలో అద్భుతమైన మెజార్టీ ఇచ్చినందున గ్రామ ప్రజలందరికీధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.అలాగే, మీ గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి నాన్నగారితో నేను కూడా మాట్లాడతాను అని సభాముఖంగా ప్రకటించారు.ఈరోజు కానూరు అగ్రహారం గ్రామానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులను ఆహ్వానించి ఈ కార్యక్రమం విజయవంతం చేసినజనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు దాసం మాణిక్యం తీపర్రు జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ పత్తిపాటి ప్రసాద్ జనసేన పార్టీ ప్రధాన అధ్యక్షులు దాసం సూర్య సుబ్రమణ్యం కి జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి సాదా వెంకటేష్ కి బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు దాసం సూర్యనారాయణ , జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో



రంకిరెడ్డిప్రసాద్,ఇంటి వెంకట్ ,పువ్వల సదాశివ గోపి ,కండెల్లి ప్రశాంత్ ,వంపన నాగప్రసాద్ ,సీతయ్యనాయుడు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# 1800 లేఅవుట్లు 60 ఇళ్లే నిర్మాణం

జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు స్థలాలు కేటాయింపు చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ వాస్తవ రూపంలో దానికి భిన్నంగా జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందువల్లే అన్ని గ్రామాలలో లేఅవుట్లు నిరుపయోగంగా మారాయని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం ఏ కాలనీలో సౌకర్యాలు కాన వచ్చిన దాఖలాలు లేవు. కొందరు అర్హులు కూడా ఇల్లు కట్టుకోవాలంటే ముఖ్యంగా నీరు, కరెంటు సౌకర్యం లేదనిఅందువల్లే వెనుకాడుతున్నట్లు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఇల్లు,ఇళ్ల స్థలాల కార్యక్రమం వాస్తవ రూపంలో ఆ స్థాయిలో కనబడ లేదనేది ప్రజల వాదన.ఊరికి దూరంగా ఉన్నప్పటికీ ఇల్లు కట్టుకుందామని ఆలోచన ఉన్నా కరెంటు నీరు లేకుండా ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలని పలువురుఇల్లు కట్టలేదు. జగనన్న కాలనీలో బోరు వెయ్యాలన్నా, పైపులైన్లు వేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు అనటంలో అతిశయోక్తి లేదు.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కేటాయించిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా మారేయని దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. నాటి ప్రతిపక్షమే నేడు అధికారపక్షం కావడంతో పేదల ఇంటి నిర్మాణ కల నెరవేరుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇక కరెంట్ విషయానికొస్తే ట్రాన్స్ కో అధికారులు అంచనాలు తయారు చేసి పైకం కట్టాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినప్పటికీ పైసా కట్టకపోవడంతో ఒక స్తంభం కూడా వెయ్యని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు స్పందించి పేదలు ఇల్లు కట్టుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఇల్లు ఉండి స్థలం పొందిన వారి వివరాలు సేకరించి వారి పట్టాలను రద్దుచేసి నిజమైన అర్హులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటినిమర్యాదపూర్వకంగా కలిసీ ఎస్సీ సెల్ ఆశీర్వాదం

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం ఏలూరుతెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బడేటి బుజ్జిని తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చేకూరి ఆశీర్వాదం ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువ కప్పి బోకే ఇచ్చిన. నేకూరి ఆశీర్వాదం.గత ప్రభుత్వంలో ఎస్సీలు ఎదుర్కొన్న ప్రతి సమస్యను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీలో ఉమ్మడి కూటమి లో పనిచేసిన వ్యక్తులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా.మీరు మీతో పాటు ఉన్న శాసనసభ్యులు అందరు కూడా సహకరించాలని మరియు ఎస్సీలకు 27 సంక్షేమ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హెూం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత తో మాట్లాడి. ఈ రాష్ట్రంలో ఉన్న ఈ జిల్లాలో ఉన్న ఎస్సీలకు. న్యాయం.చెయ్యాలని వినతి పత్రం అందించిన ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు.నేకూరి ఆశీర్వాదం. పోలిమేర సురేష్.నిండు గుండా లావరాజు.రాయపాటి ప్రసాద్ ఉండ్రాజవరపు. పవన్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు



## ఉషోదయ పబ్లిక్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ - ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత



చాట్రాయి, జులై 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఉషోదయ పబ్లిక్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ అవటంతో ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురి అయ్యారు. వివరాల ప్రకారం చనుబండ గ్రామంలో ఉషోదయ పబ్లిక్ స్కూల్లో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు భోజనం చేసిన తర్వాత వాంతులు విరోచనాలు కావడంతో స్థానిక వైద్యులకు చూపించగా పరిస్థితి చేయి దాటడంతో మెరుగైన వైద్యం కోసం విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారిణివిజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి సదరు పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండటంతో ప్రత్యేకమైన ఫుడ్ తినటం వల్లే ఇటువంటి ఇబ్బంది జరిగిందని తెలుస్తోందని చెప్పారు. రాత్రి భోజనం తిన్న ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం వల్ల ముగ్గురికి అస్వస్థకు గురి అవటం వల్ల పాఠశాలలో తిన్న భోజనం వాళ్ళ కాదనేది అధికారులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు పెట్టే భోజనం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

### ఘనంగా మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



పోదూరు,(ఆచంట ) జూలై-07, ప్రభాతవార్త:ఆచంట వేమవరం కూడలిలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఎం.ఎస్.పి నాయకులు కనపాల పెద్ది రాజు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి ఎమ్మార్పిస్ జెండాను ఆవిష్కరించి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాదిగలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎం ఎస్ పి నాయకులు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ అతి త్వరలో అయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దిగుమర్తి వెంటేశ్వరావు, బి. కె, అందే గణపతి, గుత్తుల శేఖర్, సిర్రా బాలాజీ,బి. గోపాల కృష్ణ, ప్రసాద్, ఆకుమర్తి మోహన్, కొండేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ పబ్లిక్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ - ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత



చాట్రాయి, జులై 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో ఉషోదయ పబ్లిక్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ అవటంతో ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురి అయ్యారు. వివరాల ప్రకారం చనుబండ గ్రామంలో ఉషోదయ పబ్లిక్ స్కూల్లో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు భోజనం చేసిన తర్వాత వాంతులు విరోచనాలు కావడంతో స్థానిక వైద్యులకు చూపించగా పరిస్థితి చేయి దాటడంతో మెరుగైన వైద్యం కోసం విస్సన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారిణివిజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి సదరు పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండటంతో ప్రత్యేకమైన ఫుడ్ తినటం వల్లే ఇటువంటి ఇబ్బంది జరిగిందని తెలుస్తోందని చెప్పారు. రాత్రి భోజనం తిన్న ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం వల్ల ముగ్గురికి అస్వస్థకు గురి అవటం వల్ల పాఠశాలలో తిన్న భోజనం వాళ్ళ కాదనేది అధికారులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు పెట్టే భోజనం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ నుండి ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం( నిడమర్రు ): చేబ్రోలు గ్రామంలో ఇసుక ర్యాంపును ఆదివారంఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ,ఉంగుటూరు ఎంఎల్ఏ పత్సమట్ల ధర్మరాజు ఆర్ డి ఓ పరిశీలించటం జరిగింది.ఈ సందర్భంగా పరిశీలనకు విచ్చేసిన కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ర్యాంపులో ఇసుక యొక్క పరిమాణం, నాణ్యతను పరిశీలించి ఈ పాలసీ అమలుకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీల శ్రేణులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండలంలోని గంపలగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయలు పాలైన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. గోపాలపురంకు చెందిన షేక్ సమీర్ (25) బైక్ పై ప్రయాణిస్తూ స్కిడ్ అయ్యి గాయపడినట్లు సమాచారం. క్షతగాత్రుడును 108 లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ధర్మరాజు



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం బావ పాలెం గ్రామంలో గ్రామస్థులకు ఇంటి వద్దకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ట్యాంకర్ ను బహుకరించడం అభినదనీయమని ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు . ఆదివారం బావాయి పాలెం గ్రామంలోజనసేన నాయకులు పంచాయతీ ఉపసర్పంచ్ ముత్యాల కాశీ సోదురుడు ముత్యాల శివ సూర్య నారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ని ఎమ్మెల్యే ధర్మరాజు ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ బావాయిపాలెం గ్రామ ప్రజలు త్రాగు నీరు సమస్యతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గ్రామస్థులకు త్రాగు నీరును అందించాలనే ఉద్దేశ్యంతో ట్రాక్టర్ ట్యాన్కర్ను కొనుగోలు చేసి అవసరమైన వారికి ఉచితంగా అందరికీ అందుబాటులో కి తీసుకు వచ్చారన్నారు.బావాయిపాలెం జనసేన పార్టీ శ్రేణులను అభినందించారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు ప్రజల సమస్యల పరిష్కారించటం కోసం ఎప్పుడూ ముందుంటారని ప్రసంశించారు .త్వరలో నియోజకవర్గంలో త్రాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కారించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం మానవత నూతన కార్యవర్గం


జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం మానవత నూతన కార్యవర్గం ఆదివారం ఏర్పాటైంది. మానవత మండల అధ్యక్షుడిగా అయినాల వెంకటరమణమూర్తి (మానవత మూర్తి), కార్యదర్శిగా మహంకాళి రంగప్రసాద్, కోశాధికారిగా ఇమ్మంది మాధవరావు, ఉపాధ్యక్షుడిగా అల్లూరి రామకృష్ణ,జాయింట్ సెక్రటరీగా పల్లివెంకటరెడ్డి, ఈసీ పర్యావరణానికి దల్లి రామాంజనేయరెడ్డి, ఈసీ విద్యకు పెనుమర్తి సురేష్, ఈసీ ఎమర్జెన్సీకి మొగళ్లపు శ్యామ్, ఈసీ ఎవర్నెస్‌కు భరద్వాజ రామకృష్ణ ఎన్నికయ్యారు. జంగారెడ్డిగూడెం మానవత కమ్యూనిటీ హాలులో మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ సందర్భంగా మొదటి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవత మూర్తుల వితరణతో ఆరు, ఎనిమిది తరగతులు చదువుతున్న ఇరువురు విద్యార్థులకు





రూ. 8వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. నూతన కార్యవర్గాన్ని మానవత జిల&ఆల కన్వీనర్ త్రిపుర రమేష్ అభినందించి, నూతన కార్యవర్గం తన పదవీ కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం




జీలుగుమిల్లి, జూలై-07, ప్రభాతవార్త: బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు హెూదాలో ఉండి హిందువుల మనోభావాలపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలను ఖండిస్తూ మండల కేంద్రం జీలుగుమిల్లిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ చాలక్ గడ్డమణుగు సత్యనారాయణ (దత్తుడు) మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మ నాశనానికి రాహుల్ గాంధీ జరుగుపుతున్న కుట్రలను స్వాభిమాన గల ప్రతి హిందువు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేధుల జనార్ధన రావు, బొంతు నాగరాజు, కోలా ధర్మరాజు, బిజెపి మండల అధ్యక్షుడు కొండపల్లి ప్రసాద్, రేపాక గోపాలం, చిట్టి బొమ్మ శ్రీనివాసు, చిట్లూరి చంద్రావు, కోరుకొండ శ్రీనివాసు, కోరుకొండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు సీఎం ల కలయిక దేశంలోనే ఒక మంచి మార్పునకు శ్రీకారం



పెనుమంట్ర, జూలై-07, ప్రభాతవార్త: ఆంధ్రా, తెలంగాణ ఇద్దరు సీఎంల కలయిక . ఒక మంచి మార్పుకు శ్రీకారం కానుందని నరసాపురం పార్లమెంట్ దేవాంగ బిసి సాధికార సమితి కన్వీనర్ రొబ్బి భాస్కర రావు అన్నారు. ఆదివారం ఆయన పెనుమంట్ల మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత అత్యవసరంగా అమరావతికి . తరలి వచ్చామని అన్నారు. రాజధాని లేని సమయంలోనే త్వరగా బిల్డింగులను పూర్తి చేసి పాలనని సాగించిన చంద్రబాబు నాయుడు, తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి 70% అమరావతి అభివృద్ధిని పళ్లెంలో పెట్టి అప్పగించిన దాన్ని తిరస్కరించడమే కాదు నేలపాలు చేసారన్నారు. చంద్రబాబు నాయుడు కట్టిన బిల్డింగుల్లోని ఐదేళ్లు పాలన చేసిన జగన్ ప్రభుత్వం తర్వాత ఎప్పుడూ కూడా కేసీఆర్ జగన్ మిత్ర బృందం కలిసి ఆంధ్రాకి రావలసిన నిధులపై విభజన హామీలలో చట్టాలను గురించి చర్చించిన దాఖలాలు లేవని అన్నారు. కానీ ఒకరికి గెలుపు కోసం ఒకరు మత విద్వేషాలను రెచ్చగొడతారని కులాల కుంపటిని రాజేస్తారని అన్నారు.

### యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలోని యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని జంగారెడ్డిగూడెం మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. కామవరపుకోట మండలంలో నూతనంగా ఎన్నికైన యాదవ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా సాయిల సత్యనారాయణ హాజరయ్యారు. నూతనంగా మండల యాదవ సంఘానికి అధ్యక్షులు గా ఎన్నికైన చింతపల్లి నాగును, కమిటి సభ్యులను సాయిల సత్యనారాయణ అభినందించారు. అనంతరం సాయిల సత్యనారాయణను కమిటి మండల యాదవ సంఘం సత్కరించింది.

## టీడీపీ సీనియర్ నాయకులు ముత్తారెడ్డిని పరామర్శించినచ ఎం.పీ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : హైదరాబాద్ ఐజీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకున్న చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డిని ఆదివారం ఏలూరు ఎం.పీ పుట్టా మహేష్ యాదవ్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో వస్తారన్నారు.


## దేశానికి సేవలందించాలి




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జాతీయజీవనానికి, హిందూ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పరమపవిత్రమైన కాషాయ జెండా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శ్రేష్ఠ గురువుగా స్వీకరించి దేశ పరమవైభవ స్థితికి విశ్వగురువుగా ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై సమర్పణ భావంతో సేవలందించాలని ఆర్ఎస్ఎస్ విజయవాడ విభాగ కార్యవాహ కోటమర్తి చక్రధర్ పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం కన్వెన్షన్ హాలులో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో చక్రధర్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ గడ్డమణుగు సత్యనారాయణ (దత్తుడు) అధ్యక్షత వహించారు. ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ నేతి వెంకటస్వామి, డీఎస్ఎస్.శర్మ, సాయిబ్రహ్మం, విశ్వనాథ్, కొప్పాక శ్రీనివాసరావు, కే.గణేష్, టీవీ.రామకృష్ణ, సిద్ధ రాంబాబు, సంతోష్, వేమూరి శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధనరావ తదితరులు పాల్గొన్నారు. తొలుత భరతమాతకు, భగవ ధ్వజానికి పూజలు చేశారు.

## అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా, ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, జూలై-07, ప్రభాతవార్త: అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కచ్చితంగా కృషి చేస్తానని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఆదివారం జీలుగుమిల్లి క్యాంప్ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లు ఎమ్మెల్యే బాలరాజును మర్యాదపూర్వకంగా కలుసారు. ఈ సందర్భంగా సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బాలరాజుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీకోసం గవర్నమెంట్ లేనప్పుడే అండగా



నిలబడ్డామని గుర్తు చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు.

## చాట్రాయిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

చాట్రాయి,జులై 7, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. చాట్రాయి సర్పంచ్ దామెర ఉష ఆధ్వర్యంలో పారిశుధ్య పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో చెత్తను తొలగించడంతో పాటు రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపను కూడా పోక్లైన్ ద్వారా తొలగింపు చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో డ్రైనేజీ పూడిగ తీత పనులు చేపట్టి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలియజేశారు. పంచాయతీ సిబ్బందికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించామని గ్రామంలో పారిశుధ్యం పూర్తిస్థాయిలో చేస్తామని ఆమె వివరించారు.



## జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సమావేశానికి ఎమ్మెల్యే బాలరాజుకు ఆహ్వానం




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏపీయుడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా తొలి కార్యవర్గ సమావేశం ఈ నెల 14న జంగారెడ్డిగూడెంలో జరగనున్న సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును ఆదివారం ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు కలిసి ఆహ్వానించారు. నాయకులు రామకృష్ణ,దుర్గ, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు శారీరక వ్యాయామం అవసరం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : యువతకు మేధస్సు ఎంత అవసరమో ఫిట్‌నెస్ కూడా అంతే ముఖ్యమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం చింతలపూడిలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆటవిడుపుగా సరదాగా కొంతసేపు యువతతో క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు.




## బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయక్‌ను కలిసిన శేషు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : బొబ్బిలి కోటలో ఆదివారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీ.రంగారావు (బేబి నాయక్)ను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరిశ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. శేషుతో పాటు జంగారెడ్డిగూడెం మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్ళూరి వెంకటరావు, దినేష్,శ్రీను ఉన్నారు.

## గాలి వానకు విరిగిపడిన విద్యుత్ స్తంభం



.అత్తిలి - జులై 6 ( ప్రభాత వార్త ):అత్తిలి బ్యాంకు విధి శివారు ఆంజనేయస్వామి ఆలయం వద్ద గాలి వాన కు విద్యుత్ స్తంభం విరిగి పడింది. దీనితో బ్యాంకు వీధి పరిసర పాటలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ట్రాన్సకాంటినెంటల్ అధికారులు కొత్త స్తంభం వేయటంతో బ్యాంకు వీధి లో రోడ్డును మూసివేశారు.

## నిత్యవసర వస్తువులు ధరల నియంత్రణకు వర్తకులు సహకరించాలి :జె సి ప్రవీణ్ ఆదిత్య



భీమవరం జులై 6 ప్రభాతవార్త :బహిరంగ మార్కెట్లో నిత్యవసర వస్తువులు ధరలు నియంత్రణకు అన్ని వర్గాల వర్తకులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి వి ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వశిష్ట కాన్ఫరెన్స్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్య రిటైల్ అమ్మకందారులతో సమావేశమై మార్కెట్లో నిత్యవసర వస్తువులు ధర స్థిరీకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉల్లిపాయలు, కూరగాయలుతో పాటు పప్పులు, బియ్యం, ఆయిల్ వంటి నిత్యవసర వస్తువుల అందుబాటులో లేని విధంగా రోజు రోజుకు ధరలు పెరిగిపోతున్నాయన్నారు. నిత్యవసర వస్తువులు భారం తగ్గించేందుకు వర్తకులు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు మార్కెటింగ్, సివిల్ సప్లై శాఖ, రైస్, పప్పులు, ఆయిల్, కూరగాయలు, రిటైల్ వ్యాపారస్తులకు ఉల్లి, టమాట ధరలు నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. రాబోయే వర్షాకాలం మరియు ప్రకృతి విపత్తులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అందరు వర్తకులు వారి వద్ద ఉన్న స్టాక్స్ ని వెంటనే భారత ప్రభుత్వం వారి వెబ్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. కొంతమంది వ్యాపారస్తులు నిత్యవసర వస్తువులు ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని అలా జరగకుండా రిటైల్ అమ్మకందారులు సహకరించాలని కోరారు. మన జిల్లాకు దిగుమతి అయ్యే కూరగాయలు ఎక్కువగా ఏ ప్రాంతాల నుండి వస్తాయి అని వ్యాపారస్తులను జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల నుండి దిగుమతి అవుతున్నాయన్నారు. అలాగే క్యారెట్, క్యాబేజీ, కాలీఫ్లవర్, వంటివి ఇతర జిల్లాలు నుండి దిగుమతి అవుతున్నాయని తెలిపారు. ఇతర ప్రాంతాలలో ఎక్కువగా పండించే కూరగాయలను నేరుగా కొనుగోలు చేసి రైతు బజార్ లో ద్వారా అమ్మకాలు జరిపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ సునీల్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి. శివరాం ప్రసాద్, ఏ ఎస్ ఓ ఎం రవిశంకర్, వర్తక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమన్వయంతో రోడ్డు నిర్మాణం పూర్తి

చాట్రాయి, జూలై 7, ప్రభాతవార్త : ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం గాని రోడ్డు నిర్మాణం పని రైతులు సమన్వయతో ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. మండల కేంద్రమైన చాట్రాయిలో విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గరలో ఇరుకు డొంకకు మోక్షం కలిగింది. సుమారు 200 ఎకరాల భూమికి సంబంధించిన రైతులు ఈ రహదారి మీదుగా నిత్యం వ్యవసాయ పనుల కోసం వెళ్లాల్సి ఉంది. రోడ్డు ఇరుకుగా ఉండటమే కాకుండా ముళ్ళ పొదలతో నిండి ఉండి ట్రాక్టర్ వెళ్లేందుకు కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. రైతులలో ఒకరిలో ఒకరికి సమన్వయం లేకపోవడంతో ఈ రహదారి మరమ్మతులు గావించడం కష్టసాధ్యంగా మారింది. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే ఈ రోడ్డు పరిస్థితి గురించి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన రోడ్డు ఆక్రమములను తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్ మహమ్మద్ మసూద్ అలీకి ఆదేశాలు జారీ చేయడంతో తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి నడుం బిగించారు. రోడ్డు అక్రమంలో తొలగించడంతో పాటు రైతులలో సమన్వయం పరిచి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రైతులందరూ స్వచ్ఛందంగా రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని ఇవ్వటంతో పాటు రోడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చును కూడా భరించేందుకు ముందుకు వచ్చారు. దీనితో మంత్రి పార్థసారథి ఆదేశాలతో రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగింది. రోడ్డుకు ఇరువైపులా కందకాలను తవ్వి 8 అడుగుల వెడల్పుతో 1200 మీటర్ల పొడవు గల రహదారిని నిర్మాణం చేశారు. దీనితో నిత్యం ఇబ్బందులు పడే రైతులు ఆనందం వ్యక్తం చేయడమే కాకుండా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రోడ్డుకు 15వ ఆర్థిక సంఘం నుండి నిధులు కేటాయిస్తే మెటల్ రోడ్డుగా మార్చేందుకు అవకాశం ఉంటుందని మందపాటి బసవారెడ్డి అన్నారు. ప్రజలకు రైతులకు ఉపయోగపడే పనుల కోసం మంత్రి సారథి ప్రత్యేక దృష్టి సారించారని ప్రజలకు అవసరమైన ఏ పనినైనా పార్థసారథి చేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని నూజివీడు నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని వెనుకబడిన చాట్రాయి మండలాన్ని అభివృద్ధి పథంలో



పయనింపజేసేందుకు మంత్రి సారథి ఎంతగానో ఉపయోగపడతారని ఆయన వివరించారు. నిత్యం ప్రజా అవసరాలను తెలుసుకొని చక్రాయ మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని లక్ష్యంతో మంత్రి సారథి ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్ డి నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత కోసం పరితపించిన మహనీయుడు శ్యాంప్రసాద్

భీమవరం జులై 6 ప్రభాతవార్త :దేశ సమైక్యత కోసం అఖండ భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని పరితపించిన మహనీయుడు డా శ్యాంప్రసాద్ ముఖర్జీ అని, భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు మార్గ దర్శకులని పలువురు వక్తలు అన్నారు. భీమవరంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో డా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, 1951 లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారని, హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్ ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందరని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పని



చేశారని, 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని అక్టోబర్ 21, 1951న జనసంఘ్ పార్టీని స్థాపించి ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మే 23 1953న మరణించే వరకు కొనసాగరని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అరసవల్లి సుబ్రమణ్యం, కాగిత సురేంద్ర, పితాని వెంకటేశ్వరావు, రాజు, గోవర్ధన్, అడబాల శివ, మణికంఠ వెంకటేష్, శ్రీరామ్, మహిళలు పాల్గొన్నారు..


## వ్యక్తిత్వ వికాసమే విద్యుత్ సోపానం



ఆగిరిపల్లి ,జులై 7 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండలం తోటపల్లి లో గల హిల్ పేరడైజ్ ఆవరణలో హై స్కూల్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సైకియాట్రిస్ట్, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ విద్యాసముపార్జనకు సోపానం వ్యక్తిత్వ వికాసం ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ఆలోచన విధానాన్ని మార్చు కోవాలన్నారు. మంచి నడవడిక క్రమశిక్షణ, ఇష్టపడి చదవడం ,మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొని ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న హిల్ సేవలను సద్వినియోగపరుచుకోవాలని తద్వారా జీవితం లో స్థిరపడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శితాతినేని లక్ష్మి, ప్రిన్సిపాల్ సాయిబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు జీవనోపాది మార్గాలు ఎంచుకొని రాణించాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం జులై 6 ప్రభాతవార్త :మహిళలందరూ జీవనోపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని, దీనికి ప్రభుత్వ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ సి నాగరాణి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి డి ఆర్ డి ఏ, మెప్మా అధికారులతో సమావేశమై ఆయా శాఖల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా బలోపేతానికి జీవనోపాధి మార్గాలను ఎంచుకొని రాణించాలన్నారు. లేస్ పార్క్ ఉత్పత్తులను సొసైటీల ద్వారా మార్కెటింగ్ సహాయం తీసుకుని రానున్న రెండు నెలల కాలంలో బలోపేతం చేయాలని ఆదేశించారు. జిల్లా సమైక్య సభ్యులు వివిధ పాఠశాలలకు అవసరమైన హ్యాండ్ వాష్, తదితర వస్తువులను సొంతంగా తయారు చేసి అందించేందుకు ఆలోచన చేయాలన్నారు. ఫిషర్ మెన్ కమ్యూనిటీకి చెందిన మహిళ సమాఖ్య సభ్యులు సోలా డ్రై ఫిష్ యూనిట్స్ నెలకొల్పేందుకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. త్వరలో బి ఎం సి



యు ల పనితీరును స్వయంగా పరిశీలించనునట్లు తెలిపారు. మహిళా మార్ట్ లో అమ్మకాలు బాగా పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే మహిళా మార్ట్స్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించి ఏర్పాటుకు సిద్ధం చేయాలన్నారు. అత్తిలి క్లస్టర్ లో మంచిలి పూతరేకులు తయారీలో స్త్రీలు కీలకంగా ఉన్నందున మంచిలి పూతరేకుల తయారీ ని పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ఎస్ఎస్ వేణుగోపాల్, మెప్మా పీడీ గ్రంధి పార్వతి, డి ఆర్ డి ఎ, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో అందరూ భాగస్వామ్యులు కావాలి .. ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం జులై 6 ప్రభాతవార్త :సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) అన్నారు. భీమవరం శంకర మఠం వద్ద ఆంజనేయ స్వామి గుడి వద్ద జనసేన వీర మహిళలు మీసాల నాగదేవి, కరణం కల్యాణి, నిమ్మల అన్నపూర్ణమ్మ, బోడపాటి పెదబాబు, రాట్నల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 75 మంది వికలాంగులు, దివ్యంగులకు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా రగ్గులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం భగవత్ సేవతో సమానమని, వీర మహిళలు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వీర మహిళలు మీసాల నాగదేవి మాట్లాడుతూ పట్టణంలోని శీతాకాలం దృష్టిలో ఉంచుకుని 75 మంది వికలాంగులు, దివ్యంగులకు రగ్గులు పంపిణీ చేశామని, రానున్న కాలంలో మరెన్ని సేవా



కార్యక్రమాలను చేపడతామని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, జెడ్పీటిసి గుండా జయప్రకాష్, గనిరెడ్డి త్రినాధ్, విజ్జురోతి రాఘవులు, జనసేన వీర మహిళలు మీనాక్షి పాల్గొన్నారు.

## సచివాలయాలకు చిత్ర పటాల అందజేత.

వేలేరుపాడు, జులై 6 ప్రభాత వార్త : రుద్రమకోట గ్రామ సచివాలయంలో కూటమి నాయకుల చేతుల మీదుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలు అందించారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు మండల జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శులు మేచినేని సంజయ్,కోవ్వాల క్రాంతికుమార్ బిజెపి మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ,తెదేపా మండల అధికార ప్రతినిధి అమరవరపు వెంకన్న,ఐటీడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, రాయల లక్ష్మణ,ముదిగొండ రామకృష్ణ,కొఠారి సత్యనారాయణ,మద్దినశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## ఒక్క చాక్లెట్ తింటే 150 అడుగులు నడిచే శక్తి



భీమవరం జులై 7 ప్రభాతవార్త : నోరూరించే చాక్లెట్లంటే ఇష్టం లేనివారండరని, ఆ పేరు వినగానే నోట్లో నీళ్లూరిపోతాయని, అమ్మనో నాన్ననో అడిగి ఓ చాక్లెట్ కొనిపించుకుని చిన్నారులు తింటారని బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పి అమూల్య రావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గునుపూడిలోని బాలికల హాస్టల్ లో ప్రపంచ చాక్లెట్ దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ చాక్లెట్ అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ ప్రీతకంగా ఇష్ట పడతారని, ఐరోపాకు చాక్లెట్లు మొదటిసారిగా పరిచయం అయిందని, 1550 జులై 7న చాక్లెట్ల డేగా కేటాయించారని, చాక్లెట్ రుచుల్లో మొత్తం 600 రకాలున్నాయని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, హాస్టల్ వార్డెన్ శ్యామల మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద చాక్లెట్ బార్ బరువు 5,792 కిలోలని, ఒక్క చాక్లెట్ చిప్ తింటే 150 అడుగులు నడవడానికి కావలసిన శక్తి వచ్చేస్తుందని, ప్రతి సెకనుకు అమెరికన్లు దాదాపు 45 కిలోల చాక్లెట్లని తింటారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సుంకర చంద్, పీ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

పెనుమంట్ర, జూలై-07, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు కూడలిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికీ 30 సం.రాలు పూర్తవుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఉండ్రాజవరపు సురేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఎస్ పి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పలివెల పైడియ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ 30 సంవత్సరాల్లో కేవలం మాదిగలకే కాక సమాజంలో అన్ని వర్గాలకి న్యాయం జరిగేలా ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిందన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం రావడానికి మరియు వృద్ధులు, వితంతువుల, పెన్షన్ పెరగడానికి ఉద్యమం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగక అన్ని సామాజిక వర్గాలు కృతజ్ఞతలు తెలియ జేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి



సత్తి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం వచ్చిన తర్వాతే వికలాంగులకు గుర్తింపు వచ్చిందని అన్నారు. మందాకృష్ణ ఉద్యమం ద్వారా వికలాంగులకు పెన్షన్ పెరిగి రూ. 3000 నుంచి ఒకే సారిగా రూ.6000 పెన్షన్ తీసుకుంటున్నామంటే ఇది కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమంవల్లే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ మాణిక్యాలరావు, కప్పల చిట్టిబాబు, ఉందుర్తి చిరంజీవి, ఉందుర్తి శ్రీను, తత్తరమూడి వరప్రసాదు, నేదూరి భాగ్యరాజు, యార్లగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాజ్ వే వద్ద మరమ్మతులు చేపట్టిన అత్తులూరి

చాట్రాయి, జులై 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట కాజ్ వే వద్దమరమ్మతులను చిన్నంపేట సహకార సంఘ మాజీ అధ్యక్షులు మండల లీగల్ సెల్ అధ్యక్షులు అత్తులూరి శ్రీనివాసరావు మరమ్మతులు చేపట్టారు. చిన్నంపేట శివాపురం రహదారి మధ్యలో తమ్మిలేరు వద్ద నిర్మించిన కాజ్ వే రోడ్డు ఇటీవల వర్షాలకు గండి పడటంతో తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. చిన్నంపేట నుండి శివాపురం మీదుగా చింతలపూడి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి వెళ్లాలన్నా ఇదే దగ్గర దారి కావటంతో ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బంది కాకుండా మరమ్మతులు చేపట్టినట్లు ఆయన వివరించారు. గ్రామాలలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార



శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు గ్రామాలను అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నంపేట గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం కు ఎటువంటి నిబంధనలు లేవు.

అత్తిలి - జులై 6( ప్రభాత వార్త ): ధ్యానం చేయటానికి ఎటువంటి నిబంధనలు లేవని ఎక్కడైనా , ఎప్పుడైనా ,ఎంతసేపైనా చేయవచ్చని వీరవాసరం కు చెందిన పిరమిడ్ మాస్టర్ కెవిడి ప్రసాద్ అన్నారు. అత్తిలి లో దాసం ప్రసాద్ గృహం వద్ద పిరమిడ్ స్పిరిట్యుయల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. ధ్యానం చేస్తే రోగాలు నివారించ వచ్చని , మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ధ్యానులు అందరూ మాస్టర్లు అని ఇక్కడ గురు శిష్యులు ఉండరని అన్నారు. శ్వాస మీద ధ్యాస పెట్టటమే ధ్యానుల ప్రధమ కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో దాసం ప్రసాద్ , ధ్యానులు పాల్గొన్నారు.

## బాలల్లారా బడికి పోదాం రండి

భీమవరం జులై 7 ప్రభాతవార్త : ఆదునిక యుగంలో పిల్లలను బడిలో చెర్పించకపోవడం తల్లిదండ్రుల దురదృష్టకరంగా భావించాలని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం వార్డెన్ చిటికెల వెంకటేశ్వరరావు అన్నారు. నరసయ్య అగ్రహారంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బాలల్లారా బడికి రండి .. బడికి పోదాం రా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలలకు ఉచితంగా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వీటితోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఎన్నో రకాల సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను బడిలోనే చేర్పించేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం 52 మంది



హాస్టల్ విద్యార్థులకు శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆర్థిక సహకారంతో నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో అరసవల్లి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అరసవల్లి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తొలగించి..రహదారిని శుభ్రం చేయించి!

### సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్ దొమ్మేటి శ్రీను



పోడూరు, జూలై-07, ప్రభాతవార్త: పోడూరు మండలం మట్టపర్రులోని పావుళ్ళమ్మ గుడి నుంచి జగనన్న కాలనీకి వెళ్లే రహదారి కురుస్తున్న వర్షాలకు గ్రావెల్ రోడ్డు నిత్యం గ్రామస్తులకు అవస్థలు తప్పడం లేదు. ఇటీవల ట్రాక్టర్ల పై మట్టిని తరలించడంతో మట్టి చేరడం ఎడతెరిపి లేని వానతో ఆ రహదారి చిద్రంగా మారింది. సమస్యను చూసి స్పందించిన స్థానిక సర్పంచ్ దొమ్మేటి శ్రీను గ్రామస్తుల ఇబ్బందులు గుర్తించి రహదారిపై చేరిన మట్టిని ఆదివారం కూలీల సాయంతో తొలగించి శుభ్రం చేయించారు. గతంలో మట్టి కారణంగా వాహనాల పై వెళ్తూ చోదకులు జారి పడి గాయాల పాలవుతున్నారు. గ్రామస్తులు అవస్థలు పడకుండా సర్పంచి దగ్గరుండి రహదారిని శుభ్రం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేడుకైనా వినోదమైనా అందరికీ పసందైన విందు బిర్యానీయే

భీమవరం జులై 7 ప్రభాతవార్త : వేడుకైనా.. వినోదమైనా అందరికీ పసందైన విందు వేడి వేడి బిర్యానీయేనని, మాంసాహారులే కాదు శాకాహారులు సైతం లొట్టలేసుకుంటూ ఆరగించే రుచికరమైన వంటకం ఇది అని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి అన్నారు. ప్రపంచ బిర్యాని (పలావ్) దినోత్సవాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరంచంద్రిక రెస్టారెంట్ లో నిర్వహించి చంద్రిక మూర్తిని సత్కరించారు. రంగసాయి మాట్లాడుతూ పల్లె నుంచి పట్టణం దాకా, కాకా హొటల్ నుంచి ఫైవ్ స్టార్ హొటల్ వరకూ అందరికీ ప్రియంగా ఆర్డర్ చెప్పివి బిర్యాని లేనని, 1972లో భీమవరంలో సంఘం బేకరి మొట్ట మొదటి అని, దాని తరువాత ఎన్నో రెస్టారెంట్ లు వచ్చాయని అన్నారు. చంద్రిక



మూర్తి మాట్లాడుతూ ఆదునిక యుగంలో ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా బిర్యానిలే స్వీకరిస్తున్నారని అన్నారు. అనంతరం మూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో మల్లి, రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

### -ఎస్సీ వర్గీకరణకు సమిష్టిగా పని చేద్దాం: శ్యాంబాబు మాదిగ



పోడూరు, జులై 07, ప్రభాత వార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలని ఎమ్మార్పీఎస్ పోడూరు మండల గౌరవ అధ్యక్షుడు లూటీగుర్తి శ్యాంబాబ అన్నారు. పోడూరు మండలంలో వాడవాడలా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెనుమదం గ్రామంలో లంక వారి పేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పెనుమదం సర్పంచ్ తానేటి బాబురావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యార్లగడ్డ రత్న రాజు, పెనుమదం గ్రామ అధ్యక్షుడు బోసుపాముల నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్న బాబు మాదిగ, పాలకొల్లు నియోజవర్గ అధ్యక్షులు కాటూరి సువర్ణరాజు మాదిగ, పాలకొల్లు గౌరవ అధ్యక్షులు ఒల్లంపర్తి ప్రభాకర్ రావు మాదిగ, ఉపాధ్యక్షులు తెన్నేటి పుష్పరాజు మాదిగ, పాలకొల్లు మండల అధ్యక్షులు సిద్దులో గాంధీ మాదిగ పొడూరు మండల అధ్యక్షులు రేజర్ల నాగేంద్రబాబు మాదిగ, లంక శ్రీను చిత్తుగుళ్ల సురేష్ చదలవాడ బాబురావు, యార్లగడ్డ శామ్యూల్, కాటూరి మూర్తి బాబు, లంక చిన్ని, ఎమ్మార్పీఎస్ పాలకొల్లు నియోజవర్గ అధ్యక్షులు కాటూరి సువర్ణరాజు మాదిగ పాల్గొని మాట్లాడారు. జై మాదిగ జై మందకృష్ణ మాదిగ జై మాదిగ అంటూ హొరెత్తిన నాదాలు చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవతో జంగారెడ్డిగూడెంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. గత నెలలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఈ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అప్పట్లో విద్యార్థులు ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైందని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఆయన సొంతంగా నిపుణులను పంపించి ఆర్వో ప్లాంట్‌ను మరమ్మతులుచేయించి బాగు చేయించారు. దీంతో ప్రస్తుతం విద్యార్థులకు శుద్ధి చేసిన జలాలు అందుబాటులోకి వచ్చి వినియోగించుకుంటున్నారు. చాలా కాలంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం కావడంతో హెచ్‌ఎం లోవకుమారి ఎంఈవో-2 రాములు ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రజకుల కమ్యూనిటీ హాలు విస్తరణకు శంకుస్థాపన

### హామీలు నెరవేరుస్తున్న మంత్రివర్యులు కొలుసు

ఆగిరిపల్లి, జూలై 7 ప్రభాతవార్త : సమాచార శాఖ గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథిగత అసెంబ్లీ ఎన్నికలలో నూజివీడు నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రచారంలో భాగంగా ఆగిరిపల్లి రజకులకు కమ్యూనిటీ హాలు విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా ఆదివారం ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెరసు సతీష్ రజక కమిటీ హాలు విస్తరణకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందని ఇచ్చిన హామీలను మంత్రి వర్యులు నెరవేరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, శ్రావణ్ కుమార్, ముక్కు మహేష్,ఖాజా కిషోర్, ఖాదర్ భాషా, సగ్గుర్తి రమేష్, రజక కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# గడువు ముగిసిందా?



ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా! కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదూ! పోనీ ఇలా వాడేద్దాం.

◆ స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదూ! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తేలిగ్గా శుభ్రమవుతాయి.

◆ మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లు, మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.

◆ టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.

◆ ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోళ్ల పక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదన్న బాధా ఉండదు. □

# అతని విజయంలో ఆమె..



క్రికెట్ చూసేటప్పుడు కొంతమందికి కొన్ని సెంటిమెంట్లు ఉంటాయి. ఈ కుర్చీలో కూర్చొని చూస్తే ఇండియా గెలుస్తుం దని.. నడిస్తే ప్రత్యర్థి జట్టు వికెట్ పడుతుందని.. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో నమ్మకం ఉంటుంది. అలాగే తానూ ఓ సెంటిమెంట్‌ను నమ్ముతానంటోంది హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ సతీమణి రితికా సజ్దే. గ్యాలరీలో కూర్చొని తన భర్తను అనుక్షణం ఛీర్ చేసే ఆమె. ప్రతి మ్యాచ్‌లోనూ ఫింగర్స్ క్రాస్‌డ్ (చూపుడు వేలు, మధ్య వేలిని క్రిస్క్రాస్‌గా పెట్టడం)' పొజిషన్ పెడతానంటూ ఇటీవలే ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. 'మ్యాచ్ ఆద్యంతం క్రాస్‌డ్ ఫింగర్స్‌తోనే కూర్చుంటుందని, ఇదే తనకు కలిసొస్తుంద'ని రోహిత్ కూడా తన భార్యను ఆకాశానికెత్తేశాడు. ఇలా ఈ ఒక్క విషయంలోనే కాదు.. అర్ధాంగిగా రోహిత్ జీవితంలో సగ భాగమైన రితిక.. తన పర్సనల్ మేనేజర్‌గా కెరీర్‌లోనూ సగ భాగమైంది.

**యువీ కలిపాడు!......** రోహిత్‌శర్మ.. మైదానంలో హిట్‌మ్యాన్‌గానే మనకు తెలుసు! సైలెంట్‌గా సిక్సులు, ఫోర్లు బాదే కూల్ కెప్టెన్‌గానే మనం ఇతడిని చూశాం కానీ తెర వెనుక తన భర్త ఓ రొమాంటిక్ ప్రేమికుడు అంటోంది రితిక. పెళ్లికి ముందు నుంచే ఓ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థను నడుపుతోన్న ఆమె.. యువరాజ్ సింగ్, విరాట్ కోహ్లీ.. వంటి క్రికెటర్లకు మేనేజర్‌గానూ వ్యవహరించింది. ఇలా యువీకి మేనేజర్‌గా వ్యవహరిస్తోన్న సమయంలోనే రోహిత్‌ను కలుసుకున్నట్లు ఓ సందర్భంలో పంచుకుందీ మిసెస్ రోహిత్. యువికి మేనేజర్‌గా వ్యవహరించే సమయంలో ఇద్దరం కలిసి పలు మీటింగ్‌లకు హాజరయ్యే వాళ్లం. తను నన్ను ఓసోదరిలా భావించేవాడు. అలా ఓ ఈవెంట్లో పాల్గొన్న మాకు రోహిత్ కలిశాడు. అప్పుడే నేను, రోహిత్ ఒకరినొకరం చూసుకున్నాం. ఆపై తనకు మేనేజర్‌గా మారాను. క్రమంగా మా మధ్య అనుబంధం బలపడింది. ఒకరి మనసులో ఒకరం ఉన్నామని తెలుసుకున్నాక.. ఒకరినొకరం విడిచి ఉండలేకపోయాం. ముంబయిలోని ఓ స్పోర్ట్స్ క్లబ్‌లో రోహిత్ నాకు రొమాంటిక్‌గా ప్రపోజ్ చేసిన ఆ క్షణం నేను మర్చిపోలేను. ఇక మా ప్రేమకు పెద్దల ఆశీర్వాదం కూడా తోడవడంతో 2015లో మా పెళ్లి జరిగింది. అంటూ తన క్యూట్ ప్రేమకథను పంచుకుంది రితిక. ఈ అందాల జంటకు ప్రస్తుతం సమైరా అనే ఐదేళ్ల పాప ఉంది.

**భార్యగా.. మేనేజర్‌గా...** క్రికెట్ అంటే ఎప్పుడూ ఏదో ఒక మ్యాచ్ ఉండనే ఉంటుంది. మ్యాచ్‌ల కోసం దేశవిదేశాలకూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఇంటిని మిస్సవుతుంటారు చాలామంది క్రికెటర్లు. కానీ తాము ఇందుకు మినహాయింపు అంటున్నారు రోహిత్–రితిక. ఎందుకంటే భార్యగా రోహిత్ జీవితంలో సగ భాగమైన ఆమె.. అతడికి పర్సనల్ స్పోర్ట్స్ మేనేజర్‌గా వ్యవహరిస్తూ కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు, ప్రకటనలు, ఇతర విషయాలన్నీ రితికే దగ్గరుండి చూసుకుంటోంది. అందుకే తమ మధ్య ఉండే ప్రేమే కాదు. కెరీర్ కూడా తమ అనుబంధాన్ని మరింత దృఢం చేస్తుందంటున్నారీ లవ్లీ కపుల్.

**తనే నా లక్కీ ఛార్మ్...** ఇక ఎక్కడ మ్యాచ్ జరిగినా తన భర్తతో కలిసి అక్కడ వాలిపోతూ.. గ్యాలరీలో కూర్చొని తన భర్తను ఛీర్ చేస్తుంటుందీ మిసెస్ రోహిత్. అంతేకాదు.. తన భర్త ప్రతి మ్యాచ్‌లోనూ రాణించాలని, జట్టు గెలవాలనికోరుకుంటూ.. ఓ సెంటిమెంట్‌ను కూడా ఫాలో అయిపోతుందట రితిక. ఇటీవలే 'కపిల్ శర్మ షో'లో పాల్గొన్న రోహిత్ తన భార్య సెంటిమెంట్ గురించి మరోసారి చెప్పుకొచ్చాడు. సిక్సులు కొడుతూ తమ గర్ల్‌ఫ్రెండ్స్‌ని ఇంప్రెస్ చేయొద్దని ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు అప్పుడప్పుడూ అడుగుతుంటారు. అవును.. ఇలాంటి సరదా విషయాలు కూడా అప్పుడప్పుడూ మా డ్రస్సింగ్ రూమ్‌లో చర్చకొస్తాయి. ఆ సమయంలో వాళ్లతో నేను ఒక్కటే చెప్పా. నేను కొట్టే ప్రతి షాట్ వెనుక నా భార్య రితిక ప్రోత్సాహం, స్ఫూర్తి ఉన్నాయి. నేను రాణించాలని, భారత్ గెలవాలనే తాను



ఎప్పుడూ కోరుకుంటుంది. అందుకే మ్యాచ్ ఆద్యంతం ఫింగర్స్ క్రాస్ పెట్టి కూర్చుంటుంది. తనే నా అదృష్ట దేవత. అంటూ తన భార్యను ఆకాశానికెత్తేశాడీ హిట్‌మ్యాన్. ఇటీవలే టి 20 ప్రపంచకప్ గెలిచిన సమయంలోనూ తన భర్తను ఛీర్ చేసిన ఈ క్రికెట్ లవర్.. ఆ మ్యాచ్‌లోనూ రితిక చేతివేళ్లు క్రిస్ క్రాస్‌గా పెట్టి కూర్చుందని, అందువల్లే టీమిండియా విజయం సాధించిందంటూ ఫ్యాన్స్ అంతా ఆమెకు ధన్యావాదాలు చెబుతున్నారు.

**రో.. నిన్ను చూసి గర్వపడుతున్నా...** ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉన్నట్లే.. మన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోన్న ఆయన ఇష్టసఖి రితిక తన భర్త కెప్టెన్సీలో టి20 ప్రపంచకప్ రావడంతో ఉప్పొంగిపోతోంది. ఆ క్షణం భావోద్వేగంతో నిండిపోయిన రోహిత్ ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె. గర్వంగా ఉందంటూ మురిసిపోయింది. 'రో... ఈ కప్ నీకు ఎంత విలువైందో నాకు తెలుసు! ఈ ఫార్మాట్, కప్, జట్టు, వీటన్నింటి కోసం నువ్వెంత పరితపించావో నేను చూశాను. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా నువ్వు పడ్డ శ్రమకు ప్రతిఫలమిది! ఆఖరికి నువ్వు కన్న కల ఇలా సాక్షాత్కారమవుతుంటే అది చూసి నా మనసు ఉప్పొంగింది నీ జర్నీ స్ఫూర్తిదాయకం! నువ్వు సాధించిన విజయాలు చూసి ఓ భార్యగా గర్వపడుతున్నా. అదే సమయంలో టి 20 ఫార్మాట్ నుంచి రిటైర్డ్ అవడం అంతే బాధగా ఉంది. అవ్యూ సో మచ్ డియర్! అంటూ ఎమోషనల్ అయింది రితిక. ప్రపంచకప్ మ్యాచ్ ముగిశాక స్టేడియంలో తన భార్య రితిక, కూతురు సమైరాతో కలిసి సరదాగా గడిపాడు రోహిత్. ఆ ఫొటోలు, వీడియోలు కూడా ఈ జంట అన్యోన్య దాంపత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయని చెప్పచ్చు. □


# గ్లాసుని మడత పెట్టేద్దాం..





**బయటకు వెళ్లినప్పుడు టీ,** మంచి నీళ్ల తాగడానికి ప్లాస్టిక్ గ్లాసులు వాడుతుంటాం. అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదం అని తెలిసినా ప్రత్యామ్నాయం లేక వాటిపైనే ఆధారపడుతుంటాం. అయితే ఇక నుంచీ అలా రాజీ పడాల్సిన అవసరం లేదేమో! ఎందుకంటే మార్కెట్లోకి కొత్తగా వచ్చిన 'స్టెయిన్‌లెస్ స్టీల్ ఫోల్డింగ్ కొలాప్సబుల్ కప్పులు' మన అవసరానికి అనుగుణంగా మారుతుంటాయి. చూడ్డానికి చిన్న కాయిన్‌లా జేబులో ఇమిడిపోయే ఈ పరికరాన్ని టీ తాగాలనుకున్నప్పుడు స్టీల్ కప్పులా మార్చుకోవచ్చు. పనైన తర్వాత.. మడతపెట్టి జేబులో ఉంచుకోవచ్చు. వ్యర్థాల సమస్య ఉండదు. ఆరోగ్యానికి మంచిది. □

# కురులకు గుడ్డు



**నిగనిగ లాడే నల్లటి వాలు** కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలనునిర్జీవంగా మార్చే స్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్ ప్యాక్‌నుప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన–1,తేనె–ఒక చెంచా, ఆలివ్ ఆయిల్– ఒక చెంచా, ఆముదం నూనె– ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్– ఒక చెంచా,

తయారీ : ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచు కుంటే సరి. నిగనిగలాడే కురులు

# అనాస సొగసులు









అనాసపండు పైన గరగరలాడితేనేం.. లోపలి గుజ్జు అద్భుతం కదూ! ఆ రుచీ పరిమళాల గురించి చెప్పడానికి మాటలు చాలవు. అంత గరుకైన అనాసను ఎంత సొగసుగా చిత్రిక పట్టారో, ఎన్ని చిత్రాలు చేశారో చూడండి!











## చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు. □

# దైవం

ఆధ్యాత్మికం

ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు. □

# కిచెన్‌లో సహజసిద్ధమైన క్లీనర్లు..

**కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు..ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే?**

ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెడంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించవచ్చుంట ఎన్నారు. ఇంతకీ, ఏంటవి? రండి తెలుసుకుందాం..

కిచెన్ సింక్, ప్లాట్‌పామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని అమ్లగుణాలు సహకరిస్తాయి.

వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయి నప్పుడు. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది. బేకాంగ్ సోడా, నీళ్ల కలిపి పేస్ట్‌లా తయారుచేసు కోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు..దుర్వాసనలూ మాయమవుతాయి. కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది. పాత్రలు మాడి పోయినా,. వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగేఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి. గాలి తగలడంవల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి. బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన్ క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్..వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. □

# గంటల తరబడి కూర్చోవద్దు..

ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు. ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పని చేస్తాయి.



నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్ల తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, నడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. □



## గ్రాండ్‌స్లామ్ టెన్నిస్‌లో యులివ సంచలన విజయం

**ఢిల్లీ:** గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్ మహిళల విభాగంలో అనామిక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లో జరుగుతున్న గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్ ఇగా స్వియాటెక్‌పై కజకిస్తాన్‌కు చెందిన అనామక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా అనూహ్య విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతోమ్యాచ్‌లన్నీ ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్‌లో ఫ్రెంచ్ ఛాంపియన్, పోలెండ్‌కు చెందిన స్వియాటెక్ 6-3, 1-6చ 2-6తో కజికిస్థాన్‌కు చెందిన యులివ పుతిన్‌త్సెవా చేతిలో కంగుతింది. మిగిలిన మ్యాచ్‌ల్లో లాత్‌వయాకు చెందిన జెలీనా ఒస్లాపెకో 6-1, 6-3తో అమెరికాకు చెందిన బెర్నార్డ పెరపై సునాయాస విజయం సాధించింది. గత వింబుల్డన్ సెమీఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-1,7-6 (7/4)తో ట్యూనియాకు చెందిన పదో సీడ్ జాబెర్ పై గెలుపొందగా, చెక్ రిపబ్లిక్‌కు చెందని బార్బర క్రెజ్‌సికొవా 6-0, 4-3తో స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజస్ మనెరోపై ఆధిక్యంలో ఉన్న దశలో మనెరో మ్యాచ్ నుండి తప్పుకుంది. మనెరో ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ వొండ్రుసొవాపై సంచలన విజయం సాధించింది. బ్రిటన్‌కు చెందిన ఎమ్మా రాడుకాను 6-2, 6-3తో తొమ్మిదోసీడ్ గ్రీస్‌కుచెందిన మరియా సకారి కంగుతినిపించింది. కాగా జర్మనీ స్టార్ అలెగ్జాండర్‌జ్వెరెవ్ ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్ పోరులో నాలుగో సీడ్ జ్వెరెవ్ 6-4,6-4,7-6 (17/15)తోబ్రిటన్‌కు చెందిన కామెరాన్ నోరీపై గెలుపొందాడు. తొలి 2 సెట్లను అలవోకగానే గెలుచుకున్న జర్మనీ స్టార్‌కు మూడో సెట్లో నోరీ నుండి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. దీంతో సెట్ ఫలితం తేల్చేందుకు టైబ్రేక్ అనివార్యమైంది.

# వచ్చేనెల మహిళల ఆసియా కప్

### 19 నుండి 28 వరకూ మ్యాచ్‌లు
### ఈ టోర్నీలో భారత్‌తోపాటు, మరో 8 జట్లు
### 15 మందితో భారత్ మహిళా టీమ్ రెడీ
### తొలి రోజు పాక్‌తో టీమిండియా హై ఓల్టేజ్ గేమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీ జులై 19వ తేదీ నుండి ప్రారంభమై అదే నెల 28వ తేదీతో ముగియనుంది. ఈ ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. గత సీజన్‌లాగానే ఈ సారి కూడా టీ 20 ఫార్మాట్‌లోనే టోర్నమెంట్ జరగనుంది. ఇందులో 8 దేశాలకు చెందిన మహిళల జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ), నేపాల్ తదితర దేశాలు ఉన్నాయి. ఈ జట్లను రెండు గ్రూపులుగా విభజించి టోర్నమెంట్ నిర్వహించనున్నారు. గ్రూప్ దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. జులై 26వ తేదీన సెమీ ఫైనల్-1, సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లు జరుగుతాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీస్‌లో నెగ్గిన జట్లు జులై 28వ తేదీన జరిగే ఫైనల్‌కు దూసుకెళ్తాయి. ఈ టోర్నీ ప్రారంభమైన తొలి రోజునే భారత్, పాకిస్తాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

ఈ ప్రతిష్టాత్మకమైన మ్యాచ్‌కు శ్రీలంకలోని దంబుల్లా మైదానం వేదిక కానుంది. జులై 19వ తేదీ రాత్రి 7 గంటల నుండి మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక గతంలో టీమిండియా 6 సార్లు పాకిస్థాన్‌తో తలపడగా, అన్నింట్లోనూ విజయం సాధించింది. ఓవరల్‌గా భారత్, పాకిస్థాన్ జట్లు 14 టీ 20 మ్యాచ్‌ల్లో పోటీ పడగా, ఇందులో టీమిండియా 11 సార్లు, పాకిస్తాన్ 3 మ్యాచ్‌లో గెలుపొందాయి. కాగా ఈ మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశలో టీమిండియా మహిళా జట్టు మూడు జట్లతో పోటీ పడనుంది. జులై 19వ తేదీన పాకిస్తాన్‌తోను, 21వ తేదీన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్ మహిళా జట్టుతోనూ టీమిండియా తలపడనుంది.

**టీమిండియా మహిళా జట్టు**

మహిళల ఆసియా కప్-2024లో పాల్గొనే దేశాలు తమ తమ జట్లను ఇప్పటికే ప్రకటించాయి. ఈ నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) తాజాగా టీమిండియా జట్టులో పాల్గొనే మహిళలను శనివారం రాత్రి ప్రకటించింది. టీమిండియా స్క్వాడ్‌లో 15 మంది ప్లేయర్లను ఎంపిక చేసింది. మరో 4 గురు ఆటగాళ్లను ట్రావెలింగ్ రిజర్వ్‌గా అందుబాటులో ఉంచింది. ఈ మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఈ భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమియా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, యాదవ్, శ్రేయంక పాటిల్, సజన సజీవన్‌లను ఎంపిక చేసింది. ఇక ట్రావెలింగ్ రిజర్వ్‌లో శ్వేతా సెహ్రావత్, సైకా ఇష్కే, తనూజా కన్వర్, మేఘనా సింగ్ ఉన్నారు.





## జింబాబ్వే ఓటమితో భారత్ ఖాతాలో 7 రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 గెలిచి విశ్వవిజేతగా నిలిచిన తర్వాత జింబాబ్వే పర్యటిస్తోన్న టీమిండియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని యువ జట్టుకు తొలి మ్యాచ్‌లో ఘోర పరాభవం జరిగింది. ఇదే సమయంలో టీమిండియా ఖాతాలో 7 భారీ రికార్డులు కూడా నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్ టైటిల్ గెలిచిన తర్వాత తొలి టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఓడిన రెండో ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది, అంతకు ముందు 2022లో టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను గెలుచుకున్న ఇంగ్లండ్ మార్చి 23లో తొలి మ్యాచ్‌లో బంగాదేశ్‌పై కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక రెండో రికార్డు హరారేలో జరిగిన పురుషుల టీ 20 ఇంటర్నేషనల్ టీమ్ ఇండియా స్వల్ప లక్ష్యాన్ని ఛేదిండంలో విఫలమైంది. మూడో రికార్డు ఈ ఓటమికి ముందు, భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లలో వరుసగా 12 విజయాలను నమోదు చేసింది. నాల్గవ రికార్డు అన్ని ఫార్మాట్లలో కలిపి భారత్ జట్టు సుదీర్ఘ విజయాల పరంపరకు జింబాబ్వే మ్యాచ్‌తో అడ్డుపడింది. ఇంతకు ముందు 2017లో కూడా టీమిండియా ఈ పని చేసింది. చివరిసారిగా హైదాబాద్ టెస్టులో ఇంగ్లండ్‌తో భారత్ ఓటమి చవి చూసింది. ఐదో రికార్డు పురుషుల క్రికెట్‌లో ఛేజింగ్‌లో జింబాబ్వేపై 102 పరుగులు చేయడం టీమిండియా రెండో అత్యల్ప స్కోరు ఇదే. 2016 టీ 20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై 127 పరుగులు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 76 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఆరో రికార్డు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా టీ 20 ఇంటర్నేషనల్‌లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సూర్యకుమార్ యాదవ్‌తో సమానంగా నిలిచాడు. ఏడో రికార్డు గా తొలి టీ 20లో 7 గురు బ్యాట్స్‌మన్లు జిరోకి అవుటయ్యారు వీరిలో జింబాబ్వేకు చెందిన 4గురు, భారత్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. రెండు జట్ల మధ్య జరిగిన పురుషుల టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇది రెండో అత్యధిక సంఖ్యగా నిలిచింది. అంతకు ముందు 2010లో వెస్టిండీస్, జింబాబ్వే మధ్య పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్లు డకౌట్ అయ్యారు.

## భారత్ రెజ్లర్ పొగాట్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** భారత్ రెజ్లర్ వినేశ్ పోగాట్ పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కీలక విజయాన్ని సొంతం చేసుకుంది. మాడ్రిడ్‌లో జరిగిన స్పెయిన్‌గ్రాండ్‌ప్రిలో వినేశ్ స్వర్ణపతకాన్ని గెలుచుకుంది. మహిళల 50కేజీల కేటగిరీ ఫైనల్లో పొగాట్ 10-5 స్కోరుతో మారియా తియుమెరికొవాపై విజయం సాధించింది. రష్యాకు చెందిన మారియా తటస్థ అథ్లెట్‌గా బరిలోకి దిగింది. ఫైనల్‌కుముందు వినేశ్ సంపూర్ణ ఆధిపత్యంతో వరుసగా 3 బౌటలలో గెలుపొందింది. క్యూబాకు చెందిన యుజ్‌నీలిస్ గజ్‌మన్‌పై 12-4తో,ఆ తర్వాత కెనడాకు చెందని మాడిసన్ పార్క్స్‌పై విన్‌బైఫల్‌తో,సెమీఫైనల్లో కెనడాపై కేటీ డచక్‌పై9-4తో పొగాట్ గెలిచింది.



**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌లో భాగంగా రెండో రోజు జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం సాధించింది. 100 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో భారత్ జట్టు 1-1తో సిరీస్ సమం చేసింది. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 234 పరుగుల భారీ స్కోర్ చేయగా, అనంతరం 235 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే 18.4ఓవర్లలో 134పరుగులకే ఆలౌట్ అయింది.

# జింబాబ్వేపై ప్రతీకారం తీర్చుకున్న భారత్

### 100 పరుగుల తేడాతో ఘన విజయం
### భారత్ కుర్రాళ్ల దెబ్బకు విలవిల్లాడిన ఆతిథ్య దేశం

టీ 20సిరీస్‌లో భాగంగా తొలిమ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఘోర పరాభం ఎదుర్కొన్న టీమిండియా దాని నుండి తేరుకుని రెండో రోజు వీరవిహారం చేసింది. సిరీస్ సమం చేయాలంటే గెలవకతప్పని ఈ మ్యాచ్‌లో భారత్‌కుర్రాళ్ల విరవిహారం దెబ్బకు జింబాబ్వే విలవిల్లాడింది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శుభ్‌మన్ గిల్ స్వల్ప పరుగులకే ఔటయ్యాడు. శుభ్‌మన్ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగా, ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం జోరు తగ్గించ లేదు. తొలి మ్యాచ్‌లో సున్నాకే ఔటైన అభిషేక్ ఈ సారి 100 పరుగులతో జింబాబ్వే బౌర్లను ఊచకోత కోశాడు. మెరుపు బ్యాటింగ్‌తో సెంచరీ బాదేసి భారీ స్కోరుకు బాటలు వేశాడు. జింబాబ్వే బౌలర్ మసకజ్జ వేసిన 14వ హ్యాట్రిక్ సిక్సర్లు బాదిన అభిషేక్ టీ 20ల్లో తొలిసెంచరీ సాధించడం విశేషం. కేవలం 47 బంతుల్లో అతడు వంద కొట్టగా ఆ తర్వాత తమ వంతు అన్నట్టు రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్‌లు విధ్వంసం సృష్టించారు. రుతురాజ్ 77 పరుగులతో అర్థ సెంచరీ చేసి నాటౌట్‌గాను, రింకూ 48పరుగులతో నాటౌట్‌తో ఆకాశమే హద్దుగాచెలరేగారు. అభిషేక్ ఔటయ్యాక వీళ్లిద్దరూ బౌండరీల మోతతో విరుచుకుపడి జింబాబ్వే బౌలర్లను హడలెత్తించి జట్టు స్కోర్‌ను 200 దాటించారు. వీళ్ల మ ఊడో వికెట్‌కు 87 పరుగులు జోడించడంతో టీమిండియా స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. ఈ ముగ్గురి వీరబాదుడుతో భారత్ ప్రత్యర్థికి నిర్ణీత ఓవర్లలో 234 పరుగులు చేసింది. తదుపరి 235 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టుకు మంచి ఆరంభం దక్కినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇనోసెంట్ కియా 4 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగా, బెనెట్ 9 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అభిషేక్ శర్మ వేసిన రెండో ఓవర్లో 19 పరుగులు రాబట్టాడు. అయితే బెనెట్ ఔటయ్యాక జింబాబ్వే జట్టు పతనం మొదలైంది. డియోన్ మేయర్స్ ఒక్క పరుగు కూడా చేయకపోగా, క్లైవ్ మదాండే కూడా అదే బాటలో నడిచి అసలు ఖాతా తెరవకుండానే వెవిలియన్ చేరాడు. ఇక సికందర్ రాజా 4 పరుగులు, జోనాథన్ కాంప్‌బెల్ 10 పరుగులు, వెల్లింగ్టన్ మసకద్జా 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేవారు. ఈ విధ:గా స్వల్ప స్కోరుకే బ్యాటర్లు చేతులెత్తేయగా, ఓపెనర్ వెస్లె మధెవెరె 43 పరుగులు, లుకె జాంగ్వే 33 పరుగులతో పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయారు. ఆవేశ్ ఖాన్ 3/15, ముఖేష్ కుమార్ 3/37లతో పాటు, రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీసుకుని జింబాబ్వేను మట్టికరిపించారు.

# బడ్జెట్లో బ్యాంకింగ్, బీమా రంగాలు ఆశిస్తున్నవి ఇవే..

**న్యూఢిల్లీ, జులై 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఏడో బడ్జెట్‌ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరులో పార్లమెంట్ వేదికగా ఆమె బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్నారు. కాగా ఈ బడ్జెట్‌పై అన్ని రంగాల్లోనూ ఆసక్తిఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా సెక్టార్లు తమ సమస్యలపై మంత్రి స్పందిస్తారని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతో ఉన్నారు. బ్యాంకింగ్‌కు సంబంధించి 2021-22 బడ్జెట్లో రూ.1.75 లక్షల కోట్లను సంపాదించాలనే లక్ష్యంతో డిజిన్వెస్ట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఐడిబిఐ బ్యాంకు డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్విటీ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్‌అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సూచించిన 25శాతం పబ్లిక్ సేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా ఆమె పిఎస్బీలలో మరింత ఈక్విటీ డైల్యూషన్‌ను ఈ బడ్జెట్లో ప్రకటిస్తారేమో అని ఆర్థిక పరిశీలకులు ఆసక్తిగా ఉన్నారు. 2021-22లో ఐడిబిఐ బ్యాంకుతో పాటు మరో రెండు పిఎస్‌బిలు, ఒక సాధారణ బీమాసంస్థను ప్రభుత్వం ప్రైవేటీకరించనుందని సీతారామన్ చెప్పారు. నిపుణులు ఈ విషయంలో ఎలాంటి తక్షణ ప్రకటనను ఆశించడం లేదు. భారతదేశంలో 12 ప్రభుత్వ-యాజమాన్య బ్యాంకులున్నాయి. ఇవి బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం ఆస్తులలో దాదాపు 60శాతాన్ని సమష్టిగా నిర్వహిస్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల బ్యాంకింగ్ పాలనపై ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేస్తుందని బ్యాంకింగ్ రంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది,. డిపాజిట్లు, గృహ రుణాలపై పన్ను మినహాయింపు, అలాగే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీల కోసం ప్రత్యేక రీఫైనాన్సింగ్ ఎంటిటీని ఏర్పాటు చేయడంతో సహా బడ్జెట్ కోసం బ్యాంకర్లు అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. అలాగే ఖాతాదారుల సంపాదించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును కూడా కొంతమంది నిపుణులు కోరుతున్నారు. వడ్డీ ఆదాయాలపై పన్నుకు సంబంధించి కొంత ఉపశమనం కల్పించగలిగితే, అది డిపాజిటర్లను ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంకులు తమ అన్ని శాఖలలోని డిపాజిట్ల నుంచి వచ్చే వడ్డీ ఆదాయం సంవత్సరానికి రూ.40వేలు దాటితే దానిపై పన్ను మినహాయించవలసి ఉంటుంది. పొదుపు ఖాతాల కోసం, సంవత్సరానికి రూ.10వేలవరకు వడ్డీ ఆదాయాలుపన్ను నుంచి మినహాయింపు పొందుతాయి. బీమా సెక్టార్‌కు సంబంధించి, బీమా చట్టాన్ని సంస్కరించడానికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు ప్రాధాన్యం ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు.




# ఐపిఒకు ఇన్‌మొబి కంపెనీ రెడీ..

**ముంబై, జులై 7:** దశాబ్ద కాలం క్రితం భారతదేశపు మొట్ట మొదటి యునికార్న్ స్టార్టప్ కంపెనీ హోదాను పొందిన టెక్ కంపెనీ ఇన్‌మొబి మరోసారి ఐపిఒ కోసం సిద్ధమవుతోంది. 3 సంవత్సరాల విరామం తర్వాత కంపెనీ మళ్లీ ఐపిఒ కార్యకలాపాలు మునుపటి కంటే వేగంగా ఉన్నాయి. ఐమొబి సుమారు మూడు సంవత్సరాల క్రితం అమెరికాన్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమైంది. అందుకోసం అమెరికా స్టాక్ మార్కెట్లో ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ సన్నాహాలు పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత ఆ ప్లాన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇన్‌మొబి ఈ సారి భారతీయ మార్కెట్లో జాబితా చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కంపెనీకి యునికార్న్ హోదా పొందిన తొలి భారతీయ స్టార్టప్ కంపెనీగా ఇది పేరు పొందింది. ఇన్‌మొబి 2011 సంవత్సరంలోనే ఈ ఘనతను సాధించింది. యునికార్న్‌లు తమ వ్యాపారం వృద్ధి చెందుతున్నప్పుడు ఒక బిలియన్ డాలర్ల విలువను సాధించే కొత్త కంపెనీలు. ప్రస్తుతం భారత దేశంలో డజన్ల కొద్దీ స్టార్టప్ కంపెనీలు యునికార్న్ హోదాను సాధించాయి. అయితే ఒక దశాబ్దం క్రితం భారతీయ మార్కెట్లో ఇన్‌మొబి మాత్రమే యునికార్న్ స్టార్టప్ కంపెనీ. మొబైల్ యాడ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఈకంపెనీ వ్యాపారం భారతదేశం వెలుపల అనేక దేశాలలో విస్తరించి ఉంది. కంపెనీ యొక్క ప్రధాన మార్కెట్లలో చైనా, అమెరికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మొదలైనవి ఉన్నాయి. ఇన్ మొబి ప్రటనలను సృష్టించడం, వెబ్‌సైట్ ట్రాఫిక్‌తో డబ్బు ఆర్జించడం, ప్రకటన ప్రచారాల పనితీరును ట్రాక్ చేయడానికి నిజ సమయ నివేదికలను అందించడం వంటి ప్రకటనదారుల సేవలను అందిస్తుంది. భారత మార్కెట్లో ఇన్‌మొబి ప్రతిపాదిత ఐపిఒ గురించి సవివరమైన సమాచారం ముసాయిదా దాఖలు చేసిన తర్వాత వెల్లడవుతుంది.




# వాణిజ్యం

# కస్టమర్లకు ఎల్ఐసి హెచ్చరిక..

**ముంబై, జులై 7:** భారతదేశంలో నమ్మకమైన బీమా సంస్థల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ముందు వరుసలో ఉంటుంది. చాలా యేళ్లుగా ఎల్ఐసి భారతీయుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఎల్ఐసి పాలసీ ఉంటే జీవితానికి ఆర్థిక భద్రత ఉన్నట్లేనని సాధారణ ప్రజలు అనుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ నమ్మకాన్ని ఒమ్ముచేసేలా ఇటీవల కొన్నివార్తలు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. కొన్ని వ్యాపారాలు ఎల్ఐసికి సరెండర్ చేయడానికి బదులుగా ప్రస్తుత ఎల్ఐసి పాలసీదారుల నుంచి పాలసీలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాయని వార్తలకు ప్రతిస్పందనగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన వైఖరిని స్పష్టంచేసింది. జీవితబీమా బెహెమోత్ పాలసీదారులందరూ తమకుటుంబ రిస్క్ కవరేజీని, ఆర్థిక స్థిరత్వాన్ని రాజీ పడేటటువంటి వారి పాలసీ గురించి ఏవైనా నిర్ణయాలు తీసుకునే ముందు చాలా జాగ్రత్త వహించాలని కోరింది. ఈ నేపథ్యంలో తాజా హెచ్చరికను ఎక్స్‌లో షేర్‌చేసింది. పాలసీదారులందరి ప్రయోజనాల దృష్ట్యా ఎల్ఐసి ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఎల్ఐసి ఎలాంటి సంస్థతో లేదా ఆయాసంస్థలు అందించే ఉత్పత్తులు, సేవలతో, ఏవైనా ప్రకటనలతో అనుబంధించ లేదని స్పష్టంచేసింది. ముఖ్యంగా ఎల్ఐసి మాజీ ఉద్యోగులు, సిబ్బంది అలాంటి వ్యక్తులకు, సంస్థలకు దూరంగా ఉండాలని కోరింది. ఆయాసంస్థలు తర్వాత ఏవైనా మోసాలు చేసే దానికి ఎల్ఐసి బాధ్యత వహించదని పేర్కొంది. ముఖ్యంగా ఎల్ఐసి పాలసీలకు సంబంధించి విక్రయం, బదిలీ, అసైన్‌మెంట్ బీమాచట్టం, 1938కి అనుగుణంగా దానిలోని సెక్షన్ 38తో సహా చేపట్టాలనే విషయాన్ని పాలసీదారులు గుర్తుంచుకోవాలని కోరింది. ముఖ్యంగా ప్రస్తుతంఉన్న వర్తించే చట్టాల ప్రకారం ఎల్ఐసి ఏదైనా విక్రయం, పాలసీల కేటాయింపు చేస్తుందని మెసేజ్‌లు, మెయిల్స్ వస్తే ఆదా లింక్స్‌ను క్లిక్ చేయవద్దని కోరింది. ముఖ్యంగా పాలసీల విక్రయం, అసైన్‌మెంట్ అనేది విశ్వసనీయమైన ప్లాట్ ఫారమ్ కాదని గుర్తించాలని కోరింది. పాలసీదారునికి సంబంధించిన ప్రయోజనాలను ట్రేడింగ్ కోసం ఎల్ఐసి ఎప్పుడు వాడదని గుర్తించాలని పేర్కొంది. పాలసీదారులు ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దాని అధికారులతో సంప్రదించాలని ఎల్ఐసి తన పాలసీ దారులను కోరింది. పాలసీదారులందరూ తమపాలసీపై వారి ఆర్థిక భద్రత, వారి కుటుంబానికి రిస్క్ కవర్‌కు హానీ కలిగించే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పూర్తి జాగ్రత్త వహించాలని సూచించింది. ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దయచేసి మా బ్రాంచ్‌లలోని ఎల్ఐసి అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా ఎల్ఐసి వెబ్‌సైట్ ప్రకారం మీకు ఎల్ఐసి పాలసీ ఉంటే పాలసీ బాండ్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని కోరింది.

# ఆన్‌లైన్ బిజినెస్‌లో గృహిణులు భేష్

**ముంబై, జులై 7:** భారతదేశంలోని గృహిణులుచేతితో తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆభరణాలు, దుస్తులు, గృహాలంకరణ వంటివస్తువులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. టార్గెట్ కస్టమర్‌లను రీచ్ అయ్యేందుకు గృహిణులకు సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తోంది. పేజీలు లేదా గ్రూపులను సృష్టించడం ద్వారా, వారు ఆన్‌లైన్‌లోనే తమ ఉత్పత్తులను ఉంచుతున్నారు. ఈ విధానం వారు కొనుగోలుదారులతో నేరుగా సంభాషించడానికి, ప్రశ్నలకు సమాధానమివ్వడానికి, అనుకూల ఆర్డర్‌లను తీసుకోవడానికి కూడా దోహద పడుతుంది. చాలా మంది గృహిణులు సోషల్ మీడియాను విరివిగా వినియోగించి సక్సెస్‌ని పొందారు. ప్రయోజనాలు ఉన్నప్పటికీ, సవాళ్లుఉన్నాయి. పోటీ ఎక్కువగా ఉంది. ప్రత్యేకంగా నిలదొక్కుకోవడానికి మార్కెటింగ్, కస్టమర్‌ఎంగేజ్‌మెంట్‌లో స్థిరమైన ప్రయత్నం అవసరం. అదనంగాఆర్డర్లు, డెలివరీలను నిర్వహించడం చాలా సమయం తీసుకుంటుంది. అయినప్పటికీ, చాలా మంది గృహిణులు ఇంటి నుంచి పనిచేసే సౌలభ్యం ఉన్నందున ఈ ఇబ్బందుల ను అధిగమిస్తున్నారు. సోషల్ మీడియాను వ్యాపారం కోసం ఉపయోగించుకునే ధోరణి పెరిగే అవకాశం ఉంది. ఎక్కువమంది గృహిణులు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున, ఆన్‌లైన్ వ్యాపారాల సంఖ్యపెరుగుతుందని భావిస్తున్నారు. ఈ మార్పు ఆర్థిక సాతంత్ర్యం అందించడమే కాకుండా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.



# గూగుల్ మ్యాప్స్ నుంచి ఓలా నిష్క్రమణ

**న్యూఢిల్లీ, జులై 7:** ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలా గూగుల్ మ్యాప్స్ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ఓలా క్యాబ్స్ ప్లాట్‌పామ్‌లో గూగుల్ మ్యాప్స్‌ను వినియోగించబోమని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలేను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పింది. గూగుల్ మ్యాప్స్‌తో ఒప్పందం రద్దుచేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతా యని సంస్థ సహ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఓలా క్యాబ్ సర్వీస్‌ల్లో గూగుల్ మ్యాప్స్‌ను రద్దు చేస్తున్నాం. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలు అందుబాటులోకి తీసు కొచ్చాం. గూగుల్‌తో ఒప్పందం రద్దు చేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది. కొత్త సర్వీసులు అందుబాటులోకి రావా లంటే వినియోగదారులు తమ ఓలా యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఓలా లొకేషన్ ఇంటెలిజెన్స్‌లో స్ట్రీట్ వ్యూ, ఇండోర్ చిత్రాలు, డ్రోన్ మ్యాప్‌లు, 3డి మ్యాప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి' అని చెప్పారు. ఓలా క్లౌడ్ సర్వీస్‌ల ను గతంలో మైక్రోసాఫ్ట్ అజూర్ నిర్వహించేంది. కానీ ఇటీవల ఆ సంస్థతో కార్యకలాపాలు నిలిపేస్తున్నట్లు ఓలా ప్రకటించింది. అజూర్ స్థానంలో 'క్రుత్రిమ్ ఏఐ క్లౌడ్' సేవలు వినియోగించుకుంటున్నామని కంపెనీ తెలిపింది. ఈ క్రుత్రిమ్ ఏఐ మ్యాపింగ్ సొల్యూషన్స్‌ను కూడా అందిస్తుందని పేర్కొంది. త్వరలో ఈ క్లౌడ్‌లో మరిన్ని ప్రొడక్ట్ అప్‌డేట్‌లు వస్తాయని చెప్పింది. అక్టోబర్ 2021లో ఓలా పుణెకు చెందిన జియోసాక్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ 'జియోస్పేషియల్' సేవలను అందిస్తోంది. గూగుల్ మ్యాప్స్ స్థానంలో ఓలా క్యాబ్స్ జియోసాక్ సేవలు వినియోగించుకుంటుంది. దాంతో కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.